అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 04-03-2025

సంపుటి : 11 | సంచిక : 62 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



వాక్ స్వాతంత్య్రమంటే తెలుసా..?

పోలీసులు అర్థం చేసుకోవాలి: సుప్రీంకోర్టు

ఐటీ రూల్స్‌పై పిల్.. కేంద్రానికి నోటీసులు

న్యూఢిల్లీ : భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధించి సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లయ్యిందని, పోలీసులు కనీసం ఇప్పుడైనా వాక్ స్వాతంత్య్రం, భావప్రకటనా స్వేచ్ఛను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. రెచ్చగొట్టే పాటను షేర్ చేశారనే ఆరోపణలపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ విధంగా స్పందించింది. ఈ కేసు తీర్పును రిజర్వ్ చేసింది.

గుజరాత్ జామ్‌నగర్‌లో ఇటీవల జరిగిన ఓ సామూహిక వివాహ మహోత్సవాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ పాల్గొన్నారు. అనంతరం ఆయన ఓ పద్యంతో కూడిన వీడియోను తన సామాజిక మాధ్యమ ఖాతాలో షేర్ చేయడం వివాదాస్పదమైంది. ఆ పాట ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని పేర్కొంటూ జనవరి 3న ఎంపీపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ తొలుత గుజరాత్ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ.. అక్కడ ఆయనకు ఊరట లభించలేదు. దీంతో ప్రతాప్‌గఢీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) కింద భావప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు పరిరక్షణ ప్రాముఖ్యతను మరోసారి వివరించింది. అది కేవలం పద్యం మాత్రమేనని, అనువాదంలో కొంత సమస్య ఏర్పడి ఉండవచ్చని అభిప్రాయపడింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు పోలీసులు కొంత సున్నితత్వాన్ని ప్రదర్శించాలని పేర్కొంది. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది.

ఐటీ రూల్స్‌పై పిల్.. కేంద్రానికి సుప్రీం నోటీసులు

ఐటీ నిబంధనలను(2009) సవాలు చేస్తూ దాఖలైన ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై ఆరు వారాల్లోగా స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్స్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల నుంచి సమాచారాన్ని తొలగించడానికి ముందు వాటిని రూపొందించిన కంటెంట్ క్రియేటర్లకు నోటీసు ఇవ్వాలని సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ అనే సంస్థ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది ఇందిరాజైసింగ్ వాదనలు వినిపిస్తూ.. సామాజిక మాధ్యమాల నుంచి సమాచారాన్ని తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ ఆ పోస్టు చేసిన వ్యక్తికి నోటీసులివ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అలా చేయకపోవడం సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించడమేనని ఆమె వాదించారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయ్, ..13లో

గిర్ అడవుల్లో మోడీ



లయన్ సఫారీలో బిజీ బిజీ

గిర్ : జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలోని సింహ సఫారీని ప్రధాని మోడీ సందర్శించారు. తన మూడు రోజుల పర్యటనలో భాగంగా అక్కడికి వెళ్లిన ...13లో

నీటి వాటాలు తేల్చండి

కృష్ణా జలాలు న్యాయబద్ధంగా కేటాయించాలి... గోదావరిలోనూ లెక్క తేల్చాలి

పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు అనుమతులివ్వండి

తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయండి : కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. కృష్ణా పరివాహకంలో 70శాతం తెలంగాణలో కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భేటీ వివరాలను వెల్లడించారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని అన్నారు. ఏండ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ వారికి కేటాయించిన మొత్తానికి మించి నీటిని తరలించుకుపోయిందని తెలిపారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రికి తెలిపినట్టు చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

అనుమతుల్లేకున్నా..బనకచర్ల నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లోనూ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఎటువంటి చర్చ జరగలేదని వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని స్పష్టం చేశారు.

పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడికుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 ఏండ్ల పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

అడవుల్లో అగ్గి

యూఎస్, జపాన్‌లో కార్చిచ్చు

అత్యవసర పరిస్థితి విధింపు



వివరాలు 13లో

అధికారం కోల్పోయినా.. ప్రాణాలు పోయినా..

తమిళనాడులో హిందీని అనుమతించం

ముఖ్యమంత్రి స్టాలిన్



వివరాలు 5లో



పేదల స్థలాల జోలికొస్తే సహించం

ఇండ్ల స్థలాల బై బ్యాక్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముట్టడి

కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన బాధితులు

పరిస్థితులు ఉద్రిక్తం, తోపులాట

పోలీసులకు, సీపీఐ(ఎం) కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం

శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలని, 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల బై బ్యాక్‌కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా చౌక్ నుంచి ప్రదర్శనగా బయలుదేరిన ఇండ్ల స్థలాల బాధితులను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. ముట్టడికి వచ్చిన సీపీఐ(ఎం) శ్రేణులు, ప్రజలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నుంచి లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇండ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ నినాదాలు చేశారు. ఈ ..13లో

ఎల్ఆర్ఎస్ జీవోను ప్రజానుకూలంగా మార్చాలి

కొనుగోలు చేసిన ప్లాట్లకు ఫీజు లేకుండా రెగ్యులర్ చేయాలి

దరఖాస్తుదారులపై భారం పడకుండా చర్యలు చేపట్టాలి


పరిశీలన తర్వాతే 90 శాతం డబ్బు తీసుకోవాలి : సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అన్ అప్రూవ్డ్ అండ్ ఇల్లీగల్ లేఔట్స్ రూల్స్-2020కు జీవో నెంబర్ 28 మార్గదర్శకాలను ప్రజలకు సానుకూలంగా ఉండే విధంగా మార్చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తుదారులు చెల్లించాల్సిన మొత్తం ఫీజులో 25శాతం రాయితీని ప్రకటించడంతో పాటు, కొత్తగా ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అదే సందర్భంలో పేదలు కొనుగోలు చేసిన ప్లాట్లను ఎటువంటి ఫీజు లేకుండా రెగ్యులర్ చేయాలని కోరారు. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 28 ప్రకారం గతంలో గ్రామపంచాయతీలు అనుమతి ఇచ్చిన లేఅవుట్లలో చాలామంది పేద, మధ్యతరగతి ప్రజలు తమ అవసరాల కోసం 100, 200 గజాలు కొనుగోలు చేశారని వివరించారు. 70 ఏండ్ల క్రితం కొనుగోలు చేసిన ప్లాట్లకు కూడా సంబంధిత హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతి ..13లో

బురద మట్టిలోనే కార్మికులు



మరో నాలుగు రోజులు పట్టే అవకాశం?

ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గంలో మూడు షిఫ్టులుగా రెస్క్యూ టీములు

ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకం

సమస్యగా టీబీఎం మిషన్

మరమ్మతులు పూర్తికాని కన్వేయర్ బెల్ట్

సహాయక బృందాల అధికారులతో సమీక్ష

ఇప్పటికీ కేంద్రం పాత్ర నామమాత్రమే!

ఇక రోబోలతో పనులు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి పది రోజులైంది. రెస్క్యూ టీమ్‌లు మూడు షిఫ్టుల్లో దాదాపు 300 మందికిపైగా కార్మికులతో రాత్రీ పగలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నా.. ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకంగా మారింది. టన్నెల్‌లో ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు కన్వేయర్ బెల్టు పనులను వేగవంతం చేసినట్టు అధికారులు తెలిపారు. టీబీఎం మిషన్‌ను గ్యాస్ కట్టింగ్ ద్వారా తొలగించడం, తునకలను బయటకు పంపడం కష్టసాధ్యంగా మారింది. ప్రమాదకరంగా మారిన ఈ సొరంగంలో కార్మికులు, అధికారులు పనిచేయడం రిస్క్‌తో కూడిన పని. దీంతో ఇక నుంచి రోబోలను ఉపయోగించి మట్టిని తొలగించేందుకు ...13లో

గుదిబండగా గోల్డ్ బాండ్లు

భారీగా పెరుగుతున్న బంగారం ధరలతో సర్కారు కుదేలు

2032 నాటికి రూ.1.12 లక్షల కోట్ల భారం

పథకాన్ని ఉపసంహరించుకున్న మోడీ ప్రభుత్వం



బంగారం దిగుమతులను తగ్గించి, ప్రభుత్వానికి తక్కువ వడ్డీకే రుణం లభించేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జీబీ) పథకం ఆశించిన ప్రయోజనాలు కల్పించకపోగా సర్కారుకు గుదిబండలా మారుతోంది. ప్రభుత్వం ఆశించినట్టు బంగారం దిగుమతులు తగ్గలేదు సరికదా రుణభారం పెరిగిపోయింది. కాలపరిమితి ముగిసిన బాండ్లకు సంబంధించి జరపాల్సిన చెల్లింపులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. 2023-24 నాటికి ఇవి 930 శాతం మేర పెరిగాయని ప్రభుత్వం గుర్తించింది. దీంతో బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గించడం, కొత్తగా బాండ్ల జారీని నిలిపివేయడం వంటి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది.

న్యూఢిల్లీ : ఎస్‌జీబీల కింద ప్రభుత్వం చేయాల్సిన చెల్లింపులు పెరిగిపోతున్నాయి. అదే సమయంలో బాండ్ల జారీ ద్వారా వసూళ్లు మందగించాయని ప్రభుత్వ వాణిజ్య సమాచారాన్ని, బడ్జెట్ పత్రాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. మార్కెట్ అంచనాల ప్రకారం 2032 నాటికి ఎస్‌జీబీ పథకం కింద చేయాల్సిన చెల్లింపులు రూ.1.12 లక్షల కోట్లకు పెరిగే అవకాశం ఉంది. 2017-18లో ఎస్‌జీబీల విక్రయం ద్వారా రూ.1,895 కోట్లు సమకూరగా రూ.6,664 కోట్లు చెల్లించారు. 2018-19లో రూ.3,527 కోట్లు రాగా రూ.7,336 చెల్లించారు. 2019-20లో రూ.3,870 కోట్ల ఆదాయం రాగా రూ.9,653 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 2020-21లో 16,049 కోట్లు సమకూరగా రూ.25,690 కోట్లు చెల్లించారు. 2021-22లో రూ.12,991 కోట్లు రాగా రూ.38,498 కోట్ల మేర చెల్లింపులు జరిపారు. 2022-23లో రూ.6,551 కోట్ల ఆదాయం రాగా రూ.44,647 కోట్లు చెల్లించారు. 2023-24లో రూ.27,032 కోట్ల ఆదాయం సమకూరగా రూ.68,598 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. 2024-25లో ఎస్‌జీబీల జారీని నిలిపివేశారు. అయితే రూ.60,566 కోట్ల ..13లో

ఏమిటీ పథకం ?

ఎస్‌జీబీ పథకం రూపకల్పనపై ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక మంత్రిత్వ శాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు బంగారాన్ని కొనుగోలు చేయడానికి బదులుగా ప్రభుత్వం తరపున రిజర్వ్‌బ్యాంక్ జారీ చేసే ఎస్‌జీబీలు కొనుగోలు చేసుకోవడానికి ఈ పథకం వీలు కల్పిస్తుంది. దీనిని 2015లో ప్రారంభించారు. సంవత్సరానికి రెండు వాయిదాలలో 2.5 శాతం చొప్పున వడ్డీ చెల్లిస్తారు.

ఈ పథకం బంగారం ధరతో ముడిపడి ఉంటుంది. బంగారం ధర పెరిగితే పెట్టుబడులపై ఆదాయం కూడా పెరుగుతుంది. బాండ్ల కాలపరిమితి ఎనిమిది సంవత్సరాలు. ఆ తర్వాత వాటిని నగదుగా మార్చుకోవచ్చు. ఐదు సంవత్సరాల తర్వాత పథకం నుండి వైదొలిగే వెసులుబాటు కూడా ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ బాండ్లు భౌతిక బంగారానికి ప్రత్యామ్నాయాలు.

రేపటినుంచి

ఇంటర్ పరీక్షలు

ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి

8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు రావాలి

ఏర్పాట్లు పూర్తి

1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

9.96 లక్షల మంది విద్యార్థులు

కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ : ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య

వివరాలు 5లో..

అమెరికాకు రుణపడి వున్నాం

జెలెన్‌స్కీ వీడియో సందేశం

ఖనిజ ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధమేనని వెల్లడి

రష్యాపై సైబర్ దాడులకు తాత్కాలిక విరామం 6లో..

నెల రోజుల కాల్పుల విరమణకు ఫ్రాన్స్, బ్రిటన్ ప్రతిపాదన



నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఉత్కంఠ పోరు



ద్వితీయ ప్రాధాన్యత ఓట్లతో శ్రీపాల్‌రెడ్డి గెలుపు

కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో బీజేపీ అభ్యర్థి కొమురయ్య విజయం

గ్రాడ్యుయేట్ ఓట్లలో చెల్లనివి సుమారు 10వేలపైనే..

నవతెలంగాణ - నల్లగొండ, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధులు

ఉమ్మడి నల్లగొండ -ఖమ్మం -వరంగల్ నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలుపొందారు. ఉత్కంఠపోరులో ద్వితీయ ప్రాధాన్యత ఓట్లతో ఆయన విజయం సాధించారు. ఉమ్మడి కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్- నిజామాబాద్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన మల్క కొమురయ్య విజయం సాధించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తి ఫలితం రావాలంటే మంగళవారం అవుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం ..5లో



ఆస్కార్ ఉత్తమ చిత్రం 'అనోరా'

ఈ ఏడాది కూడా మన దేశీయ సినిమాలకు నిరాశే

వివరాలు 14లో

బెంగాల్ విద్యాశాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి

బీజేపీ, టీఎంసీ మైత్రితో ప్రజాస్వామ్య హక్కులపై దాడులు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు
ఈసీఐఎల్‌లో బెంగాల్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. కలకత్తా నగరంలో జాదవ్‌పూర్ యూనివర్సిటీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థి సంఘానికి ఎన్నికలు నిర్వహించి, విద్యార్థుల హక్కులను కాపాడాలని నిరసన తెలిపారని చెప్పారు. ఈ క్రమంలో ఈ నెల 1న యూనివర్సిటీలో పర్యటించిన బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసుకు నిరసన తెలపగా.. అలాగే కాన్వాయ్‌ను ముందుకు పోనిచ్చారని, దాంతో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ కేంద్రంలో నిరసన తెలిపి, బెంగాల్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టి.నాగరాజు మాట్లాడుతూ.. గతంలో రైతు ఆందోళన కార్యక్రమాల్లో లఖింపూర్ ఖేరీలో రైతులపైకి బీజేపీ నేత కాన్వాయ్ ముందుకు కదిలించి ఎలాగైతే ప్రాణం తీశారో.. అదే తరహాలో బెంగాల్ విద్యాశాఖ మంత్రి జాదవ్‌పూర్ యూనివర్సిటీలో విద్యార్థులపైకి కాన్వాయ్‌ని ముందుకు కదిలించి తీవ్ర గాయాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్ టీఎంసీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని, విద్యార్థి సంఘాల ఎన్నికలు రద్దు చేయాలని కుట్రతో వ్యవహరిస్తోందని అన్నారు. సమస్యలను పరిష్కరించకుండా, విద్యార్థుల సమస్యల గురించి మాట్లాడానికి ప్రతినిధులను ఎన్నుకునే హక్కులు లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి ఆందోళనలు చేస్తుంటే అణచివేయడానికి పూనుకున్నదన్నారు. పోలీసు, పారా మిలటరీని ఉపయోగించి విద్యార్థులపై కేసులు నమోదు చేసి క్యాంపస్‌లో భయానక పరిస్థితులను సృష్టిస్తున్నదని చెప్పారు. తక్షణమే ఈ ఘటనపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించాలని, విద్యాశాఖ మంత్రి బ్రాత బసును బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, జిల్లా అధ్యక్షులు అవినాష్, ఉపాధ్యక్షులు మనోజ్, అరుణ్, భగత్, సతహాయ కార్యదర్శులు శ్యామ్, సుబ్బు, జిల్లా కమిటీ సభ్యులు అనిల్, శివ, నందీశ్వర్, శ్రీమాన్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



యాసంగికి సరిపడా నీరందించాలి

సీఎస్ శాంతికుమారి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో యాసంగి పంటకు సరిపడా సాగు నీరందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాసంగి సీజన్ వంట సాగు, రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలపై సమీక్షించారు. యాసంగి పంటలకు నీటి నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. గతేడాదితో పోలిస్తే నికర సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ నీటి వనరుల్లో లభ్యత చాలా సౌకర్యంగా ఉందని తెలిపారు. రాబోయే పది రోజుల్లో విద్యుత్, నీటి సరఫరాను జాగ్రత్తగా సమన్వయం చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ప్రస్తుత పరిస్థితి సౌకర్యవంతంగా ఉందని ఆమె తెలిపారు. జిల్లాల్లో స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేయాలనీ, క్షేత్ర స్థాయిలో సమర్థవంతమైన నిర్వహణ ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని కోరారు. రాష్ట్రంలో నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా తగినంత పరిమాణంలో ఉన్నాయనే విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లను సీనియర్ అధికారులు సందర్శించిన తర్వాత భోజన, ఇతర మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారంలో సత్ఫలితాలపై సంతోషం వ్యక్తం చేస్తూ, కలెక్టర్లను అభినందించారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు ఉత్తమ పద్ధతులను ఎంచుకోవాలని సీఎస్ కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమయానుకూల కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్లను కోరారు. కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

PITTI ENGINEERING LIMITED
Regd. Office: 6-3-648/401, IV Floor, Padmaja Landmark, Somajiguda, Hyderabad-500082, Website: www.pitti.in, Ph: 040-23312774, Email : shares@pitti.in, CIN: L29253TG1983PLC004141

షేర్ సర్టిఫికేట్ పోయిందని ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న వాటాదారుడికి కంపెనీ జారీ చేసిన షేర్ సర్టిఫికేట్ పోయినది/ ఇతర ప్రదేశంలో ఎక్కడో పెట్టబడినట్లు రిపోర్టు చేయబడినవి. ఇందుమూలంగా దిగువ సూచించిన వాటాదారుడు కంపెనీని సంప్రదించి డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ జారీ కోసం దరఖాస్తు చేసుకున్నారు.
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 15రోజుల్లోపు సరైన అభ్యంతరం రాకపోయినట్లయితే దిగువ పేర్కొన్న వ్యక్తికి ధ్రువీకరణ పత్రం అందజేసేందుకు కంపెనీ చేత అవసరమైన చర్యలు తీసుకోబడును. దీని తదనంతరం ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్‌కు సంబంధించి ఎలాంటి క్లెయిమ్ వచ్చినప్పటికీ కంపెనీ స్పందించదని తెలియజేయనైనది.

వాటాదారుడి పేరు	ఫోలియో నెం	సర్టిఫికేట్ నెం	డిస్టింక్టివ్ నెంబర్లు	వాటాల సంఖ్య
బాబూలాల్ రాథోడ్ (పేరు బాబూలాల్ రాజమాల్ రాథోడ్‌గా మార్చబడినది)	00100744	100744	150401- 150600	200

ఎవరైనా వ్యక్తికి పైన పేర్కొన్న షేర్ సర్టిఫికేట్‌కు సంబంధించి హక్కులు ఉన్నట్లుగా నిర్ధారించుకున్నట్లయితే అతడు/ఆమె/వారి యొక్క సంబంధిత పత్రాలతో కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరడమైనది. ఒకవేళ సరైన మరియు చట్టబద్ధమైన క్లెయిమ్ ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుంచి 15రోజుల్లోపు మాకు అందకపోయినట్లయితే, అవసరమైన లాంఛనాలు పూర్తి చేసిన తర్వాత పోగొట్టుకున్న షేర్ సర్టిఫికేట్ స్థానంలో ధ్రువీకరణ పత్రం జారీ చేయుటకు ముందుకు వెళ్తాం. నిర్దిష్ట గడువు ముగిసిన అనంతరం ఇతర వ్యక్తుల నుంచి వచ్చే క్లెయిమ్‌లను కంపెనీ పరిశీలించదని ఇందుమూలంగా తెలియజేయనైనది.

పిట్టి ఇంజనీరింగ్ లిమిటెడ్ కొరకు
సం/-
మేరీ మోనికా బ్రగాంజా
కంపెనీ సెక్రటరీ&చీఫ్ కాంప్లియన్స్ అధికారి
(FCS: 5532)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 3 మార్చి, 2025

ఆర్‌వీయూఎన్‌ఎల్‌తో సింగరేణి ఒప్పందం

రాజస్థాన్‌లో జాయింట్ వెంచర్‌గా 3,100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలకు అంగీకారం

రాజస్థాన్ సీఎం, రాష్ట్ర డిప్యూటీ సీఎం సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ (ఆర్వీయూఎన్ఎల్)తో సింగరేణి కాలరీస్ సంస్థలు జాయింట్ వెంచర్‌గా విద్యుత్‌ప్లాంట్ల నిర్మాణంపై ఒప్పందం చేసుకున్నాయి. మొత్తం 3,100 మెగావాట్ల రెండు విద్యుత్‌ప్లాంట్లను జాయింట్ వెంచర్‌గా నిర్మిస్తారు. దీనిలో 1,600 (2x800) మెగావాట్ల థర్మల్ విద్యుత్, 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. ఈ ప్లాంట్ల వ్యయం, లాభాల్లో సింగరేణి సంస్థ వాటా 74 శాతం కాగా, ఆర్వీయూఎన్ఎల్ వాటా 26 శాతం ఉంటుంది. సింగరేణి కాలరీస్ సంస్థ మరో రాష్ట్ర సంస్థతో జాయింట్ వెంచర్‌లో విద్యుదుత్పత్తి ప్లాంట్లను నెలకొల్పడం ఇదే తొలిసారి. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, ఆర్వీయూఎన్ఎల్ ఉన్నతాధికారులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అపార బొగ్గు నిల్వలు ఉన్నాయనీ, రాజస్థాన్‌లో సోలార్ విద్యుదుత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రెండు రాష్ట్రాల భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని తెలిపారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్‌శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇలాంటి ఒప్పందాలు చేసుకుందనీ, తొలిసారిగా మరో రాష్ట్ర సంస్థతో ఒప్పందం చేసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం, డైరెక్టర్ డీ సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆపరేషన్, సెంట్రల్ సర్కిల్, గ్రే. హైదరాబాద్.

TENDER SPECIFICATION No. 21 & 03/2024-25.

Tender spec No : TS.No.21/24-25., M/s Comm.PR ... TS.No.03/24-25 ... 04-03-2025 (మంగళవారం) నుండి 11-03-2025 (మంగళవారం) 17:00 గం.ల వరకు ... 12-03-2025 (బుధవారం) 15:00 గం.ల వరకు, టెండర్ తెరిచే తేది : 12-03-2025 (బుధవారం) 16:30 గం.లకు, Tender spec No.21 ... Tender spec No.03 ... www.tgsouthernpower.com ...

DIPR R.O.No.10827-PP/CL/ADVT/1/2024-25, Dt:03.03.2025

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

... (1) క్రీకాస్ట్ సిసి బ్లాక్స్ 600ఎంఎం పొడవును ఎం30గ్రేడ్ కెర్బిన్ పనుల యొక్క సరఫరా చేపట్టడం. (2)ఆర్‌సిసి కెర్బింగ్ బ్లాక్స్ 600ఎంఎం పొడవు కలిగిన ప్రీకాస్ట్ బిగించడం. (3) చెట్ల యొక్క ట్రాన్స్ లోకేషన్ (ఎ) 600ఎంఎం కంటే తక్కువగా పరిధి (బి) 600ఎంఎం కంటే ఎక్కువగా మరియు 1400మిమీ కంటే తక్కువగా పరిధి (సి) 1400ఎంఎం కంటే ఎక్కువగా పరిధి (డి) 10కిమీల వరకు చెట్ల యొక్క రవాణా ఖర్చు ప్రారంభం తేది:04-03-2025, ఉ.గం.11-00 చివరి తేది:11-03-2025, సా.గం.5-00 ఇఇ, పిడి-ఎస్‌జెడ్, జిహెచ్ఎంసి, సెల్ నెంబర్: 9959442013 **గమనిక: కొటేషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం మరియు నిబంధనల కోసం దయచేసి దిగువ పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించి డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. వెబ్‌సైట్: www.ghmc.gov.in**
పూర్తి వివరాల కోసం ఎఇఇ, 9154172341వద్ద సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిడి-ఎస్‌జెడ్, జిహెచ్ఎంసి

DIPR R.O.No.10809-PP/CL/ADVT/1/2024-25, Dt:03.03.2025

విద్యావ్యవస్థలో సమూల మార్పు రావాలి

ప్రయివేటుతో పోటీపడలేని స్థితిలో ప్రభుత్వ బడులు

కారణాలపై అధ్యయనం చేయాలి : విద్యాశాఖ అధికారులకు మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం ద్వారా పాఠశాల విద్య ముఖచిత్రాన్ని సమూలంగా మార్చాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డా.యోగితా రాణా ఇతర ఉన్నతాధికారులతో విద్యాసంస్కరణలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ప్రపంచానికి ప్రతిభావంతులను అందించిన ప్రభుత్వ బడులు నేడు సంక్షోభంలో ఉన్నాయని ఈ సందర్భంగా మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అవి ప్రయివేటు పాఠశాలలతో పోటీ పడలేక పోవడానికి గల కారణాలపై అధ్యయనం చేసి మార్పులకు శ్రీకారం చుట్టాలని సూచించారు. " స్కూళ్లలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కూడా అత్యుత్తమ చదువులను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. అందుకు అనువైన పరిస్థితులను విద్యాశాఖ కల్పించాలి. గుజరాత్ నుంచి ఏటా 30- 40 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సింగపూర్‌కు వెళ్లి ఉన్నత శిక్షణ పొంది వస్తున్నారు. ఆ తరహా ప్రయత్నం మనవద్ద కూడా జరగాలి. ఫిన్లాండ్, ఫ్రాన్స్, యూకేలతో పాటు ఢిల్లీలోని విద్యాప్రమాణాలపై అధ్యయనం చేసి రాష్ట్రంలో ఆ స్థాయి విద్యను ప్రవేశ పెట్టాలి. పాఠ్యాంశాలను మార్చాలి. సింగపూర్ ప్రభుత్వం తెలంగాణలో ప్రపంచస్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేయడానికి అంగీకరించింది. మన ఉపాధ్యాయులను కూడా ఇతర దేశాలకు పంపించి నైపుణ్యాలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకు సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేయండి" అని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. వచ్చే రెండు, మూడేండ్లలో మన విద్యావిధానంలో సమూల మార్పులు జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

ఏఐని పాఠ్యాంశాల్లో భాగం చేయాలి

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు కృత్రిమ మేధపై అవగాహన కల్పించాలని మంత్రి విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైతే ఆ రంగంలో నిష్ణాతులైన కన్సల్టెంట్ల సేవలను తీసుకోవాలని అన్నారు. "మన ఆలోచనల కంటే వారి సూచనలు వాస్తవికంగా ఉంటాయి. ఒకప్పుడు డీఈఓలు, ఎంఈవోలు తరచూ స్కూళ్లను తనిఖీ చేసేవారు. ప్రస్తుతం వారు విద్యాప్రమాణాలు పెంచే ప్రయత్నం చేయడం లేదు. పాఠశాలల్లో వక్తృత్వ పోటీలు జరిగేవి. విద్యార్థులను పిక్నిక్‌లకు తీసుకెళ్లేవారు. ప్రస్తుతం ప్రయివేటు స్కూళ్లలో ఇవన్నీ జరగుతున్నాయి. వచ్చే తరం పిల్లలకు మనం ప్రపంచస్థాయి విద్యను అందించగలిగితేనే వాళ్లు పోటీ ప్రపంచంలో మనగలుగుతారు. ఈ విషయాన్ని గుర్తెరిగి సమూల మార్పులకు శ్రీకారం చుట్టాలి అని శ్రీధర్ బాబు సూచించారు. సమీక్షా సమావేశంలో పాఠశాల విద్య డైరెక్టర్ ఇ. వెంకట నర్సింహారెడ్డి, అదనపు డైరెక్టర్ లింగయ్య, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరిలు తదితరులు పాల్గొన్నారు.

ఫారం నెం.యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (రిజిష్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)కు అనుగుణంగా)

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వాటాల ద్వారా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఒక కంపెనీ ... లిమిటెడ్ ... ఎల్ఎల్‌పి ...
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా ఉన్నాయి: ...
3. ప్రతిపాదించిన కంపెనీ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ... ఆఫీసు: ... రోడ్ నెం.92, జూబ్లీహిల్స్, హైదరాబాద్, షేక్‌పేట, తెలంగాణ, ఇండియా, 500033 వద్ద పరిశీలించవచ్చును.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరాలు ... సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, జిల్లా: గుర్గామ్(హర్యానా), పిన్‌కోడ్-122050 వారికి, ... వద్దకు ...

దరఖాస్తుదారుల యొక్క పేరు
... ఎల్ఎల్‌పి

తేది : 04.03.2025

ఆర్చిడ్ స్కూల్ సీజ్..

స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల గొడవ

ఫిర్యాదు ఇచ్చేందుకు ఆర్జేడీ, డీఈవో కార్యాలయాలకు..

అందుబాటులో లేని ఆఫీసర్లు..

కార్యాలయ ఈడీ వద్ద మొర



నవతెలంగాణ- సిటీబ్యూరో

హైదరాబాద్ లంగర్‌హౌజ్ దర్గా ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఆర్చిడ్ స్కూల్‌ను విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. ఆర్చిడ్ స్కూల్‌కు అనుమతులు లేవంటూ రీజినల్ జాయింట్ డైరెక్టర్ హైదరాబాద్ విజయలక్ష్మి, డీఈవో రోహిణికి ఫిర్యాదులు అందాయి. విచారణలో ఆ స్కూల్‌ను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. దాంతో సోమవారం గోల్కొండ డిప్యూటీ ఈవో రమణారాజు, డిప్యూటీ ఐవోఎస్ బషీరుద్దీన్ స్థానిక డిప్యూటీ తహసీల్దార్, లంగర్‌హౌజ్ ఎస్ఐ సమక్షంలో ఆర్చిడ్ పాఠశాలను సీజ్ చేశారు. అలాగే, అందులోని విద్యార్థులను దగ్గరలోని స్కూళ్లలో చేర్పించాలని సూచించారు.

పేరెంట్స్ ఆందోళన

విద్యాశాఖ నిర్ణయంపై ఆగ్రహంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. విద్యాసంవత్సరం ముగింపు సమయంలో ఇలాంటి చర్యలు తీసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జేడీ, డీఈవోకు ఫోన్ చేస్తే అందుబాటులోకి రాకపోవడంతో.. ఆర్జేడీ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఆర్జేడీ లేకపోవడంతో కార్యాలయ సిబ్బంది డీఈవోని కలవాలని సూచించడంతో.. డీఈవో ఆఫీస్‌కు వచ్చినా ఆమె కూడా లేకపోవడంతో వారు అసహనానికి గురయ్యారు. కొద్దిసేపు అక్కడే ఎదురుచూసి కార్యాలయ ఈడీని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆర్జేడీకి ఉదయం నుంచి ఫోన్ చేస్తుంటే.. ప్లీజ్ టెక్స్ట్ మీ అంటూ తిరిగి సమాధానం చెబుతున్నారని, డీఈవోకు కాల్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న సమస్య వచ్చి 100కు ఫోన్ చేస్తే క్షణాల్లో పోలీసులు స్పాట్‌కు వస్తున్నారని, అలాంటిది 600 మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశంలో అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని నిలదీశారు. విద్యాసంవత్సరం ముగింపు సమయంలో పాఠశాలకు గుర్తింపు లేదని సీజ్ చేస్తే.. తమ పిల్లలు ఏం కావాలని ప్రశ్నించారు. కొద్దిరోజుల కిందట ఇదే విషయంపై ఆర్జేడీ, డీఈవోలను కలిసి సమస్య వివరిస్తే విద్యాసంవత్సరం వరకు కొనసాగిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు సడెన్‌గా పాఠశాలను సీజ్ చేస్తున్నాం.. రేపటి నుంచి పిల్లలను రావొద్దని చెప్పడం అధికారుల బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని అన్నారు. విద్యాశాఖ అధికారులు, ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం కుమ్మక్కై తమకు అన్యాయం చేస్తున్నారని, 20 రోజుల్లో విద్యాసంవత్సరం ముగిసిపోతుందని, క్లాస్‌లు, పరీక్షలు పూర్తయ్యేవరకు కొనసాగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.

IndusInd Bank
నెం.25, స్టీపెల్ రీచ్, ఎ-బ్లాక్, 3వ అంతస్తు, క్యాథెడ్రల్ రోడ్, గోపాలపురం, చెన్నై-600 001.

బహిరంగ ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 3(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం సబ్‌స్టిట్యూటెడ్ సర్వీస్ ద్వారా ప్రకటన

... 732000011617, 732000011624 and 732000011297 ... ఎన్‌పిఎ తేది:05-08-2023 డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: 15-12-2024& రూ.1,79,97,962.84/- ... 15-07-2024 ...

ప్రదేశం: హైదరాబాద్
తేది:03-03-2025
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ కొరకు
అధీకృత అధికారి

SOUTH INDIAN Bank
మంచిరేవుల బ్రాంచ్
ప్లాట్ నెం.4, మంచిరేవుల గ్రామం, రాజేంద్రనగర్ మండలం, హైదరాబాద్.

బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో అదే ప్రాతిపదికన" & "అక్కడ ఏదైనా ప్రాతిపదికన" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. మాయొక్క మంచిరేవుల బ్రాంచ్ వద్ద 05-03-2024న సా.03.00గం.ల నుండి సా.04.00గం.ల వరకు వేలం నిర్వహించబడును.

రుణగ్రహీత పేరు	ఖాతా సంఖ్య	బంగారం స్థూల బరువు	రిజర్వ్ ధర
మొహ్మద్ అహ్మద్	0690653000024265	32.90 గ్రాములు	Rs.1,68,000/-
	0690653000028050	8.80 గ్రాములు	Rs.49,000/-

దయచేసి మరింత సమాచారం కోసం సౌత్ ఇండియన్ బ్యాంక్, మంచిరేవుల బ్రాంచ్‌ని 8142977860 వద్ద సంప్రదించగలరు.
సం/- బ్రాంచ్ మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

IndusInd Bank
నెం.25, స్టీపెల్ రీచ్, ఎ-బ్లాక్, 3వ అంతస్తు, క్యాథెడ్రల్ రోడ్, గోపాలపురం, చెన్నై-600 001.

బహిరంగ ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 3(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం సబ్‌స్టిట్యూటెడ్ సర్వీస్ ద్వారా ప్రకటన

... ఎన్‌పిఎ తేది: 05-01-2025, 13(2) నోటీసు తేది మరియు మొత్తం: 07-02-2025 ...

ప్రదేశం: హైదరాబాద్
తేది: 03-03-2025
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ కొరకు
అధీకృత అధికారి

Rainbow Children's Hospital
రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్ లిమిటెడ్
CIN: L85110TG1998PLC029914
రిజిస్టర్డ్ ఆఫీస్: 8-2-120/103/1, సర్వే నెం. 403, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
Website: www.rainbowhospitals.in | E-Mail: companysecretary@rainbowhospitals.in

పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ సమాచారం నోటీసు

... ఇ-ఓటింగ్ ప్రారంభం: 4,మార్చి, 2025 మంగళవారం ఉ. 9.00 గం.లకు
ఇ-ఓటింగ్ ముగింపు: 2,ఏప్రిల్, 2025 బుధవారం సా. 5.00 గం.ల వరకు ...

రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్ లిమిటెడ్ తరపున
సం/-
కంపెనీ సెక్రటరీ మరియు కాంప్లియన్స్ అధికారి

తేది: 3,మార్చ్,2025
ప్రదేశం : హైదరాబాద్

pnb Housing Finance Limited
రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కెజి మార్గ్, న్యూ ఢిల్లీ-110001. Phones:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
... బ్రాంచ్ ...హైదరాబాద్-500072.

లోన్ అకౌంట్ నెంబర్	...	డిమాండ్ నోటీసు తేది	...
HOU/UPL/1023/1170238 & NHL/UPL/1023/1170328, బి.ఓ.: ఉప్పల్	...	24/02/2025	రూ.64,13,581.12/- ... తేది 21-02-2025

ప్రదేశం: ఉప్పల్, తేది:04-03-2025
అధీకృత అధికారి, (మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)



మిర్చి క్వింటాకు రూ.25 వేలుగా నిర్ణయించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలి

- ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- రైతు సంఘాల నాయకులు పోతినేని, తాతా మధు, భాగం డిమాండ్
- అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రైతుల భారీ ధర్నా

నవతెలంగాణ-ఖమ్మం

ఆహార పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి మిర్చి క్వింటాకు రూ.25 వేలు మద్దతు ధర నిర్ణయించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వీటిని కొనుగోలు చేయాలని, ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్ చేశారు. అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష రైతు సంఘాల జిల్లా నాయకులు బొంతు రాంబాబు, కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, భాగం హేమంతరావు, బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడారు.

దేశంలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. నాణ్యమైన మిర్చి దిగుబడులు సాధించిన రైతులు మార్కెట్‌లో ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఖమ్మం మిర్చి మార్కెట్ సమీప జిల్లాలో రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి పంట సాగవుతున్న నేపథ్యంలో ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. మిర్చి పంటను ఆహార పంటల జాబితాలో చేర్చి మిర్చి క్వింటాకు రూ. 25 వేలు మద్దతు ధర నిర్ణయించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మిర్చి సాగు చేస్తున్నవారిలో అధిక సంఖ్యలో కౌలు రైతులు ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాకపోవడంతో ఇప్పటికే నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతుల ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మిర్చి ఎగుమతుల ద్వారా ఇప్పటి వరకు విదేశీ మారక ద్రవ్యం పొందిన కేంద్ర ప్రభుత్వం కష్టంలో ఉన్న మిర్చి రైతులను ఆదుకోకపోవడం దారుణమన్నారు. పురుగుమందులపై 18 శాతం, ఎరువులపై 5 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్న ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు, రైతుల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అతీతంగా పోరాటాలు ఉధృతం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బాణోతు చంద్రావతి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లింగాల కమల్‌రాజు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, తాతా భాస్కరరావు, చింతనిప్పు చలపతిరావు, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్‌కే మీరా, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డపాటి రమేష్, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, వివిధ రైతు సంఘాల నాయకులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమం, సబ్సిడీల్లో కోత

ప్రజాసమస్యల పరిష్కారానికి నెల రోజుల ఉద్యమానికి పిలుపు : సూర్యాపేటలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం
- ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకపోవడం అన్యాయం
- రాష్ట్ర బడ్జెట్‌లో హామీలకు తగిన నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తగిన నిధులు కేటాయించకుండా సంక్షేమ పథకాలకు, సబ్సిడీలకు కోత పెట్టిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగలి పంక్షన్‌హాల్‌లో సోమవారం విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి ఆదాయం సమకూరుతున్నా, తిరిగి రాష్ట్రానికి తగినన్ని నిధులు రావడం లేదని చెప్పారు. రూపాయి ఆదాయం కేంద్రానికి పోతే.. 25 పైసలు కూడా రావడం లేదన్నారు. రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టుకూ జాతీయ హోదా కల్పించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికే రాష్ట్ర ఆదాయం తగ్గుతున్న నేపథ్యంలో కేంద్రం తన వంతు నిధులను కూడా తగ్గిస్తూ.. అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే అనేక సంక్షేమ పథకాలకు నిధులను గణనీయంగా తగ్గించిందని తెలిపారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలను కుదిస్తూ, సామాన్య ప్రజలకు మేలు చేసే పథకాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, నిధుల కోసం బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, లేకపోతే తగిన బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను పునఃసమీక్షించి, రాష్ట్రానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.

మార్చి 8న మనువాద వ్యతిరేక ఉద్యమం

మహిళల హక్కులను రక్షించేందుకు, లింగ వివక్షను తగ్గించేందుకు ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపనున్నట్టు చెప్పారు. మార్చి 8న మనువాద వ్యతిరేకంగా కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వర్ధంతిని మార్చి 23న ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాల స్థాయిలో నిర్వహించి, యువతకు వారి త్యాగాల గురించి తెలియజేయాలని సీపీఐ(ఎం) నిర్ణయించినట్టు వివరించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదం పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, దీనిపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో వామపక్ష పార్టీల ఐక్యత అత్యవసరమని జాన్‌వెస్లీ అభిప్రాయపడ్డారు.

భవిష్యత్‌లో వామపక్ష ఉద్యమాలను బలోపేతం చేస్తామని, ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం పోరాటం ముమ్మరం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు సరైన బడ్జెట్ కేటాయించాలి

రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించాలని, ముఖ్యంగా ఆరు హామీలకు తగిన నిధులను కేటాయించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఆచరణలోకి రాకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నెల రోజుల పాటు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టనున్నట్టు జాన్‌వెస్లీ వెల్లడించారు. ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

జీహెచ్ఎంసీలో భారీ స్కాం...?

- అర్హత లేకున్నా రూ.30 కోట్ల నుంచి 40 కోట్ల పనులు
- జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో భారీ స్కాం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్ పేరిట ఏర్పాటైన ఏజెన్సీ.. రిటైర్డ్ అధికారి సంతకం ఫోర్జరీ చేసి నకిలీ లైసెన్స్ తీసుకుని జీహెచ్ఎంసీలో దాదాపు రూ.30 కోట్ల నుంచి 40 కోట్ల విలువైన పనులను దక్కించుకున్నట్టు సమాచారం. ఓ వ్యక్తి స్పెషల్ క్లాస్ లైసెన్స్‌ను సైతం నకిలీగా తయారు చేసి (ప్రస్తుతం) కోట్లాది రూపాయల పనులు చేస్తున్నాడని పలువురు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ఇందుకుగాను కొంత మంది అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు సహకరించారని తెలిసింది. ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్ పేరిట ఏర్పాటైన ఏజెన్సీ నకిలీ లైసెన్స్‌తో జీహెచ్ఎంసీలో కొద్ది సంవత్సరాలు గా పనులు దక్కించుకుంటున్నట్టు బీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కమిషనర్ ఇలంబర్తికి ఫిర్యాదు చేశారు. ఈ సంస్థ ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో సుమారు రూ.30 కోట్ల నుంచి రూ.40 కోట్ల విలువైన పనులు చేసినట్టు బీసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధి జి.సాయికిరణ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు ఏజెన్సీ నడిపిస్తున్న వ్యక్తి ఇటీవల తాను సెకండ్ క్లాస్ పనులు చేసేందుకు కూడా అర్హుడనంటూ ఫేక్ లైసెన్స్ సృష్టించి ఇప్పటికీ జీహెచ్ఎంసీ పరిధిలో కోట్లాది రూపాయల పనులు చేస్తున్నట్టు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. రిటైర్డు అయిన అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి, మరికొన్ని పనులకు సంబంధించిన టెండర్లను కూడా దక్కించుకున్నట్టు వారు కమిషనర్‌కు వివరించారు. బిల్లులు చెల్లించే అకౌంట్స్ విభాగంతోపాటు ఈ పనులకు అనుమతులు ఇచ్చి, బిల్లులు రాసిన అధికారుల పాత్రపైనా పూర్తి విచారణ చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన కమిషనర్ సమగ్రవిచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీనిచ్చారు. ఇదిలావుండగా ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్ అనే సంస్థ ఫేక్ సంస్థ అని, అందుకు సంబంధించిన ఆధారాలతో సీఎం రేవంత్‌రెడ్డికి, చీఫ్ సెక్రెటరీ శాంతికుమారితో పాటు స్టేట్ విజిలెన్స్‌కు కూడా ఫిర్యాదులు చేసినట్టు సాయికిరణ్ వివరించారు.



తాము పనులు చేసినా..

ఉన్నత చదువులు చదువుకుని అర్హతకు తగిన ఉద్యోగం లభించక, జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ పనులు చేస్తూ, తాము జీవించటంతోపాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పిస్తున్నామని బీసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి సాయికిరణ్ తెలిపారు. అప్పులు తెచ్చి, ఆస్తులను తనఖా పెట్టి పనులు చేసినా ఇప్పటి వరకు ఏడాది నుంచి బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల సంతకాలను ఫోర్జరీ చేయడం వంటి అక్రమాలకు పాల్పడుతున్న కొందరు కాంట్రాక్టర్ల కారణంగా తాము ఇబ్బందుల పాలుకావాల్సి వస్తోందని అన్నారు.

మెట్రో స్టేషన్ల నుంచి స్కైవాక్స్


మరింత సురక్షితంగా పాదచారుల రాకపోకలు

వంతెనల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తామన్న మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో జటిలంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలకు కొంతవరకు పరిష్కారంగా, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా ప్రయివేట్ వాహనాల సంఖ్యను తగ్గించడానికి ప్రజారవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా మెట్రో స్టేషన్ల నుంచి వాటి సమీపంలో ఉండే వాణిజ్య, నివాస భవనాల సముదాయాలకు పైవంతెనల(స్కైవాక్స్) నిర్మాణాన్ని ప్రోత్సహించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ రెండ్రోజుల కిందట హెచ్ఎండీఏ స్వర్ణజయంతి భవన్‌లో నిర్వహించిన కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్రణాళికా సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు.

ఇప్పటికే ఎల్అండ్‌టీ ఆధ్వర్యంలో పంజాగుట్ట, హైటెక్ సిటీ, ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ల నుంచి వారు అభివృద్ధి చేసే మాల్స్‌కు పైవంతెనలు నిర్మించి మెట్రో ప్రయాణీకులు నేరుగా ఈ వాణిజ్య సముదాయాలకు చేరుకునే సౌలభ్యాన్ని కల్పించారు. అదే విధంగా జేబీఎస్, పెరేడ్ గ్రౌండ్ స్టేషన్‌లను కలుపుతూ స్కైవాక్‌లు నిర్మించారు. రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి రహేజా మైండ్ స్పేస్ కాంప్లెక్స్‌లో 11 టవర్లలో నెలకొని ఉన్న అనేక అంతర్జాతీయ సంస్థల్లో పనిచేస్తున్న వారు సులభంగా చేరుకునే విధంగా రహేజా వారు అధునాతన స్కైవాక్‌ని అనేక సౌకర్యాలతో నిర్మించారు. ఉప్పల్ మెట్రో స్టేషన్‌ను ఉప్పల్ జంక్షన్ చుట్టూ ఉన్న అన్ని రోడ్లనూ కలిపే విధంగా హెచ్ఎండీఏ నిర్మించిన వలయాకారపు రోటరీ స్కైవాక్ మెట్రో ప్రయాణీకులకు, పాదచారులకు ఎంతో ఉపయోగపడుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకుని మెట్రో స్టేషన్ల నుంచి స్కైవాక్ నిర్మాణాలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. దీనికి వివిధ రియల్ ఎస్టేట్ కంపెనీల నుంచి ఇతర నివాస భవనాలు, వాణిజ్య సముదాయాల వారి నుంచి స్పందన వస్తోందని వెల్లడించారు. డాక్టర్ అంబేద్కర్ బాలానగర్ మెట్రో స్టేషన్ నుంచి దాని సమీపంలో నిర్మాణంలో ఉన్న ఫీనిక్స్/ల్యాండ్ మార్క్ మాల్‌కు ఆ సంస్థ వారే స్కైవాక్ నిర్మిస్తున్నారు. ఎల్బీనగర్ స్టేషన్ నుంచి దాని సమీపంలో నిర్మాణంలో ఉన్న వాసవీ ఆనంద నిలయం నివాస భవనాల సముదాయానికి వాసవీ గ్రూప్ వారు స్కైవాక్ నిర్మిస్తున్నారు. వాసవీ ఆనంద నిలయం కాంప్లెక్స్ మొత్తం 25 ఎకరాల్లో ఒక్కో టవర్‌లో 33 అంతస్తులతో మొత్తం 12 టవర్స్ నిర్మిస్తున్నారు. వాటిలో పెద్ద సంఖ్యలో నివసించబోతున్న కుటుంబాలకు ఈ స్కైవాక్ చక్కటి సౌకర్యం కల్పిస్తుంది. అదే విధంగా మరికొన్ని సంస్థలు నాగోల్, స్టేడియం, దుర్గం చెరువు, కూకట్‌పల్లి వంటి అనేక మెట్రో స్టేషన్ల నుంచి ఈ తరహా స్కైవాక్‌లు నిర్మించడానికి తమతో చర్చలు జరుపుతున్నారని ఎల్అండ్‌టీ మెట్రో ఎండీ కేవీబీ రెడ్డి చెప్పారు. ప్రయివేట్ సంస్థలు మెట్రో స్టేషన్ల నుంచి ఇటువంటి స్కైవాక్‌లు నిర్మించదలిస్తే వారు ఎల్అండ్‌టీ మెట్రో రైల్ స్టేషన్ రిటైల్ అధికారి కె.వి. నాగేంద్ర ప్రసాద్‌ను ఫోన్ నెంబర్ 9900093820 ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. అలాగే, 69 కిలోమీటర్ల మేర విస్తరించిన హైదరాబాద్ మెట్రో మొదటి దశకు చెందిన మొత్తం 57 స్టేషన్లలో ప్రతి స్టేషన్‌కూ రోడ్డుకు ఒక వైపు నుంచి మరో వైపునకు చేరుకునే సౌకర్యం ఉందని, వీటిని మెట్రో ప్రయాణీకులే కాక, అన్-పెయిడ్ మార్గాలుగా ఏ పాదచారులైనా వినియోగించుకోవచ్చని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. వీటిని వినియోగించుకుని ప్రమాదాల బారిన పడకుండా రోడ్డును సురక్షితంగా దాటాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



కేంద్రం నిర్లక్ష్యం

2022లో తుది తీర్పు కోసం ఎదురు చూస్తున్న కేసులు 2.39 లక్షలకు పైనే : ఎన్సీఆర్బీ

పెండింగ్‌లో పోక్సో కేసులు

ఫాస్ట్-ట్రాక్ కోర్టుల్లో లక్షల సంఖ్యలోనే..

మౌలిక సదుపాయాలు, జడ్జిలు, సిబ్బంది కొరత ఎఫెక్ట్



న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు నిర్లక్ష్యం పోక్సో కేసు విచారణలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నది. చిన్నారులపై లైంగికదాడుల కేసుల్లో విచారణ కోసం ఏర్పాటైన ఫాస్ట్-ట్రాక్ ప్రత్యేక కోర్టు(ఎఫ్‌టీఎస్‌సీ) లలో విచారణలు ఆశించినంత వేగంగా జరగటం లేవు. కేంద్ర ప్రాయోజిత పథకం కింద ఏర్పాటైన ఈ ఎఫ్‌టీఎస్‌సీలు.. నిధులు అందని కారణంగా కనీసం స్వంత మౌలిక సదుపాయాలనూ ఏర్పర్చుకోలేని పరిస్థితి. అలాగే, జడ్జిలు, సిబ్బంది కొరత వీటి పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. ఫలితంగా ఈ న్యాయస్థానాల్లో ఎక్కువ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి.

పెండెన్సీ రేటు 89 శాతానికి పైనే..!

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) సమాచారం ప్రకారం.. లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ (పోక్సో యాక్ట్) చట్టం -2012 కింద 2022లో నమోదైన మొత్తం 2,68,038 కేసులకు గానూ 2,39,188 కేసులు తీర్పు కోసం ఎదురు చూస్తున్నాయి. పెండెన్సీ రేటు 89.2 శాతంగా ఉన్నది. మౌలిక సదుపాయాలు, న్యాయమూర్తుల కొరత వంటి సమస్యలు.. సత్వర న్యాయం కోసం ఏర్పాటు చేసిన కోర్టులకు భారంగా మారాయి. దీంతో ఇది న్యాయం ఆలస్యం కావటానికి కారణమవుతున్నది. ప్రత్యేకించి.. లైంగికదాడుల్లో బాధితులుగా ఉన్న మైనర్లు దీనితో తీవ్రంగా ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని విశ్లేషకులు చెప్తున్నారు.

2019లో ఎఫ్‌టీసీ పథకం ప్రారంభం

మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు, ఐదేండ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఆస్థులకు సంబంధించిన ప్రత్యేక కేసులలో సత్వర విచారణ కోసం 2015 నుంచి 2020 మధ్య 1800 ఎఫ్‌టీసీఎస్‌ల ఏర్పాటు కోసం 14వ ఆర్థిక సంఘం ప్రతిపాదించింది. దీంతో 2019లో కేంద్రం ఫాస్ట్-ట్రాక్ స్పెషల్ కోర్ట్స్ స్కీమ్‌ను ప్రారంభించింది. ఇందుకు క్రిమినల్ లాలో సవరణలు తీసుకొచ్చింది. అలాగే, వందకు పైగా పోక్సో కేసులున్న జిల్లాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటును ఈ పథకం తప్పనిసరి చేసింది. 2019లో వందకు పైగా పోక్సో కేసులు దాటిన జిల్లాల సంఖ్య దేశవ్యాప్తంగా మొత్తం 389గా ఉన్నది.

తుది తీర్పునకు 509 రోజులు

కేంద్రం 2023లో ఈ పథకాన్ని 2026, మార్చి 31 వరకు పొడిగించింది. 2023-2026 మధ్య ఒక్క కోర్టుకు ఏడాది వ్యయం రూ.75 లక్షలుగా అంచనా. కోర్టు ఖర్చులకు సంబంధించినదే కావటం గమనార్హం. 2022లో విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ అధ్యయనం ప్రకారం.. ఒక్క పోక్సో కేసులో తుది తీర్పునకు ఎఫ్‌టీసీఎస్‌లకు 509.78 రోజులు పట్టింది. సాధ్యమైనంత వరకు ఏడాదిలోపే తీర్పు వెలువర్చాలన్న పోక్సోచట్టంలోని సెక్షన్ 35ను ఇది ఉల్లంఘించటం గమనార్హం.

జిల్లా కోర్టు అధికారులపై అదనపు భారం

2023లో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం.. ప్రత్యేకించి లైంగికదాడి, పోక్సో కేసులకు తీర్పునకు సంబంధించి ఒక జ్యుషియల్ అధికారి, ఏడుగురు సపోర్ట్ స్టాఫ్ మెంబర్స్ తప్పనిసరి. కానీ, జిల్లా మరియు సెషన్స్ కోర్టులలో జ్యుడిషియల్ అధికారులకు ఎఫ్‌టీసీఎస్‌ల అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారని విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ పరిశోధక విద్యార్థి ప్రియంవధ శివాజీ తెలిపారు. జిల్లా మరియు సెషన్స్ కోర్టులలో జ్యుడిషియల్ ఖాళీలు ఉండటంతో ఈ సమస్య తీవ్రమవుతున్నది. 2024 నాటికి ఈ ఖాళీల సంఖ్య 20.4 శాతంగా ఉన్నది.

మౌలిక సదుపాయాలు కరువు

సొంత మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎఫ్‌టీఎస్‌సీలకు నిధులు కూడా అందటం లేదు. దీంతో ఇవి ప్రస్తుతమున్న కోర్టు సదుపాయాలనే వాడుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. 2019లోని స్టడీ ప్రకారం.. 59 శాతం కోర్టు సముదాయాలకే ప్రథమ చికిత్స కిట్ ఉన్నది. 60 శాతం కోర్టులకు పూర్తి టాయ్‌లెట్ వ్యవస్థ లేదు. స్టేట్ జ్యుడిషియరీ రిపోర్ట్ (2023) ప్రకారం.. భారత్‌లోని 83.1 శాతం జిల్లా కోర్టులు వల్నరబుల్ విట్‌నెస్ డిపోజిషన్ సెంటర్‌ను కలిగి లేవు.

ఇక పోక్సో కోర్టులకు బాధితుల కోసం గదులు లేవు. దీంతో అత్యంత సున్నితమైన ఈ కేసులలో బాధితులు బయట వేచి ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని మజ్లిస్ లా కోఆర్డినేటర్ నటాషా తెలిపారు. విధానపరమైన అలసత్వం, పేపర్ వర్క్‌కు సంబంధించి సాంకేతిక సమస్యలు, ఎఫ్ఎస్ఎల్ నివేదికలలో ఆలస్యం, సాక్షులు రాకపోవటం వంటివి కూడా ఈ కోర్టుల పని తీరుపై ప్రభావం పడి, కేసుల పెండింగ్‌కు దారి తీస్తున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు.

గణాంకాలపై ప్రభుత్వానికే స్పష్టత కరువు

2019లో కేంద్ర ప్రాయోజిత పథకంలో భాగంగా ఫాస్ట్-ట్రాక్ ప్రత్యేక కోర్టు(ఎఫ్‌టీఎస్‌సీ)లను ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి ఈ కోర్టులు 2,99,624 కేసుల్లో తీర్పులను వెలువర్చాయి. 2,04,122 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని సదరు డిపార్ట్‌మెంట్ గణాంకాలు చెప్తున్నాయి. అయితే, ఫాస్ట్-ట్రాక్ కోర్టుల విషయంలో ప్రభుత్వానికి చెందిన విభాగాల మధ్యే గణాంకాల వెల్లడిలో వైరుధ్యాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి కోర్టులు మొత్తం 747 ఉన్నాయనీ, ఇందులో.. పోక్సో, 2012 కింద నమోదైన కేసుల విచారణ కోసం ప్రత్యేకించి ఏర్పాటైనవి 406 అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ డాష్‌బోర్డ్ చెప్తున్నది. అయితే, కేంద్రం చెప్తున్న లెక్కలు వేరేలా ఉన్నాయి. 2024 అక్టోబర్ నాటికి భారత్‌లో 863 ఫాస్ట్-ట్రాక్ కోర్టులో పనిచేస్తున్నాయని గతేడాది పార్లమెంటు సమావేశాల్లో భాగంగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్ వెల్లడించటం గమనార్హం.



హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలి

కుల మతాలకతీతంగా దేశం ఐక్యం కావాలి : ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్

నవతెలంగాణ - ముషీరాబాద్

దేశ రక్షణ కోణంలో హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని అంబేద్కర్ మనమడు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. దేశ రెండో రాజధానిగా హైదరాబాద్‌ను ఏర్పాటు చేయాలనే అంశంపై బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని అంబేద్కర్ బలంగా కోరే వారన్నారు. దేశ రాజధాని ఢిల్లీ.. పాకిస్తాన్ సరిహద్దు నుంచి కేవలం 300 కిలోమీటర్ల దూరంలోనే ఉందని ప్రస్తావించారు. శత్రు దేశాలు రాజధానికి అంత దగ్గరగా ఉండటం దేశ రక్షణకు శ్రేయస్కరం కాదని చెప్పారు. ఎప్పుడైతే దేశంలో కులం, మతం ఆధారంగా రాజకీయాలు ప్రారంభమవుతాయో, అప్పుడు జాతీయ నాయకుడు అనే వారే ఉండరని అప్పట్లోనే అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం పట్ల తనకు పూర్తిగా నమ్మకం ఉందని, భారతదేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఎదగాలంటే కుల మతాలకతీతంగా ఐక్యం కావాలని చెప్పారు. అదేవిధంగా ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలు తొలగిపోవాలన్నారు. ఒకే భాష.. ఒకే రాష్ట్రం అనే సూత్రం పనికిరాదన్నారు. ఒకే భాష మాట్లాడే వారందరినీ చారిత్ర ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ఒకే రాష్ట్రంలోకి తీసుకొస్తే అసమానతలు పెరిగి అంతర్గత వైరుధ్యాలు పెరుగు తాయన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా కూడా బలపడనీయదన్నారు. అన్ని రాష్ట్రాలకూ సమన్యాయం కల్పించే విధంగా ఉండాలన్నారు. ఈ సమావేశం ద్వారా హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని కొందరు, మరికొందరు హైదరాబాద్ రెండో రాజధాని అయితే తెలంగాణ ఆదాయం హైదరాబాద్‌కే చెందే విధంగా ఉండాలన్న అభిప్రాయాలు తెలుసుకున్నానని అన్నారు. ఇందుకు అనుగుణంగా పరిపాలనాపరంగా ప్రజలందరి సౌలభ్యం కోసం ఈ ప్రాంతానికి నష్టం వాటిల్లకుండా, తెలంగాణ అభివృద్ధి తోడ్పాటుకు అన్ని విధాలుగా సమన్యాయం ఉండేటట్టు దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ వెంకటనారాయణ, రిటైర్డ్ ఐఆర్ఎస్ నరసమ్మ, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

అసలు..బిచ్చగాళ్లెవరు?

ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు ఉచితంగా తాయిలాలు ఎరచూపుతుండంపై ఓవైపు చర్చ జరుగుతుండగా, ప్రజల్లో అడుక్కునే అలవాటు పెరుగుతోందని మధ్యప్రదేశ్ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రజలంటే ఎంత చులకనభావమో ఆయన మాటల్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. నయా ఉదారవాద విధానాలు అంతిమదశకు చేరుకుంటున్న నేపథ్యంలో ఏలినవారి లీలావిన్యాసాలివి. తమ యజమానులైన కార్పొరేట్, బహుళజాతి సంస్థల ప్రయోజనాలకోసం, అసాంఖ్యాకులైన పెదల నోటికాడి కూడూ లాగేసుకునే కుతంత్రాలివి. "ప్రభుత్వాన్ని అడుక్కోవడం ప్రజలకు అలవాటుగా మారింది. స్టేజీమీద మెడలో దండేసి, చేతిలో అర్జీ పెట్టడం పరిపాటిగా మారిపోయింది. ఇది మంచి అలవాటు కాదు. అడగడానికి బదులు.. ఇవ్వడం నేర్చుకోండి. అప్పుడు జీవితం ఆనందంగా ఉండడంతో పాటు మంచి సమాజం సొసైటీ నిర్మితమవుతుంది" అని హితోక్తులు పలికారు. "ఉచితాలపై ఎక్కువగా ఆధార పడకూడదని, అలా చేస్తే సమాజం బలహీనపడుతుంది" అని మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇది సంక్షేమరాజ్యమన్న మౌలిక సూత్రాన్నే మరిచి, అదే దేశాభివృద్ధికి ఆటంకమనడంలోని ఉద్దేశమేమిటి? నిజంగా పేదలకిచ్చే ఈ అరకొరా సంక్షేమమే ఆర్థికవ్యవస్థకు భారంగా మారిందా? మరి రాయితీలు, ప్రోత్సాహకాల పేరుతో పెద్దలకిచ్చే కానుకల మాటేమిటి?

ఇప్పటికే పేదలకందుతున్న అరకొర సంక్షేమ పథకాలకు భారీగా కోతలు పడుతున్నాయి. ఇప్పుడు ఉచితానుచితాల గురించి చర్చలేపి ఏకంగా వాటిని రద్దుకే సిద్ధమయ్యారు వీరు. అయినా ఈ ప్రభుత్వాలు పెద్దలకిచ్చే ఉచితాలతో పోలిస్తే పేదలకిచ్చే ఉచితాలు ఏపాటివి? ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మాని, అజీర్తితో ఉన్న వారికి కుక్కి కుక్కి తినిపించడాన్ని ఏమనాలి? ఇలాంటి విధానాల ఫలితమే కదా అసంఖ్యాకుల అర్ధాకలి జీవితాలు? వ్యవసాయ సంక్షోభం నానాటికి తీవ్రమై కోట్లాది మంది ఆ రంగాన్ని వదిలేస్తున్నారు. యువతకు కొత్త ఉద్యోగాలు లేవు. ఉన్న అరకొర ఉపాధిలో భద్రత లేదు. ఈ పరిస్థితుల్లో, ఇప్పటికే అడ్డూ అదుపూ లేకుండా పెరిగిన ధరలతో జనం అల్లాడుతుంటే.... నిత్యావసరాలకు తోడు, శ్మశానంలో కర్మకాండలపై కూడా జీఎస్‌టీ విధించి పేదల ఉసురు తీస్తున్న ఘనత ఈ పెద్దలదే కదా. ఏలినవారు మోపుతున్న ఈ భారాల ముందు వీరికిచ్చే ఉచితాలు ఏపాటివి?



"ఈ బిచ్చగాళ్ల సైన్యం సమాజాన్ని బలోపేతం చేయడం లేదు.. బలహీన పరుస్తున్నది. ఉచితాలకు ఆకర్షితులవడం.. అమరులకు ఇచ్చే గౌరవం కాదు. వాళ్ల సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవడమే వాళ్లకు ఇచ్చే నిజమైన గౌరవం. అమరులు ఎవరైనా అడుక్కున్నట్టు చరిత్రలో ఉందా?" అని ప్రశ్నించారు. ఆయన చెప్పిన అమరులెవరూ ప్రజలను బిచ్చగాళ్లుగా చూడలేదు."నర్మదా పరిక్రమ యాత్రికుడిగా నేను దానం అడిగాను. కానీ నాకోసం ఎప్పుడూ ఏదీ ఎవరినీ అడగలేదు. నాకు ఏదైనా ఇచ్చానని ఎవరూ చెప్పలేరు" అంటూ తన సచ్ఛీలత నిరూ పించుకునే ప్రయత్నం చేశారు. సంక్షేమపథకాలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలన్న యావే తప్ప, ఈ ఉచితాల వల్ల ఆర్థిక వ్యవస్థ నాశనమవుతుందన్న ధ్యాసే ప్రతిపక్షాలకు లేదని సాక్షాత్తు ప్రధానమంత్రే శెలవిచ్చారు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయడమేనని వాపోయారు. (ఆచెల్లింపుదారులు ప్రజలేనన్న సంగతి మరిచిపోయారు) ఇవన్నీ పలుకుతున్నది ప్రధానీ, పాలకపార్టీ నేతలే అయినా పలికిస్తున్నది మాత్రం కార్పొరేట్లేనన్నది విజ్ఞుల మాట!

ఇవాళ పాలకులే ప్రజలను బిచ్చగాళ్లుగా, తాము దానగుణ సంపన్నులుగా భావిస్తున్నారు. అందుకే సంక్షేమ కార్యక్రమాల్ని తమ ఔదార్యంగా ప్రకటించుకుంటున్నారు. ఇది ఉదారత కాదు, ప్రభుత్వ బాధ్యత. ప్రజలు కట్టే పన్నులతో ప్రజల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం పాలకుల కర్తవ్యం. అధికారంలో ఉన్నవారు తమ జేబులోంచి ఖర్చు పెట్టడం లేదు. జనం డబ్బునే వెచ్చిస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు పెంచడం, కళాశాలలు, ఆస్పత్రులు స్థాపించడం, పెన్షన్లు మంజూరు చేయడం, రేషన్ సరుకులు సరఫరా చేయడం తమ దానగుణశీలానికి, ఉదారబుద్ధికి సంకేతంగా చెప్పుకుంటున్నారు. ప్రజల డబ్బుతో చేపట్టే పథకాలకు తమ పేరు పెట్టుకొని అపర దానకర్ణులుగా గొప్పలకు పోతున్నారు. వ్యక్తులే గాక ప్రభుత్వాలు సైతం దానం చేస్తున్నట్టుగా మాట్లాడటం, వ్యవహరించడం విదూషకత్వం. "ఓట్ల కోసం ప్రజలను అడుక్కోవడానికి త్వరలో వాళ్లే వస్తారు" అన్న సంగతి ఇప్పుడు ప్రజలు గుర్తుంచుకోవాలి.

ఇవాళ పాలకులే ప్రజలను బిచ్చగాళ్లుగా, తాము దానగుణ సంపన్నులుగా భావిస్తున్నారు. అందుకే సంక్షేమ కార్యక్రమాల్ని తమ ఔదార్యంగా ప్రకటించుకుంటున్నారు. ఇది ఉదారత కాదు, ప్రభుత్వ బాధ్యత. ప్రజలు కట్టే పన్నులతో ప్రజల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం పాలకుల కర్తవ్యం. అధికారంలో ఉన్నవారు తమ జేబులోంచి ఖర్చు పెట్టడం లేదు. జనం డబ్బునే వెచ్చిస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు పెంచడం, కళాశాలలు, ఆస్పత్రులు స్థాపించడం, పెన్షన్లు మంజూరు చేయడం, రేషన్ సరుకులు సరఫరా చేయడం తమ దానగుణశీలానికి, ఉదారబుద్ధికి సంకేతంగా చెప్పుకుంటున్నారు.

కోలుకోవడానికి సామ్రాజ్యవాద వ్యూహం



ప్రభాత్ పట్నాయక్

డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విదేశాంగ విధానం రాజకీయ వ్యాఖ్యాతలను గందరగోళానికి గురిచేస్తోంది. ఉక్రెయిన్ విషయంలో వెంటనే శాంతి నెలకొనాలన్న వైఖరిని తీసుకున్న ట్రంప్ మరో వైపు గాజాలో ఏకంగా ఒక జాతి మొత్తాన్నే తుడిచిపెట్టే వైఖరిని ప్రకటించాడు. ఇలా పరస్పరం విరుద్ధంగా పైకి కనిపిస్తున్న ఈ విధానాలను చూసేవారు ట్రంప్ ప్రభావం ఈ ప్రపంచ వ్యవహారాల మీద సానుకూలంగా ఉండబోతుందా లేక ప్రతికూలంగానా అని అయోమయంలో పడతారు. ఈ అయోమయానికి కారణం ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు కావు, సామ్రాజ్య వాదం స్వభావాన్ని అర్థం చేసుకోలేకపోవడంలోనే ఉంది.

ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని మరింత ఉధృత స్థాయికి, అవసరమైతే అణుయుద్ధానికి సైతం, తీసుకుపోవడమా లేక క్రమంగా సామ్రాజ్య వాద ఆధిపత్యాన్ని కోల్పోవడమా అన్న స్థితికి సామ్రాజ్యవాదం చేరుకుంది. అమెరికా ఎటూ దారి లేని ఒక మూలకు ఇరుక్కుపోయింది. ఇప్పుడు డొనాల్డ్ ట్రంప్ ఆ ఇరకాటం నుండి సామ్రాజ్య వాదాన్ని తప్పించ డానికి ప్రయత్నిస్తున్నాడు. అతడు శాంతిని కోరుతున్నాడా లేక యుద్ధాన్నా అన్న ప్రశ్న కాని, యూరోపియన్ దేశాల ప్రయోజనాలు అతగాడి దృష్టిలో ఉన్నాయా లేవా అన్న ప్రశ్న కాని ఇక్కడ ప్రధానం కాదు. సామ్రాజ్యవాదాన్ని ప్రస్తుత ఇరకాటం నుండి బయటకు తీసుకురావడానికి ట్రంప్ అనుసరిస్తున్న వ్యూహం ఉపయోగపడుతుందా లేదా అన్నదే ప్రధాన ప్రశ్న.

ఒక చేత్తో బెల్లం ముక్క, ఇంకో చేత్తో బెత్తం పట్టుకున్న వైఖరిని ఇప్పుడు ట్రంప్ చేపట్టాడు. పశ్చిమ దేశాలకు రష్యా లొంగివస్తుందని ఆశించి ఉక్రెయిన్ యుద్ధాన్ని సామ్రాజ్యవాదం రెచ్చగొట్టింది. కాని అది నెరవేరేది కాదని ఇప్పుడు వాళ్లకి స్పష్టమైంది. ఈ యుద్ధంతో రూబుల్‌ను పనికిరాని గులకరాయిగా చేసిపారేస్తామని అనుకున్నది కాస్తా గల్లంతై ఉక్రెయిన్ భూభాగమే అంతకంతకూ రష్యా అధీనంలోకి పోతోంది. పైగా ఆంక్షలకు ముందు డాలర్‌తో పోల్చినప్పుడు ఉండిన విలువ కన్నా రూబుల్ ఇప్పుడు మరింత బలంగా పుంజుకుంది. పైగా ఆ ఆంక్షలు ఎదురుతిరిగి ఇప్పుడు అమెరికన్ డాలర్ ఆధిపత్యానికే ఎసరు పెడుతున్నాయి.

బ్రిక్స్ దేశాల కజన్ శిఖరాగ్ర సమావేశం డాలర్-రహిత వాణిజ్యాన్ని వాస్తవ రూపం ధరించేట్టు చేయడం ఎలా అన్నది తీవ్రంగానే చర్చించింది. సామ్రాజ్యవాదుల ఆంక్షలు చిన్న చిన్న దేశాల మీద, అది కూడా కొద్ది దేశాలమీద పనిచేయవచ్చు. కాని రష్యా వంటి ఒక పెద్ద దేశం మీద, అందునా చాలా వనరులను కలిగి వున్న దేశం మీద, దానితో బాటు అనేక దేశాల మీద ఏకకాలంలో ఆంక్షలను అమలు చేయడానికి పూనుకున్నప్పుడు అవి పనిచేయడం లేదు. పైగా సామ్రాజ్య వాద ఆధిపత్యాన్ని ఎదిరించేందుకు ఒక కూటమిగా పలు దేశాలు ఏర్పడడానికి ఆ ఆంక్షలు పురి కొల్పాయి. సామ్రాజ్య వాదానికి ప్రత్యామ్నాయంగా ఇంకొక వాణిజ్య ఏర్పాటు రూపొందే పరిస్థితి వచ్చింది.



ట్రంప్ అధికారం చేపట్టేనాటికి ఇదీ పరిస్థితి. ట్రంప్ బెత్తాన్ని ఏవిధంగా చూపించి బెదిరిస్తున్నదీ మనకు తెలుస్తూనే వుంది. డాలర్-రహిత వ్యాపారం కోసం ప్రయత్నించే దేశాలన్నింటిపైనా భారీ సుంకాలను విధిస్తానని ట్రంప్ బెదిరిస్తున్నాడు. ఇది పెట్టుబడిదారీ నియమాలను సైతం అడ్డగోలుగా కాలదన్నడమే. పెట్టుబడిదారీ వ్యాపార నియమాల ప్రకారం ఏ దేశమైనా మరో దేశంతో వాణిజ్య ఒప్పందానికి సిద్ధపడినప్పుడు పరస్పరమూ అంగీకరించిన పక్షంలో, ఏ కరెన్సీనైనా మారకానికి ఉపయోగించవచ్చు. అదే విధంగా తన దగ్గర విదేశీ కరెన్సీని దేన్నైనా నిల్వ ఉంచు కోవచ్చు. పెట్టుబడిదారీ వాణిజ్యంలో ఉన్న ఈ స్వేచ్ఛను నిరాకరించి అధిక సుంకాలను విధించడం అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థను తనకు తోచినట్టు మెలితిప్పి మెడలు వంచేందుకు ప్రయత్నించడమే ఔతుంది. దీన్ని ఏ అంత ర్జాతీయ వ్యవస్థా అంగీకరించదు. కాని బహిరంగంగానే తన పొగరును ప్రదర్శించడానికి వెనుకాడని ట్రంప్ వంటి వారికి ఈ విషయంలో ఏ మాత్రమూ ఖాతరు లేదు.

ఉక్రెయిన్ యుద్ధం ముగియడం అనేది అందరూ స్వాగతించాల్సి విషయమే. కాని ఇదేదో శాంతి కాముకత నుంచి వచ్చిన పరిణామం అనో లేక అమెరికా యూరోపియన్ దేశాల భద్రతా ప్రయోజనాలను సైతం బలిచేసి తన స్వంత ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి చూస్తోందనో అనుకుంటే పొరపాటు. ట్రంప్ ఏదో శాంతి స్థాపనాదీక్ష చేపట్టాడనుకోవద్దు. అదే వాస్తవమైతే గాజా గురించి అంత దారుణంగా ప్రకటన చేయడు. నిజానికి పెట్టుబడిదారీ విధానం స్వభావికంగానే శాంతికి వ్యతిరేకం. "మేఘాలు వర్షాన్ని ఏ విధంగా తమతో తీసుకువస్తాయో, పెట్టుబడిదారీ విధానం యుద్ధాన్ని తనతో తీసుకువస్తుంది" అని జీన్ జారెస్ అనే ఫ్రెంచి సోషలిస్టు అన్నాడు. ఇప్పుడు ట్రంప్ లక్ష్యం సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని మరింత బలమైన స్థితిలోకి తీసుకుపోవడమే తప్ప శాంతి స్థాపన కాదు.

ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ముగించేందుకు ప్రయత్నించడం ట్రంప్ చూపుతున్న బెల్లం ముక్క. అమెరికాకు, పాశ్చాత్య సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయంగా ఒక శక్తివంతమైన కూటమి ఏర్పడకుండా నివారించడం, రష్యాకు అభ్యంతరం లేని విధంగా యుద్ధ విరమణ షరతులు ఉండేలా చూడడం ద్వారా ఆ ప్రత్యామ్నాయ కూటమికి రష్యాను దూరంగా ఉంచడం ఈ ప్రయత్నం వెనుక ఉద్దేశ్యం. దాని వలన సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సవాలు చేసే ప్రయత్నాలు బలహీనపడతాయి.

ఉక్రెయిన్ యుద్ధం ముగియడం అనేది అందరూ స్వాగతించాల్సి విషయమే. కాని ఇదేదో శాంతి కాముకత నుంచి వచ్చిన పరిణామం అనో లేక అమెరికా యూరోపియన్ దేశాల భద్రతా ప్రయోజనాలను సైతం బలిచేసి తన స్వంత ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి చూస్తోందనో అనుకుంటే పొరపాటు. ట్రంప్ ఏదో శాంతి స్థాపనాదీక్ష చేపట్టాడనుకోవద్దు. అదే వాస్తవమైతే గాజా గురించి అంత దారుణంగా ప్రకటన చేయడు. నిజానికి పెట్టుబడిదారీ విధానం స్వభావికంగానే శాంతికి వ్యతిరేకం. "మేఘాలు వర్షాన్ని ఏ విధంగా తమతో తీసుకువస్తాయో, పెట్టుబడిదారీ విధానం యుద్ధాన్ని తనతో తీసుకువస్తుంది" అని జీన్ జారెస్ అనే ఫ్రెంచి సోషలిస్టు అన్నాడు. ఇప్పుడు ట్రంప్ లక్ష్యం సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని మరింత బలమైన స్థితిలోకి తీసుకుపోవడమే తప్ప శాంతి స్థాపన కాదు. అదే విధంగా, యూరోపియన్ దేశాల రక్షణ అన్నది పూర్తిగా ఊహాజనిత సమస్య. రష్యా ఏనాడూ యూరోపియన్ భద్రతకు ముప్పు తలపెట్టలేదు. రష్యన్ సామ్రాజ్యవాదం యూరప్‌ను ఆక్రమించుకుం టోందంటూ జరిగిన ప్రచారమంతా నాటో కూటమి ఏర్పాటును సమర్థించుకోవడం కోసం ముందుకు తెచ్చినదే. అందుచేత ఇప్పుడు ట్రంప్ చేస్తున్న ఉక్రెయిన్ యుద్ధ విరమణ ప్రతిపాదన వలన యూరోపియన్ భద్రతకు వాటిల్లే ప్రమాదమేమీ లేదు.

ఇంతవరకూ సామ్రాజ్యవాదం అనుసరించిన వ్యూహం ఒకలా ఉంది. రష్యా మీదకు దూకుడుగా పోయి దానిని లొంగదీయడమే ఆ వ్యూహం. బైడెన్ మొదలుపెట్టిన ఆ వ్యూహం పని చేయకపోగా సామ్రాజ్యవాదాన్నే ఇరు కున పెట్టింది. ఇప్పుడు ట్రంప్ ముందుకు తెస్తున్న ప్రత్యామ్నాయ వ్యూహం ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ముగించి రష్యాను సామ్రాజ్యవాద వ్యతిరేక కూటమి వైపు పోకుండా పక్కకు తప్పించడం. యూరోపియన్ దేశాల పాలకులు ఇంకా పాత వ్యూహానికే కట్టుబడి వున్నారు. ట్రంప్ ప్రత్యామ్నాయ వ్యూహంతో వ్యవహరిస్తున్నాడు. ఈ వ్యూహం పట్ల జర్మనీలోని ఎ.ఎఫ్.డి అనే నయా నాజీ పార్టీ అచ్చంగా ట్రంప్ మాదిరిగానే స్పందించి ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే నిలుపు చేయాలని అంటోంది. అదే సమయంలో పాలస్తీనా విషయంలో పూర్తిగా ఇజ్రాయిల్‌ను బలపరిచింది. ఏ వ్యూహంతో ఇప్పుడు తిరిగి సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవలన్నదే ఇప్పుడు అసలు సమస్య.

సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలపరిచేలా ఇప్పుడున్న చిక్కు పరిస్థితి నుండి దానిని తప్పించడం ఒక్కటే ట్రంప్ లక్ష్యం కాదు. దానితోబాటు సామ్రాజ్యవాద కూటమిపై అమెరికా పెత్తనాన్ని కూడా బలంగా నెలకొల్పాలని ట్రంప్ కోరుకుంటున్నాడు. "అమెరికాను మళ్లీ గొప్పగా చేద్దాం" అన్న ట్రంప్ నినాదం పాశ్చాత్య సామ్రాజ్యవాద ఆధి పత్యంలో తిరుగులేని విధంగా ప్రపంచాన్ని మార్చడం, దానితోబాటు ఆ సామ్రాజ్యవాదానికి తిరుగులేని నాయకుడిగా అమెరికాను నిలబెట్టడం అనే లక్ష్యాన్ని కలిగివుంది. యూరప్ దేశాలు అమెరికన్ ఇంధన వనరులమీద ఆధారపడాల్సిన పరిస్థితిని కల్పించడం, అందుకోసం రష్యా నుండి సహజ వాయువును యూరప్‌కు సరఫరా చేసే నార్డ్ స్ట్రీమ్-2 పైప్‌లైన్‌ను పేల్చివేయడానికి అమెరికన్ గూఢచర్య సంస్థలను ఉపయోగించడం ఈ లక్ష్య సాధన కోసమే.

అయితే ట్రంప్ వ్యూహంలో ఒక ప్రధానమైన వైరుధ్యం ఉంది. నాయకత్వ స్థానాన్ని పొందాలనుకునేవారు అందుకోసం తగిన మూల్యాన్ని చెల్లించాల్సివుంటుంది. కాని ట్రంప్ ఎటువంటి మూల్యాన్నీ చెల్లించకుండానే నాయకత్వాన్ని చెలాయించాలను కుంటున్నాడు. నాయకత్వ స్థానాన్ని కలిగివుండాలనుకునే అమెరికా తక్కిన ప్రధాన పెట్టుబడిదారీ దేశాలతో జరిపే వాణిజ్యంలో ఆ దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా దిగుమతులను ఎక్కువగా చేసుకుని సహకరించాలి. తద్వారా సంక్షోభం ముదరకుండా నివారించాలి. దాని వలన అమెరికా కొంత వాణిజ్య లోటును అద నంగా భరించాల్సి వుంటుంది. గతంలో నాయకత్వ స్థానంలో ఉన్న బ్రిటన్ కాని, ఇటీవలి కాలం వరకూ అమెరికా కాని ఇదే చేస్తూ వచ్చాయి. యూరప్ ఖండంలోని తక్కిన పెట్టుబడిదారీ దేశాలతోను, అమెరికా తోను నడిపిన వాణి జ్యంలో లోటును బ్రిటన్ భరిస్తూ వచ్చింది. ఆ లోటును తన ఆధీనంలోని వలస దేశాలను కొల్లగొట్టి తెచ్చిన సంపద ద్వారా భర్తీ చేసుకుంది.

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం సామ్రాజ్యవాద శిబిరానికి నాయకత్వ స్థానంలోకి వచ్చిన అమెరికా కు అటువంటి అవకాశం లేదు (వలస విధానం అంతమైంది). అందుచేత తక్కిన సంపన్న పెట్టుబడివారీ దేశాలతో అది నడిపిన వాణిజ్యం అమెరికాను అంతకంతకూ ఎక్కువగా రుణాల ఊబిలోకి నెట్టింది. మరింత లోతుల్లోకి దిగజారి పోకుండా ఆపడానికే ట్రంప్ "అమెరికాను మళ్లీ గొప్పగా చేద్దాం" అన్న నినాదం ఎత్తుకుని తన వాణిజ్య భాగస్వాముల మీద అధికంగా సుంకాలు విధించడానికి పూనుకున్నాడు.

ఒకవైపు ద్రవ్యలోటు పెరగకూడదంటూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి తెస్తున్న ఒత్తిడి ఫలితంగా పెట్టు బడిదారీ ప్రపంచంలో డిమాండ్ పడిపోయింది. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికి సంపన్నులపై అధిక పన్నులు వేయ కూడదని కూడా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పట్టుబడుతోంది. దీని ఫలితంగా ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఇప్పుడు ట్రంప్ విధించే అధిక సంకాలు ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేయకమానవు. దాని భారం అమెరికా మినహా తక్కిన పెట్టుబడిదారీ దేశాలమీద ఎక్కువగా పడుతుంది.

"రొట్టె రొట్టెలానే ఉండాలి, అదే సమయంలో కడుపు కూడా నిండిపోవాలి" అన్న తీరున ఉంది ట్రంప్ వైఖరి. పెట్టుబడిదారీ ప్రపంచం మీద నాయకత్వాన్ని కోరుకుంటూనే తన వాణిజ్య భాగస్వాముల మీదనే అధిక సుంకాలు విధించడం తాత్పర్యం అదే. తన మిత్ర దేశాల మార్కెట్లను తాను లాగేసుకునే ఈ విధానం సామ్రాజ్యవాద ఆధిపత్యానికి నష్టదాయకంగా పరిణమిస్తుంది. ఒక మూలకు ఇరుక్కుపోయిన సామ్రాజ్యవాదాన్ని ట్రంప్ విధానాలు ఇంకో మూలకు నెట్టి ఇరుకున పెడతాయి.


(స్వేచ్ఛానుసరణ)

ఒకవైపు ద్రవ్యలోటు పెరగకూడదంటూ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి తెస్తున్న ఒత్తిడి ఫలితంగా పెట్టు బడిదారీ ప్రపంచంలో డిమాండ్ పడిపోయింది. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికి సంపన్నులపై అధిక పన్నులు వేయ కూడదని కూడా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పట్టుబడుతోంది. దీని ఫలితంగా ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఇప్పుడు ట్రంప్ విధించే అధిక సంకాలు ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేయకమానవు. దాని భారం అమెరికా మినహా తక్కిన పెట్టుబడిదారీ దేశాలమీద ఎక్కువగా పడుతుంది.

చీపురు పుల్లతో
ప్రపంచాన్నే శుభ్రం చేస్తానంటాడు
ఉత్తి మాటల బాణాలతో
జీవరాశినే బతికిస్తానంటాడు
నాకన్న తెలివైనోడు లేడంటూ
వాగ్దానాలతో వారధినే నిర్మిస్తాడు
తుస్సుమనే తుంటరి విమర్శలతో
తన తప్పుకు దుప్పటి కప్పేస్తాడు

ఏందో ఒట్టి మాలోకం
వేలు ముద్దర కోసం
వేలకు వేలు కుమ్మరించేస్తాడు
సీటు కోసం కుమ్ములాటలో
డమ్మీ తూటాల తుపాకీ పేల్చుతాడు
ఎగనామాల పథకాలంటే

ఒట్టి మాలోకం..!!




ఎగిరెగిరి పడి మాటిచ్చేస్తాడు
నోటికాడికి వచ్చిన బువ్వను
ఎర్రిమాలోకం తన్నేసి నోరు తెరుస్తాడు

పగ్గాలు చేతికిస్తే రహదారి వదిలేసి
పండిన పొలాల్ని తొక్కుతూ వెళ్తాడు
గుడ్డ ముక్కల్ని చింపి
రకరకాల అజెండా తయారు చేస్తాడు
గూడు లేని పక్షుల్ని వేటాడి
తన ఖాతాలో రాసేసుకుంటాడు
కాళ్ల కింద భూమిని కాళ్లబేరంతో
మట్టిని ఊడ్చి కుప్ప పోసుకుంటాడు

తల కిరీటం కాళ్ళకు తొడిగి
తలరాతలు రాసే పనిలో పడతాడు
బండ బూతుల బరువునంతా
నిర్ణయాల సభలో ఉమ్మేత్తాడు
ఏందో ఒట్టి మాలోకం మనిషి
మభ్యపెట్టే మాటల గారడీలతో
ఊరంతా చాటింపేస్తూ వెళ్తుంటాడు
చెప్పేది చేసేది లేదు
ఎంత చెప్పినా వినేది లేదు

- నరెద్దుల రాజారెడ్డి,
9666016636

పాలకుల పాపం...వలస కార్మికులకు శాపం



జూలకంటి రంగారెడ్డి
9490098349

కుప్పకూలిన టన్నెల్, టన్నెల్‌లో ఎనిమిది మంది కార్మికుల గల్లంతు, ఇంకా దొరకని ఆచూకీ, టన్నెల్‌లో చిక్కుకున్నవారు బతికేనా?, మృత్యు సొరంగం, ఆనవాళ్ల గుర్తింపు... ఇవన్నీ శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో ప్రమాదంపై వివిధ పత్రికల్లో వచ్చిన ప్రధాన శీర్షికలు. ఘటన తీవ్రతను తెలుపుతున్న అంశాలు. పదిరోజులైనా కార్మికులను బయటకు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైంది. వారు బతికున్నారా, చనిపోయారా? ఇలాంటి వేదనతో టన్నెల్ బయట నిద్రాహారాలు మాని వారి కుటుంబాలు చేస్తున్న హాహాకారాలు వర్ణించలేనివి. ఈ పరిస్థితుల్లో కార్మికులను రక్షించడం, వారి కుటుంబాలను ఓదార్చడం పాలకవర్గాల కనీస బాధ్యత.కానీ ఇక్కడ ప్రమాదానికి మీరు కారణమంటే? మీరే కారణమంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీపడి మరీ ఆరోపణలు చేసుకుంటున్నాయి. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిది మరీ బాధ్యతారాహిత్యం. ఈ ఘటనపై ప్రధాని హడావిడిగా ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడినట్టు సమాచారం తప్ప, టన్నెల్‌లో చిక్కుకున్నవారిని క్షేమంగా బయటకు తీసుకురావాలనే ఆలోచన కూడా కేంద్రం చేయట్లేదు. సొరంగ పనుల పట్ల నిర్లక్ష్యవైఖరిని అవలంభించి ఎనిమిది మంది కార్మికుల కుటుంబాల ఆర్తనాదాలకు కారణం మాత్రం ముమ్మాటికీ పాలకులదే. ఈ ఘటన జరిగిన తీరును చూస్తే పూర్తిగా నిర్లక్ష్యవైఖరితోనే జరిగిందని తెలుస్తున్నది. ఇప్పుడు ఆ కార్మికులు, వారి కుటుంబాలు ఏం కావాలి? ఇన్నేండ్లుగా ఈ పనుల్ని ఎందుకు నాన్చారన్నది ప్రశ్న. ఈ ప్రమాదానికి ఎవరు బాధ్యత వహించాలి. ఏ ప్రభుత్వానిది, ఏ ముఖ్యమంత్రిదో తేలాల్సిన అవసరం ఉన్నది.

ప్రమాదానికి కారకులెవ్వరు?

2014 ఎన్నికల సమయంలో కుర్చీ వేసుకుని మరీ కూర్చోని ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేయిస్తానని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అచ్చంపేట సభలో వాగ్దానం చేశారు. కానీ రెండుసార్లు ముఖ్యమంత్రి అయినా పట్టించుకోలేదు. ప్రాజెక్టుకు తగిన నిధులూ కేటాయించలేదు. దీంతో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు ముందుకు సాగలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఆగిపోయిన పనులను ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదలుపెట్టింది. పనుల్ని పర్యవేక్షించలేదు, సరైన జాగ్రత్తలు తీసుకోలేదు. దీంతో పనులు ప్రారంభమైన వారం రోజుల్లోనే సొరంగంలో కొంతభాగం కూలిపోయింది. కూలిపోయిన భాగం, సొరంగం పనుల్ని ముమ్మరం చేయడం ఒక భాగం.కానీ ఇప్పుడు కార్మికులు, వారి కుటుంబాల పరిస్థితిని తలచుకుంటేనే గుండె బరువెక్కుతున్నది. సొరంగం పనులు చేసే కార్మికులు స్థానికులు కాదు, వలస కూలీలు. పొట్టచేత బట్టుకుని ఉత్తర ప్రదేశ్, బీహార్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, జమ్మూకాశ్మీర్ మొదలగు వివిధ రాష్ట్రాలకు చెందిన వాళ్లు. పనులు చేపట్టిన జెపీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కూడా ఢిల్లీది. సొరం గంలో ఊటనీరు ఉబికి వస్తుందని, పెచ్చులు రాలిపడుతున్నాయని కార్మికులు కంపెనీ దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోలేదని తెలుస్తున్నది. క్లిష్టమైన సొరంగం తవ్వకం సందర్భంలో జేపీ సంస్థ బాధ్యతతో పాటు ప్రభుత్వపర్యవేక్షణ ఉండాలి. కొన్నేండ్లుగా ఆగిపోయిన పనులను తిరిగి చేపట్టే ముందు ఊట నీరును గుర్తించి, జియోలాజికల్ భూగర్భ శాస్త్రవేత్తలను సంప్రదించవలసి ఉన్నా ఆ దిశగా ముందుచూపుతో వ్యవ హరించపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. నిపుణుల సూచన మేరకు తగు జాగ్రత్తలతో పనులు ఆరంభిస్తే ఇంత పెద్ద ప్రమాదం జరిగేదే కాదు.



నాలుగు దశాబ్దాల నత్తనడక ఎస్ఎల్బీసీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలకు తాగునీరందించేందుకు అదేవిధంగా సూర్యాపేట, యాదాద్రి భువనగిరి ప్రాంతాలకు సాగునీరు కోసం 1978లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఇంజనీరింగ్ నిపుణులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని వేశారు. ఆ కమిటీ అధ్యయనం చేసి రెండేళ్ల తర్వాత నివేదిక అందజేసింది. కృష్ణా జలాల వినియోగానికి శ్రీశైలం నుండి నల్లగొండ జిల్లాకు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, జిల్లాలోని 516 గ్రామాలకు హైదరాబాద్ జంట నగరాల తాగునీరు కోసం శ్రీశైలం ఎడమ కాలువ సొరంగ మార్గం తప్ప మరో అవకాశం లేదని తేల్చి చెప్పింది. 1982లో ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య 4.80 కోట్ల రూపాయలు మంజూరు చేసి అక్కమ్మ బిలం వద్ద శంకుస్థాపన చేశారు. అయినప్పటికీ పనులు చేపట్టకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు ముఖ్యంగా వామపక్షాలు నిరంతరం ఈ ప్రాజెక్టు గురించి ఉద్యమాలు, పోరాటాలు సాగించాయి. చట్టసభలో కూడా వామపక్ష పార్టీల ప్రతినిధులు ఒత్తిడి ఫలితంగా 1983లో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయంలో ఈ ప్రాజెక్టు తెరమీదకి వచ్చింది. ఈ క్రమంలో కుడిగట్టున పోతిరెడ్డిపాడు, ఎడమగట్టున శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్బీసీ) అంకురార్పణ జరిగింది. వరదలు వచ్చే సమయంలో శ్రీశైలం డ్యాం నీటిమట్టం 885 అడుగులకు పైగా చేరే అవకాశం ఉంటుంది.ఆ సమయంలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులపాటు 30 టీఎంసీల నీటిని వినియోగించుకునే విధంగా 829 అడుగుల దిగువన గ్రావిటీ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరందించే విధంగా ఎస్ఎల్బీసీని నిర్దేశించినా అనుకున్న విధంగా ఈ ప్రాజెక్టు నాలుగైదేండ్లలో పూర్తవుతుందని ప్రజలంతా ఆశపడ్డారు. కానీ దీని నిర్మాణానికి శ్రీకారం చుట్టి నాలుగు దశాబ్దాలు గడుస్తున్నా పూర్తిచేయకపోవడం సర్కార్ల నిర్లక్ష్యమేనని చెప్పాలి.

ప్రాజెక్టు ఆలస్యం...పెరుగుతున్న వ్యయం

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు నిర్మించాల్సిన ప్రాంతం నల్లమల్ల రాజీవ్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం కావడం వల్ల పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ, అటవీ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని, భూమి ఉపరితలం నుంచి అర కిలోమీటర్ దిగువన సొరంగం తవ్వాల్సిన పరిస్థితి. అందుకు సంబంధించి పాలనాపరమైన అనుమతులు పొంది సొరంగమార్గ ప్రాజెక్టు పూర్తి కావడానికి దీర్ఘకాలం పడుతుందని, జంట నగరాల తాగునీటి సరఫరాతో పాటు నల్లగొండ జిల్లాకు తక్షణ ఉపశమనంగా కొంతమేర నీరందించేందుకు పుట్టంగండి వద్ద ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. దీనికి నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచినీరు తీసుకుని ఎత్తిపోతల ద్వారా నిర్వహిస్తున్నది. ఈ పథకం జంట నగరాలకు మాత్రమే బాగా ఉపయోగపడుతున్నది. కానీ నల్లగొండ జిల్లా ప్రజల అవసరాలకు సరిపడా నీరందడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో 2005 కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలందరూ కలిసి సమస్యను నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఎస్ఎల్బీసీ సర్వే రిపోర్టుని పరిశీలించి టన్నెల్ నిర్మాణానికి బడ్జెట్ కేటాయించారు. ప్రాజెక్టుకు సం బం ధించి తొలి అంచనా బడ్జెట్ 2,813 కోట్ల నుంచి 3,152 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అది 4,387 కోట్ల రూపాయలకు మించింది. ఆలస్యమవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతున్నది.

ప్రాణనష్టం లేకుండా పనులు పూర్తిచేయాలి

ప్రమాదం జరిగిన వెంటనే రాజకీయ పక్షాలు విమర్శలు, ఆరోపణలు చేసుకుంటున్న సమయంలో కార్మిక, కర్షక పార్టీ అయిన సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా, రాష్ట్ర నాయకత్వాలు కలిసి ఎస్ఎల్బీసీని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకుంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి మరిన్ని వివరాలు సేకరించింది. కార్మికుల కుటుంబాలను ఓదార్చింది. వారికి అండగా ఉంటామని భరోసానిచ్చింది. కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామని చెబుతున్న ముఖ్యమంత్రి ముందుగా దోషుల్ని గుర్తించాల్సిన అవసరం ఉన్నది. రేవంత్‌రెడ్డి 2026 జూన్ వరకు ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తామంటున్నారు. మంచిదే, కానీ ప్రాణనష్టం లేకుండా సొరంగాన్ని పూర్తిచేయాలి. అన్ని విభాగాల అధికారులను సంప్రదించి, అంతర్జాతీయ సాంకేతికతను ఉపయోగించైనా కార్మికుల ప్రాణాలకు ప్రమాదం లేకుండా జాగ్రత్త లు తీసుకుంటూ ముందుకుసాగాలి. మిగిలింది పద్నాలుగు కిలోమీటర్లే గనుక నిరంతరం పనుల్ని పర్యవేక్షించి, కార్మికుల వెంట నడిచే టీమ్‌ను ప్రత్యేకంగా కేటాయించాలి. అప్పుడే ఫ్లోరైడ్ పీడిత గ్రామాల ప్రజలకు తాగునీరు, నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, ఉమ్మడి నల్లగొండ ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుంది.

సొరంగం పనులు చేసే కార్మికులు స్థానికులు కాదు, వలస కూలీలు. పొట్టచేత బట్టుకుని ఉత్తర ప్రదేశ్, బీహార్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, జమ్మూకాశ్మీర్ మొదలగు వివిధ రాష్ట్రాలకు చెందిన వాళ్లు. పనులు చేపట్టిన జెపీ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కూడా ఢిల్లీది. సొరం గంలో ఊటనీరు ఉబికి వస్తుందని, పెచ్చులు రాలిపడుతున్నాయని కార్మికులు కంపెనీ దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోలేదని తెలుస్తున్నది. క్లిష్టమైన సొరంగం తవ్వకం సందర్భంలో జేపీ సంస్థ బాధ్యతతో పాటు ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలి. కొన్నేండ్లుగా ఆగిపోయిన పనులను తిరిగి చేపట్టే ముందు ఊట నీరును గుర్తించి, జియోలాజికల్ భూగర్భ శాస్త్రవేత్తలను సంప్రదించవలసి ఉన్నా ఆ దిశగా ముందుచూపుతో వ్యవహరించపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది.

కనీస వేతన పెంపే లక్ష్యంగా ఉద్యమం

- కిర్బీ కార్మికుల సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-పటాన్‌చెరు

కనీస వేతనం పెంపుదలే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్టు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బీ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. కొత్తగా పర్మినెంట్ అయిన కిర్బీ కార్మికులతో సమావేశాన్ని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్‌భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాలు పెంచలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా కనీస వేతనాలు పెంచకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు. గత 15 ఏండ్ల నుంచి కనీస వేతనాలు పెరగకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని అన్నారు. పెట్టుబడుదారులకు అనుకూలంగా మాత్రమే పాలకుల నిర్ణయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కనీస వేతనం పెంచాలంటూ ఈ నెలలో పెద్ద ఎత్తున ఆందోళన చేయబోతున్నామని తెలిపారు. ఈ ఆందోళనల్లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజయ్య, జనరల్ సెక్రెటరీ వీఎస్ రాజు, నాయకులు శ్రీనివాస్, నాగ ప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, ఏడుకొండలు, లక్ష్మణ్, రాములు, లఖాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలోపు నిర్మాణపనులు పూర్తి

- అధికారులకు మంత్రి దామోదర ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ ఆస్పత్రుల నిర్మాణ పనులను వర్షాకాలం రాకముందే పూర్తి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన నిర్మాణ పనులపై వైద్యారోగ్యశాఖ, రోడ్లు, భవనాలశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. నిర్మాణ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలనీ, వైద్య విద్యార్థులకు, రోగులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనులను విభజించుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

అధికారం కోల్పోయినా.. ప్రాణాలు పోయినా..

తమిళనాడులో హిందీని అనుమతించం

- ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై : పార్టీ అధికారాన్ని కోల్పోయినా, జైలు శిక్షలు-హింసలు అనుభవించాల్సి వచ్చినా, అఖరికి ప్రాణాలు అర్పించాల్సి వచ్చినా తమిళనాడులో హిందీని రుద్దడానికి డీఎంకే అనుమతించదని ఆ పార్టీ అధ్యక్షులు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సోమవారం స్పష్టం చేశారు. హిందీపై డీఎంకే గతంలో ధృడంగా ఉంది. ఇప్పటికీ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. హిందీ భారతదేశ జాతీయ భాష అని, సంస్కృతం దేశ ప్రాచీన భాష అనే వాదన పూర్తిగా అబద్ధం' అని స్టాలిన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళలకు ఏ భాషపైనా ద్వేషం లేదని, అయితే త్రిభాష విధానం సాకుతో హిందీ విధించడాన్ని యావత్తు రాష్ట్రం వ్యతిరేకించిందని స్టాలిన్ తెలిపారు. 'బీజేపీ, దాని ఏజెంట్లు మాత్రమే తమిళనాడు ప్రయోజనాలకు ద్రోహం చేస్తూ హిందీని రుద్దడానికి మద్దతు ఇస్తున్నారు. గవర్నర్ ఆర్ఎన్ రవి కూడా ఇలాంటి అభిప్రాయాలనే వ్యక్తం చేశారు. ఆయన అభిప్రాయంలో కొత్తది ఏమీ లేదు. ఆయన్ను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం కూడా లేదు' అని స్టాలిన్ అన్నారు. ద్వి భాష విధానం వలన తమిళనాడు విద్యార్థులు అదనంగా దక్షిణ భారత భాషను నేర్చుకునే అవకాశాన్ని కోల్పోయారనే గవర్నర్ రవి వాదనను ముఖ్యమంత్రి ఖండించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎన్ని రాష్ట్రాలు అదనంగా ఉత్తర భారత భాషలను బోధిస్తున్నాయనే ప్రశ్నకు గవర్నర్ సమాధానం చెప్పలేరని స్టాలిన్ విమర్శించారు. 'ఈ గవర్నర్ వెనుక తీగలను లాగుతున్న వారి వద్ద కూడా ఈ ప్రశ్నకు సమాధానం లేదు' అని స్టాలిన్ అన్నారు.హిందీ అనేక ఉత్తరభారత భాషలను మింగేసిందని సోషల్ మీడియాలో తాను చేసిన పోస్టుకు భారీగా సానుకూల స్పందన వచ్చిందని స్టాలిన్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రముఖ సంస్థల్లో తమిళలు ఉత్తమ స్థానాల్లో ఉన్నారంటే అది మాజీ ముఖ్యమంత్రి సిఎన్ అన్నాదురై అనుసరించిన ద్వి భాష విధానం వల్లే అని స్టాలిన్ తెలిపారు. 'హిందీ నేర్చుకోవడం ద్వారా తమిళ యువతకు ఉత్తరభారత రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలను మార్గం సుగమం చేస్తుందనే భావన తప్పని ఉత్తర భారత యువత తమిళనాడుకు ఉపాధి కోసం రావడంతోనే రుజవైంది. తమళనాడులోని పన్ను చెల్లింపుదారుల డబ్బుతో గవర్నర్ జీతం పొందుతున్నారు' అని స్టాలిన్ తెలిపారు. దక్షిణ భారత భాషల కోసం 'కన్నీళ్లు పెట్టుకునే' గవర్నర్ రవి దక్షిణ భారత భాషల్లో అతి ప్రాచీనమైన తమిళాన్ని గౌరవించడంలో విఫలమయ్యారని స్టాలిన్ విమర్శించారు. 'తమిళల ప్రార్థనను, తమిళ సాధువు తిరువళ్లువర్‌ను గవర్నర్ అవమానించారు' అని స్టాలిన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఉత్కంఠపోరు

(మొదటిపేజీ తరువాయి)

రాత్రి 11గంటల వరకు పరిస్థితి పరిశీలిస్తే.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా చెల్లనివి లెక్కించడానికే అధిక సమయం తీసుకుంది. మొత్తం 3,55,159ఓటర్లకుగాను 2,50,106ఓట్లు పోలయ్యాయి. ఇందులో రాత్రి 10గంటల వరకు లక్ష ఓట్లు మాత్రమే ప్రాథమికంగా లెక్కించారు. 8వేల వరకు చెల్లనివిగా గుర్తించారు. మరో లక్షా 50వేల వరకు ఓట్లు లెక్కించాల్సి ఉంది. మొత్తంగా పదివేల ఓట్లు చెల్లనిఓట్లు ఉండే అవకాశం ఉంది.

కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి మొత్తం 27,088ఓట్లకుగాను 24,895ఓట్లు పోలయ్యాయి. ఇందులో గెలుపు కోటా ఓట్లు 12073గా నిర్ధారించగా.. బీజేపీ అభ్యర్థి ముల్క కొమురయ్యకు 12959ఓట్లు వచ్చాయి. పీఆర్‌టీయూ నుంచి పోటీ చేసిన వంగ మహేందర్‌రెడ్డికి 7182, టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, ఎస్సీఎస్టీయూఎస్ మద్దతుతో పోటీ చేసిన అశోక్‌కుమార్‌కు 2621ఓట్లు పోలయ్యాయి. తరువాతి స్థానంలో మరో అభ్యర్థి కూర రఘోత్తమ్‌రెడ్డికి 428ఓట్లు మాత్రమే వచ్చాయి. కరీంనగర్ గ్రాడ్యుయేట్ బ్యాలెట్ బ్యాక్సులు 499కాగా 21 టేబుళ్లలో వీటిని లెక్కిస్తున్నారు. అందించిన సమాచారం మేరకు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య పోటీ ఉంది.

ఉత్కంఠ భరితంగా నల్లగొండ లెక్కింపు ప్రక్రియ

నల్లగొడ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఎలిమినేషన్ ప్రక్రియ ద్వారా రెండో ప్రాధాన్యత



ఓట్లతో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలుపొందారు. 18 మంది ఎలిమినేషన్ అనంతరం శ్రీపాల్‌రెడ్డి గెలిచినట్టుగా ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ప్రకటించారు. మొత్తం పోలైన ఓట్లు 24135, మొత్తం అర్హత పొందిన ఓట్లు 23641, చెల్లని ఓట్లు 494, రావాల్సిన కోటా 11821గా నిర్ధారించినట్టు తెలిపారు. సాయంత్రం 4గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. అందులో అలుగుబెల్లి నర్సిరెడ్డికి 4820, పులి సరోత్తంరెడ్డి కి 2289, శ్రీపాల్‌రెడ్డి పింగిళికి 6035, పూల రవీందర్‌కి 3115, హర్షవర్ధన్‌రెడ్డికి 4437, ఎస్.సుందర్‌రాజు 2040 ఓట్లు వచ్చాయి.

ఎలిమినేట్ జరిగింది ఇలా..

చిలుక చంద్రశేఖర్ మొదట ఎలిమినేట్ చేశారు. రెండో ఎలిమినేట్ అయినా అభ్యర్థి కంటే సత్యనారాయణ, మూడో ఎలిమినేట్ అయిన అభ్యర్థిగా బంక రాజు, నాలుగో ఎలిమినేట్ అభ్యర్థి పురుషోత్తం రెడ్డి, ఐదో ఎలిమినేట్ అయిన అభ్యర్థి లింగడి వెంకటేశ్వర్లు, ఆరవ ఎలిమినేట్ అయిన అభ్యర్థి స్వాతి, ఏడవ ఎలిమినేట్ అయిన అభ్యర్థి గోపాల్ రెడ్డి, 8వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి జంకటి కైలాసం, 9 ఎలిమినేట్ అయిన అభ్యర్థి తాటికొండ వెంకటరాజయ్య, 10వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి ఏలే చంద్రమోహన్, 11వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి జయశంకర్, 12వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి బాబురావు, 13వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి వెంకటస్వామి కొలిపాక, 14వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి సుందర్ రాజ్, 15వ ఎలిమినేట్ అయిన అభ్యర్థి సర్కోత్తమ్ రెడ్డి, 16వ అభ్యర్థి పూల రవీందర్, 17వ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి, 18వ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎలిమినేట్ అయ్యారు.

గెలుపోటములు సహజం : యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

ఎన్నికల్లో గెలుపోటములు సహజం. ఓటమిని అంగీకరిస్తున్నా. గెలిచిన అభ్యర్థి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాలి. ఓడిపోయినందుకు బాధపడటం లేదు. మొదటి టర్మ్‌లో మంచి ఎమ్మెల్సీగా గుర్తింపు పొందాను. ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై పోరాడాను. పరిష్కారం అయ్యేలా పని చేశాను. ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేశాను. ఉపాధ్యాయులు రెండోసారి నన్ను గెలిపించాలని అనుకోలేదేమో. ప్రచారం ఉధృతంగా చేసినా నేను ఎందుకు ఓడిపోయానో ఉపాధ్యాయులకు తెలుసు. దాని గురించి ఇప్పుడు మాట్లాడాలని అనుకోవడం లేదు. ఓడినా ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి పని చేస్తాను.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతా : శ్రీ పాల్ రెడ్డి

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తాను. ఇది ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇచ్చిన తీర్పు. ఉపాధ్యాయులు ఆత్మగౌరవం విజయం. ఎంతమంది ఎన్ని కుట్రలు చేసినా విజయం మా సొంతమైంది. రాష్ట్రంలో పాఠశాల, ఉన్నత విద్య కోసం కృషి చేస్తాను.

పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

తెలంగాణ రైతుసంఘం డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లేదంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, ప్రధాన కార్యదర్శి టి సాగర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పొద్దు తిరుగుడు పంట చేతికి వచ్చి అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించలేదని తెలిపారు. దీంతో పండిన పంటను రైతులు తక్కువ ధరలకే వ్యాపారులకు అమ్ముకుని నష్టపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 16,840 ఎకరాల్లో రైతులు పొద్దుతిరుగుడు పంటను సాగు చేశారని వివరించారు. ఒక ఎకరాకు ఎనిమిది నుంచి 10 క్వింటాళ్ల వరకు పొద్దు తిరుగుడు దిగుబడి వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.7,280 మద్దతు ధరను ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ పంట చేతికి వచ్చి దాన్ని అమ్ముకోవడానికి రైతులు వ్యవసాయ మార్కెట్లలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ప్రభుత్వం ఇంకా కొనుగోళ్లను చేపట్టలేదని పేర్కొన్నారు. దీంతో అక్కడ వ్యాపారస్తులు రూ.4,800 నుంచి రూ.5,200 క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు క్వింటాలుకు రూ.రెండు వేలు నష్టపోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నూనె గింజల పంటను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకపోవడంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో మార్క్‌ఫెడ్ ద్వారా పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. ఈసారి కూడా మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

14 మంది మావోయిస్టుల లొంగుబాటు

- భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ వెల్లడి

నవతెలంగాణ-కొత్తగూడెం

మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. సోమవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ.. 81 బెటాలియన్, 141 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ అధికారులు, ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఆపరేషన్ చేయూతకు ఆకర్షితులై మావోయిస్టులు లొంగిపోయినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని ఇకపై కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని వారు నిర్ణయించుకున్నారని తెలిపారు. రెండు నెలల కాలంలో 44 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారని వివరించారు.



లొంగిపోయిన వారి వివరాలు

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాకు చెందిన మావోయిస్టు పార్టీ మిలిషియా సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మడివి భీమా అలియాస్ దేవా(ఎర్రపల్లి మిలీషియా కమాండెర్, బీజాపూర్ జిల్లా), సోడి ఉంగా(ఎర్రపల్లి, మంగలతోరు గ్రామం), మడివి అడుమ (మంగలతోరు గ్రామం, పామేడ్ పీఎస్) కుంజాం కోసా(మంగలతోరు గ్రామం) కోవాసి నంద అలియాస్ శ్రీను (కిష్టారం ఏరియా సీఎన్ఎం కమాండర్) మడివి బీమా (బీజాపూర్), మడివి మాసా (చిన్న అవుటపల్లి), పెట్టి లక్కే (సీఎన్ఎం సభ్యురాలు), మడవి చుక్కయ్య (కస్తూరిపాడు గ్రామం. ఊసూర్ పీఎస్), పెట్టి కోసా (కస్తూరిపాడు గ్రామం, ఉసూర్ పీఎస్), మడవి భీమా అలియాస్ రంగ (కస్తూరిపాడు గ్రామం, ఉసూర్ పీఎస్), సోడి రాధిక అలియాస్ పాటి (కస్తూరిపాడు గ్రామం, ఊసూర్ పీఎస్), కుహ్రామి కాజల్ అలియాస్ పాలే (కస్తూరిపాడు గ్రామం).

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై

సీఎం మౌనం వీడాలి

- కులవివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు
- 8న మహిళా దినోత్సవ సెమినార్లు : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మౌనం వీడాలని, తక్షణమే అంబేద్కర్ అభయహస్తానికి మార్గదర్శకాలు ప్రకటించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అరుంధతి భవన్‌లో నిర్వహించిన కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశం ముగింపు సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మనువాదం, దళిత మహిళా హక్కులు' అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించనున్నట్టు చెప్పారు. మహిళలపై అణచివేత, సామూహిక లైంగికదాడులు, హింస పెరగడానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానాలే ప్రధాన కారణమన్నారు. జోతిబాపూలే, అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెలను మహనీయు ల మాసంగా ప్రకటించుకొని రాష్ట్రవ్యాప్తంగా కులవివక్ష, అంటరానితనంపై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం చేసే విధంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్నారు. గత ప్రభుత్వం దళితబంధును అవినీతి మయం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా ఏడాదికి రూ.750 కోట్ల చొప్పున కేటాయించాలన్నారు. దళితులకు అసైన్డ్ చేయబడిన భూములకు సత్వరమే పట్టాలు ఇవ్వాలన్నారు. రైతుబంధు, రైతు బీమాను అసైన్డ్ భూమి హక్కుదారులకు వర్తింపజేయాలని కోరారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల అద్దె భవనాలకు కిరాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచిన ప్రభుత్వం వాటిని విడుదల చేయడం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు ఏండ్ల తరబడి పెండింగ్ ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు అందాల్సిన ఎక్స్‌గ్రేషియో కూడా పెండింగ్‌లో ఉండటం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాజ్యాంగం రద్దుకు పరోక్షంగా కుట్రలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోనూ మతోన్మాద మూక దాడులు, కుల దురహంకార హత్యలు పెరుగుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టడానికి కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున, అతిమెల మాణిక్యం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కురుమయ్య, నందిపాటి మనోహర్, ఆరూరికుమార్ డి.రాధాకృష్ణ ఎం.ప్రకాశ్‌కరత్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు టి.సురేష్, మంద సంపత్, డి.దినకర్, డి.రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పరిశ్రమల శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం డైరీ 2025ను ఆ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడే డైరీని అసోసియేషన్ తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల డైరెక్టర్ జి.మల్సూర్, టీజీఐఐసీ ఎండీ.విష్ణువర్ధన్, అదనపు డైరెక్టర్ రాజ్‌కుమార్ ఓహత్‌కర్ట్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరోనా కన్నా ప్రమాదకర వైరస్ కాంగ్రెస్: కేటీఆర్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కరోనా కన్నా ప్రమాదకర వైరస్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఏడాది క్రితం తాము చెప్పిందే నేడు అక్షరాల నిజమైందన్నారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారనీ, దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరి స్థానానికి పడేశారని విమర్శించారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థికరంగంలో ఈ విధ్వంసం చోటు చేసుకుందని పేర్కొన్నారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం సంభవించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే..రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..? అని ప్రశ్నించారు.

రేపటినుంచి ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని వివరించారు. ఈనెల 25 వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని అన్నారు. విద్యార్థులు ఉదయం 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం తొమ్మిది తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యమైనా అంటే 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,88,448 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,08,523 మంది కలిపి మొత్తం 9,96,971 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని వివరించారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 400, ప్రభుత్వరంగ కాలేజీల్లో 242, ప్రయివేటు కాలేజీల్లో 861, స్కూళ్లు, ఇతర కాలేజీల్లో 29 ఉన్నాయని అన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం 1,532 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 1,532 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 124 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని వివరించారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులను నియమించామని చెప్పారు.



చేతి గడియారాలను అనుమతించం

పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని కృష్ణ ఆదిత్య అన్నారు. స్మార్ట్ వాచ్‌లే కాకుండా సాధారణ చేతి గడియారాలను కూడా అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి అరగంటకోసారి బెల్ మోగించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. టీజీపీఎస్సీ నిబంధనలను పాటిస్తామని అన్నారు. అయితే విద్యార్థులు షూ వేసుకుని రావొచ్చని సూచించారు. తరగతి గదుల్లో గోడ గడియారాలను అందుబాటులో ఉంచే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తామని అన్నారు. అందులో 75 మంది సిబ్బందిని నియమించామని వివరించారు. 45 పరీక్షా కేంద్రాలకు ఒక స్క్రీన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఐదు లేదా ఆరు సీసీ కెమెరాలుండేలా చర్యలు చేపట్టామని చెప్పారు. తక్కువ మంది విద్యార్థులున్న కారణంగా మరాఠీ, కన్నడ ప్రశ్నాపత్రాలను ఈ పరీక్షల్లో చేతిరాతతోనే ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో 19 కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుందనీ, కొత్తగా వరంగల్, మెదక్‌లో ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఏడాది ఆఫ్‌లైన్‌లోనే మూల్యాంకనం జరుగుతుందన్నారు.

విద్యార్థులు సమస్యలను ఎదుర్కోవాలి

విద్యార్థుల ఆత్మహత్యలపై కృష్ణ ఆదిత్య స్పందించారు. ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాదు, ముగింపు కాదని చెప్పారు. దీని తర్వాత డిగ్రీ, పీజీ చదవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులకు గొప్ప భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఎవరూ ఆందోళనకు గురికావొద్దనీ, ఒత్తిడికి లోను కావొద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు వారి వెంట ఉందనీ, తల్లిదండ్రులు కూడా ఉంటారని అన్నారు. సమస్యలను ఎదుర్కోవాలనీ, ఆత్మవిశ్వాసంతో నిలబడాలని సూచించారు. ఏడాదిలో చదివిన మొత్తం మూడు గంటల్లో పరీక్ష రాసేటపుడు ఒత్తిడి ఉంటుందనీ, దాన్ని అదుపులో ఉంచుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిశాక జేఎల్ అభ్యర్థులకు నియామక పత్రాల గురించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

ఇంటర్ పరీక్షల వివరాలు

విద్యార్థులు	- 9,96,971
(ఫస్టియర్4,88,448,	సెకండియర్ 5,08,523)
పరీక్షా కేంద్రాలు	- 1,532
చీఫ్ సూపరింటెండెంట్లు	- 1,532
డిపార్ట్‌మెంటల్ అధికారులు	- 1,532
ఇన్విజిలేటర్లు	- 29,992
ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు	- 72
సిట్టింగ్ స్క్వాడ్‌లు	- 124

హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రణ

ఈ ఏడాది విద్యార్థుల హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించామని కృష్ణ ఆదిత్య చెప్పారు. పరీక్షా కేంద్రం ఎక్కడుందో, ఇంటి నుంచి అక్కడికి చేరుకోవడానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకోవడానికి వీలవుతుందని అన్నారు. విద్యార్థులు ఒకరోజు ముందే పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. ప్రశ్నాపత్రం, ప్రతి పేజీపైనా యూనిక్ సీరియల్ నెంబర్‌ను ముద్రించామని వివరించారు. ఏ ప్రశ్నాపత్రం ఏ విద్యార్థికి చేరిందో తెలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ)ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంటర్ బోర్డులో హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామనీ, పరీక్షలు, ఒత్తిడి వంటి అంశాలపై విద్యార్థులు (9240205555) ఫోన్ చేసి తెలుసుకోవచ్చని అన్నారు.

పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో వెళ్లేలా ఆర్టీసీ అధికారులతో సంప్రదించామనీ, ప్రత్యేక బస్సులను నడపాలని విజ్ఞప్తి చేశామని వివరించారు. పరీక్ష సమయంలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో ఏఎన్ఎం లేదా ఆశా అవసరమైన మందులతో అందుబాటులో ఉంటారని చెప్పారు.



బీఆర్ఎస్‌తో కేంద్ర మంత్రుల లోపాయికారి ఒప్పందం

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ : మహేశ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఏనాడైనా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి నిధులు తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. కేంద్ర వైఖరి కారణంగానే మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం సహకరించడం లేదని విమర్శించారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ గురించి కూడా రాజకీయాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. ఆదిలాబాద్, భద్రాచలం, నిజామాబాద్ ఎయిర్ పోర్టులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని బీజేపీ కేంద్ర మంత్రులే చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అన్ని విధాల సహకరిస్తున్నా వారే రాజకీయాలు చేస్తున్నారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బీసీని తొలగించి అగ్రవర్ణాల వారికి ఇచ్చినప్పుడు ఎంపీ రఘునందన్ రావు ఎందుకు మౌనంగా ఉన్నారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత పింక్ బుక్‌లో బీఆర్ఎస్ నేతల స్కాంల గురించి రాయాలని సూచించారు. ముస్లీంలు, క్రిస్టియన్ మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ, పెట్రోల్ బంకుల కేటాయింపు, పాఠశాలలు, హాస్టళ్ల యూనిఫాంలు కుట్టు పని మహిళలకే అప్పగింత, ఆడబిడ్డల పేరు మీద 4.50 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కవితకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ఇష్టం లేక కవిత ఉద్యమబాట పట్టారా? అని నిలదీశారు.

అమెరికాకు రుణపడి వున్నాం

జెలెన్‌స్కీ వీడియో సందేశం

కీవ్ : రష్యాతో ఇన్నాళ్ళుగా సాగిస్తున్న యుద్ధంలో తమకు అన్ని విధాలా మద్దతునిచ్చినందుకు అమెరికాకు రుణపడి వున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సోమవారం వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. 'ఆఫ్‌కోర్స్... అమెరికా ప్రాధాన్యతను అర్థం చేసుకున్నాం. ఇన్నాళ్ళుగా మాకు అందిన తోడ్పాటుకు మేం చాలా కృతజ్ఞులై వున్నాం." అని ఆయన అందులో పేర్కొన్నారు. శుక్రవారం వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీసులో ట్రంప్‌తో భేటీ సందర్భంగా ఇరువురు మధ్య అనూహ్యమైన రీతిలో ఘర్షణ జరిగిన నేపథ్యంలో ఈ వీడియో పోస్ట్ వెలువడింది. ఓవల్ ఆఫీసులో తలెత్తిన అసాధారణ పరిస్థితుల నేపథ్యంలో యూరప్ నుండి తాము స్పష్టమైన మద్దతును కోరుకుంటున్నామని జెలెన్‌స్కీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. " నిజమైన శాంతి నెలకొనాలంటే మాకు నిజమైన భద్రతా హామీలు కావాలి. ప్రధాన అంశమైన దీనిపై అందరూ సమైక్యంగానే వున్నారు. మొత్తంగా యూరప్ ఖండమంతా ఒకే వైఖరితో వుంది." అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అమెరికాతో ఖనిజాల ఒప్పందం కుదుర్చుకోవడానికి ఉక్రెయిన్ సిద్ధంగా వుందని జెలెన్‌స్కీ ఆదివారం బ్రిటన్ మీడియాతో చెప్పారు. సంబంధిత పక్షాలు సిద్ధంగా వుంటే ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని చెప్పారు. లండన్‌లో ఆదివారం బ్రిటన్ ప్రధానితో సమావేశానంతరం హడావిడిగా రాత్రి పొద్దుపోయిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ విషయం ప్రకటించారు. ఆదివారం నాటి సదస్సులో యూరప్ మిత్రులందరూ జెలెన్‌స్కీకి మద్దతు ప్రకటించారు. భద్రతపై మరింత ఖర్చు పెట్టేందుకు పలువురు నేతలు అంగీకరించారు.

ఈ ఖనిజ ఒప్పందం కుదిరినట్టైతే ఉక్రెయిన్‌లో యుద్ధానికి స్వస్తి చెప్పే దిశగా ఒక అడుగు ముందుకు పడినట్లవుతుంది. గతంలో ఏదైతే జరిగిందో అది కొనసాగించాలన్నది మా విధానం, ఈ విషయంలో మేం నిర్మాణాత్మకంగానే వున్నామని చెప్పారు. రష్యాతో యుద్ధం విరమింపచేసేందుకు ఒప్పందం కుదరడంలో సాయపడినట్టైతే అమెరికాకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలన్నది ప్రతిపాదన. రష్యాపై సైబర్ దాడులకు విరామం ఇవ్వాల్సిందిగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ ఆదేశించారు. మాస్కోకు వ్యతిరేకంగా అమెరికా కార్యకలాపాలను మొత్తంగా పున: సమీక్షించే ప్రక్రియలో భాగంగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయని భావిస్తున్నారు. ఎంతకాలం ఈ విరామం కొనసాగుతుందనేది స్పష్టం కాలేదు. భద్రతా కారణాల రీత్యా సైబర్ నిఘా ప్రణాళికలపై లేదా కార్యకలాపాలపై వ్యాఖ్యానించేది లేదని రక్షణ శాఖ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. రష్యా ఉక్రెయిన్ మధ్య ఒక నెల రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందానికి ఫ్రాన్స్, బ్రిటన్‌లు ప్రతిపాదించాయని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తెలిపారు. ఫ్రాన్స్ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఈ ఒప్పందంలో భాగంగా వైమానిక, సముద్ర జలాల, ఇంధన సదుపాయాలకు సంబంధించి కాల్పుల విరమణ అమలు జరుగుతుందని కానీ తొలి దశలో భూతల పోరాటాన్ని ఇందులో చేర్చలేమని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే వారాల్లో ఉక్రెయిన్ గడ్డపై యురోపియన్ బలగాలు వుండబోవని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ రెండో దశలో మాత్రమే యురోపియన్ పదాతి బలగాలు ఉక్రెయిన్‌లో మోహరించబడతాయని తెలిపారు.

జలం..జఠిలం..

అనేక చోట్ల వృథాగా భగీరథ ట్యాంకులు

భూగర్భజలాలు పడిపోవడంతో పని చేయని చేతిపంపులు

ఏజెన్సీలో తాగునీటికి జనం తిప్పలు





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జలం సమస్య జఠిలమైంది. వేసవి ప్రారంభంలోనే ఎండలు మండుతుండటంతో భూగర్భ జలాలు అడుగంటాయి. ఏజెన్సీల్లో వర్షాకాలంలో పుష్కలంగా ఉన్న జలం.. వేసవి రాగానే అడుగంటిపోతోంది. నీటి కోసం జనం కోటి తిప్పలు పడాల్సి వస్తోంది. ఫిబ్రవరిలోనే మొదలైన తాగునీటి సమస్య ప్రస్తుతం మరింత జఠిలంగా తయారైంది. ప్రభుత్వం రూ.వందల కోట్లు వెచ్చించి నిర్మించిన మిషన్ భగీరథ పథకం ఇంకా బాలారిష్టాలు దాటడం లేదు. కొండలు, గుట్టల మీది నుంచి ఆయా పల్లెలకు వెళ్లిన పైప్‌లైన్ల నుంచి ట్యాంకులకు నీరు ఎక్కడం లేదు. మరోపక్క మధ్యలోనే అనేక చోట్ల పైప్‌లైన్లు, వాల్వ్‌ల వద్ద లీకేజీలు ఏర్పడటంతో నీరు ట్యాంకుల వరకు చేరడం లేదు. మరికొన్ని చోట్ల నిర్మించిన ట్యాంకులకు కనెక్షన్ కూడా ఇవ్వని పరిస్థితి. ఆయా సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడూ పరిష్కరించాల్సిన అధికారులు నిధుల లేమి కారణం చూపి అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఈ పరిస్థితులపై 'నవతెలంగాణ' క్షేత్రస్థాయి పరిశీలనాత్మక కథనం..

ఆదిలాబాద్ జిల్లాలో వేసవి రాగానే తాగునీటి సమస్య తలెత్తడం సాధారణమైంది. భూగర్భజలాలు లోతుకు పడిపోవడంతో అనేక చోట్ల స్థానిక నీటి వనరులైన చేతిపంపులు పనిచేయడం లేదు. కొన్ని చేతిపంపులకు అధికారులు మరమ్మతులు చేసి చేతులు దులుపుకొంటున్నారనే విమర్శలు న్నాయి. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ గ్రామంలో కొన్ని రోజులుగా భగీరథ నీరు సరఫరా కావడం లేదు. ఊరి చివరన పంట పొలంలో ఉన్న బోరు నుంచి నీరు తెచ్చుకుంటున్నారు. ఇదే మండలంలోని కోయల్ పాండ్రి గ్రామంలో భగీరథ ట్యాంకు వృథాగా ఉంది. ఊరి చివరన బోరు వేయించారు. ప్రజలు అక్కడ్నుంచి పైప్‌ల ద్వారా పాత ట్యాంకులోకి మళ్లించి నీటిని తాగుతున్నారు. ఇలా జిల్లాలోని అనేక చోట్ల తాగునీటికి ఆదివాసీ గిరిజనులు తిప్పలు పడుతున్నారు.

10మీటర్ల లోతులకు జలాలు..

ఆదిలాబాద్ జిల్లా అంటేనే కొండలు, గుట్టలు అధికంగా ఉంటాయి. వర్షాకాలంలో అధిక వర్షాలు ఇక్కడే నమోదవుతున్నా వేసవి వచ్చే సరికి అవి భూగర్భంలో కూడా కనిపించకుండా పోతున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఏడు మీటర్ల లోతులో ఉన్న భూగర్భజలాలు ఫిబ్రవరిలో 8.54మీటర్లకు పడిపోయాయి. మార్చికి వచ్చే సరికి 10మీటర్లకు పడిపోయాయని భూగర్భజల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఫలితంగా చేతి పంపులు కూడా పనిచేయకుండా పోతున్నాయి. కొన్ని చేతిపంపులు గంటపాటు కొడితే బిందెడు నీళ్లు రాగా, మరికొన్ని అసలే పనిచేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. అధికారులు అక్కడక్కడ కొన్నింటికి మరమ్మతులు చేయించి వదిలేశారు. ఇచ్చోడ మండలం బాబ్జీపేట్ గ్రామాలు, ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్, గౌరాపూర్, తేజాపూర్ తదితర పల్లెలతోపాటు ఉట్నూర్, గాదిగూడ, నార్నూర్ తదితర మండలాల్లోని మారుమూల ప్రాంతాల్లోని కొన్ని పల్లెల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రతి ఏటా తాగునీటి సమస్య తీవ్రమవుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి నిధులు కేటాయించి శాశ్వత ప్రతిపాదికన బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

చాలా ఇబ్బందులు పడుతున్నాం



మా ఊరిలో మిషన్ భగీరథ ట్యాంకు పనిచేయడం లేదు. కొన్ని రోజుల నుంచి నీళ్లు రావడం లేదు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. ఊరి చివరన పంట పొలంలోని బోరు నుంచి తెచ్చుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

- అంజలి, దస్నాపూర్, ఇంద్రవెల్లి మండలం

సమస్యలు పరిష్కరిస్తున్నాం
చంద్రమోహన్, భగీరథ ఈఈ, ఆదిలాబాద్



జిల్లాలో మిషన్ భగీరథ నీరు చాలా చోట్ల సరఫరా అవుతోంది. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తున్నాం. ఇంకా ఎక్కడైనా ఉంటే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. చేతిపంపుల మరమ్మతులు ఆయా పంచాయతీలే చేయించాల్సి ఉంటుంది.

మహిళా సాధికారతే లక్ష్యంగా సర్కార్ అడుగులు



డ్వాక్రా సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా

50 లక్షల కుటుంబాలకు రాయితీ సిలిండర్లు

17 రకాల వ్యాపారాల్లో రూ.22 కోట్ల విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా సర్కార్ అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను వారి కోసం ప్రవేశ పెట్టింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న తలంపుతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలను అమలు పరుస్తోంది. గతంలో మహిళా సంఘాలంటే స్వయం ఉపాధి మాత్రమే, కానీ నేడు పది మందికి ఉపాధి కల్పిస్తూ మన్ననలు అందుకుంటున్నాయి. సంపద సృష్టిలో అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళల భాగస్వామ్యం జీడీపీలో 40 శాతానికి మించి ఉండగా, మన దేశంలో వారి వాటా 18 శాతంలోపే ఉంది. అందుకే సంపద సృష్టిలో భాగస్వామ్యం పెంపొందించడం ద్వారా వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

మహిళలు సాధించిన ప్రగతే, ఆ సమాజ ప్రగతికి కొలమానమని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విశ్వసించే వారు. ఆయన ఆలోచనలను ఆచరిస్తూ మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశలో ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు పరుస్తోంది. అధికారం చేపట్టినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. దీంతో ఆదా అయ్యే మొత్తాన్ని ఇతర అవసరాలకు ఖర్చు చేసుకునే వెసులుబాటు కలిగింది. నిరుపేద, మధ్య తరగతి గృహిణుల వంటింటి భారాన్ని తగ్గించేందుకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్‌ను అందిస్తోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 50 లక్షల కుటుంబాలకు రాయితీ సిలిండర్లు అందుతున్నాయి. మహిళా శక్తి కార్యక్రమం కింద 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. ఐదేండ్లలో రూ.లక్ష కోట్లతో లక్షలాది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమం దేశ చరిత్రలో మొదటిదని భావిస్తున్నారు. రూ.3కోట్ల వ్యయంతో మహిళా సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు 17 రకాల వ్యాపారాల్లో రూ.22 వేల కోట్ల రుణాలు విడుదల చేయనుంది. మహిళా సంఘ సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా, రూ.9 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బజార్, ఉచిత డ్రైవింగ్ శిక్షణ, అంగన్వాడీల్లో 14 వేల టీచర్లు, హెల్పర్ల నియామకం, ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు. తదితర అనేక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో మహిళలు తమ కాళ్లమీద తామే నిలబడేలా వారిని ప్రోత్సహిస్తున్నట్టు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

ఏసీబీకి చిక్కిన సబ్‌రిజిస్ట్రార్

రూ.10వేలు లంచం తీసుకుంటుండగా

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఓపెన్ ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం రూ.10 వేలు లంచం తీసుకుంటూ నిజామాబాద్ సబ్‌రిజిస్ట్రార్-2 రామారాజు ఏసీబీకి చిక్కిన ఘటన జిల్లా కేంద్రంలోని కవిత కాంప్లెక్స్‌లో గల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సోమవారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుని పేరు మీద ఓపెన్ ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసినందుకు సబ్ రిజిస్ట్రార్-2 రూ.10 వేలు డిమాండ్ చేశారు. ఆ డబ్బులను కార్యాలయ స్వీపర్ రంగసింగ్ వెంకట్‌రావుకు అందజేయాలని ఆదేశించాడు. దాంతో ఫిర్యాదుదారు రూ.10 వేలు స్వీపర్‌కు అందజేయగా.. ఆయన నుంచి సబ్‌రిజిస్ట్రార్-2 డబ్బులను తీసుకున్నాడు. రసాయన పరీక్షలో సబ్‌రిజిస్ట్రార్-2 రెండు చేతులపై, షర్ట్ ఎడమ చేతి జేబులోపలి ఫ్లాప్‌పై సానుకూల ఫలితం వచ్చినట్టు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచినట్టు తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్-2తో పాటు స్వీపర్‌ను అరెస్టు చేసి హైదరాబాద్ నాంపల్లిలోని స్పెషల్ అండ్ ఏసీబీ కేసుల కోసం అదనపు ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు ముందు హాజరు పరుస్తున్నట్టు తెలిపారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టనున్నట్టు తెలిపారు. కాగా నిజామాబాద్‌లోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌లకు, డాక్యుమెంట్ రైటర్లకు గత కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్‌లు సకాలంలో చేయడం లేదని, డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులకు సబ్‌రిజిస్ట్రార్-2 రామరాజు రూ.10 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం చర్చనీయాంశమైంది.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లో ఒకటివ్వాలి

తర్వాత మరో ఎమ్మెల్సీ ఇవ్వాలి : కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికలకు ముందు పొత్తులో కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా తమ పార్టీ ఒక ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీలను ఇస్తామని హామీ ఇచ్చిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో సీపీఐ నాయకులు చాడ వెంకటరెడ్డి తదితరులతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆయన సమావేశమయ్యారు. పొత్తులో భాగంగా అనుకున్న మేరకు ఒక ఎమ్మెల్సీని ప్రస్తుత ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లో ఇవ్వాలనీ, మరో ఎమ్మెల్సీని తర్వాత ఇవ్వాలని వారు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే విషయంపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలువనున్నట్టు చెప్పారు. తమ పార్టీ బలంగా ఉన్న చోట పోటీ చేస్తామని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇచ్చామని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపేస్తున్నారనీ, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని కూనంనేని కోరారు.

అడుక్కుతిని బతుకుతున్నా..

- కొడుకులు, కోడళ్లు ఎవరూ పట్టించుకోవడం లేదు
- ఓ వృద్ధురాలి ఆవేదన
- ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు..
- అడ్డుకున్న బంధువులు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

'నాకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అడుక్కుతిని బతుకుతున్నా..' అంటూ ఓ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. వారిపై ఫిర్యాదు చేసేందుకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు నిజామాబాద్ కలెక్టరేట్‌కు వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న వృద్ధురాలి బంధువులు కలెక్టరేట్‌కు వెళ్లనీయకుండా అడ్డుకుని సముదాయించి అక్కడినుంచి నిర్మల్‌కు తీసుకెళ్లారు. బాధితురాలి వివరాల ప్రకారం.. నవీపేట్ మండలం కోస్లి ఫకీరాబాద్ గ్రామానికి చెందిన గుడ్డి ముత్తెమ్మ(65)కు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. పెండ్లిండ్లు చేసుకుని ఎవరికి వారు హాయిగా ఉన్నారు. నాలుగేండ్లుగా ముత్తెమ్మను పట్టించుకోవట్లేదు. ఐదుగురు పిల్లలున్నా.. ఏ ఒక్కరూ అండగా నిలవలేదు. కష్టపడి కట్టుకున్న ఇంట్లోకి తననే రానివ్వడం లేదు. కనీసం కడుపునిండా తిండి పెట్టడం లేదు. తనకున్న 2 ఎకరాల పొలాన్ని కూడా కొడుకులు ఆమె సంతకం లేకుండానే వారి పేరున పట్టాలు చేయించుకున్నారు. అడుక్కొని తింటూ బతుకుతున్నా అంటూ.. పోలీసులకు మూడుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. దాంతో సోమవారం నేరుగా ముత్తెమ్మ కలెక్టర్‌ను కలిసి గోడును వెల్లబోసుకుందామని వచ్చింది. ఆ సమయంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్తుందన్న సమాచారం తెలుసుకున్న కొడుకులు ముత్తెమ్మ కలెక్టర్‌ను కలవకుండా అడ్డుకునేందుకు యత్నించారు. నిర్మల్ పట్టణంలో ఉంటున్న బంధువుల ద్వారా ఆమెను కలెక్టరేట్ గేటు దగ్గరే ఆపేశారు. ముత్తెమ్మతో మాట్లాడి సముదాయించి అక్కడి నుంచి నిర్మల్‌కు తీసుకెళ్లారు.

టెన్త్ క్లాస్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

నువ్వు డాక్టర్ అవుతావా..? మెడికల్ షాప్ పెట్టుకోమంటూ తోటి విద్యార్థుల ఎదుట అవమానకరంగా మాట్లాడిన వైస్ ప్రిన్సిపాల్

అవమానం భరించలేక ఫస్ట్ ఫ్లోర్ నుంచి కిందకి దూకిన విద్యార్థిని

ఎడమ కాలు వేళ్లు విరగడంతో ఆస్పత్రిలో చికిత్స

ఆలస్యంగా వెలుగులోకి

స్కూల్ ఎదుట విద్యార్థిని తల్లిదండ్రుల నిరసన

విద్యార్థి సంఘాల నాయకుల మద్దతు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

నీది బ్యాడ్ క్యారెక్టర్ అంటూ నింద వేస్తూ హాస్టల్‌లోని తన తోటి విద్యార్థుల ఎదుట విద్యాబుద్ధులు చెప్పాల్సిన టీచర్లే అవమానించడంతో ఆ అవమానం భరించలేక ఓ విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ మొదటి అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన ముక్కగల్ల తబితా (15) జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్తగడి హాస్టల్‌లో 10వ తరగతి చదువుతోంది. ఈ అమ్మాయిది బ్యాడ్ క్యారెక్టర్ అంటూ టీచర్లు తన తోటి విద్యార్థుల ఎదుట అవమానించారని, ముఖ్యంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఘోరంగా అవమానించారని విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఫిబ్రవరి 24న జరిగింది. ఈ సందర్భంగా బాధితురాలు మీడియాతో మాట్లాడుతూ.. తాను ఏ తప్పు చేయకపోయినా వైస్ ప్రిన్సిపాల్ తనని బ్యాడ్ అంటూ అవమానిస్తోందని కన్నీళ్లు పెట్టుకుంది. ఈ మధ్య జరిగిన ఫేర్వెల్ కార్యక్రమంలో పదోతరగతి తర్వాత ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూప్ తీసుకుని పెద్దయ్యాక వెటర్నరీ డాక్టర్ అవ్వాలని అనుకున్నానని చెప్పగా, అందుకు స్రవంతి టీచర్ 'నీ మొహానికి డాక్టర్ అవుతావా.. ఏదో మెడికల్ షాప్ పెట్టుకుని బతుకు' అని చిన్నతనంగా మాట్లాడి అందరి ముందు అవమానించినట్టు తెలిపింది. ఈ కారణంగానే జీవితంపై విరక్తి కలిగి హాస్టల్ బిల్డింగ్ మొదటి అంతస్తు పైనుంచి దూకినట్టు వాపోయింది. దూకిన వెంటనే ఎడమ కాలు వేళ్లకు ఫ్యాక్చర్ అయింది. దాంతో ఆమెను స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్ళగా, పోలీస్ కేసు అవుతుందని మెట్ల పైనుంచి జారి పడిందంటూ చెప్పాలని చెప్పి టీచర్లే చికిత్స చేయించారు. ఆ తర్వాత తల్లిదండ్రులకు అప్పగించినట్టు తెలుస్తోంది. అయితే సంగారెడ్డిలోని ప్రయివేటు ఆస్పత్రిలో తమ కూతురికి చికిత్స చేయించామని, పేద కుటుంబమైన తమకు రూ.లక్షకు పైనే ఖర్చు అయ్యిందని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు. కలెక్టర్ స్పందించి తమ కూతురు ఆత్మహత్యాయత్నానికి కారణమైన టీచర్ స్రవంతిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని హాస్టల్ ఎదుట ధర్నాకు దిగారు. వీరికి ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు బాధ్యులపై ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఇదిలాఉంటే విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై కళాశాల ప్రిన్సిపాల్ తనకు ఎలాంటి సమాచారం లేదని, కేవలం అమ్మాయి కాలుజారి కింద పడిందని మాత్రమే తనకు చెప్పారని చెప్పడం గమనార్హం.



వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా పాఠశాల

జిల్లాలో అనేక రెసిడెన్షియల్ హాస్టళ్లు, కేజీబీవీ, ఎస్ఎల్బీ హాస్టల్స్, ఇతర ప్రభుత్వ హాస్టల్స్ ఉన్నప్పటికీ జిల్లా కేంద్రంలోని ఓ రెసిడెన్షియల్ గర్ల్స్ హాస్టల్ మాత్రం వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. గతంలో ఓ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా ఆ అమ్మాయి తల్లిదండ్రులు హాస్టల్ ఎదుట ధర్నాకు దిగారు. ఆ తర్వాత ఇదే హాస్టల్‌లో పరిశుభ్రత సరిగ్గా లేని కారణంగా హాస్టల్‌లోని విద్యార్థులు జాండిస్ బారిన పడ్డారు. అయినా ఈ హాస్టల్‌పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేదు. ఇప్పుడు పదోతరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సదరు హాస్టల్‌పై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి తప్పు చేసిన వారిని వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

నైటింగేల్ బాధిత నర్సులను ఆదుకోండి

సీఎస్‌కు డాక్టర్ లుబ్నా సార్వత్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ కార్యదర్శి కార్యాలయంలో చేస్తున్న జాప్యంతో నర్సింగ్ విద్యార్థుల ప్రాథమిక హక్కులు హరించి వేయబడుతున్నాయని కాంగ్రెస్ సభ్యురాలు డాక్టర్ లుబ్నా సార్వత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి లేఖ రాశారు. నైటింగేల్ నర్సింగ్ స్కూల్ నుంచి మోసపోయిన 53 మంది పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ నర్సింగ్ విద్యార్థులను ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలకు మార్చలేదని తెలిపారు. దీంతో ఆ విద్యార్థుల కెరీర్, విద్య, జీవితం, ఆశలు తదితర హక్కులు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థుల కోసం వెంటనే తరగతులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఏ కాలేజీలో రిపోర్టు చేయాలనే విషయంపై ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి కమ్యూనికేషన్ లేదని చెప్పారు.

ఇదే విషయంపై ఆమె ఫిబ్రవరి 22న వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూకు లేఖ రాశారు. విద్యార్థులు మోసపోవడంలో ఆ శాఖ జోక్యం నేరుగా ఉందని ఆరోపించారు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ జాబితాలో పదేండ్ల నుంచి నైటింగేల్ నర్సింగ్ స్కూల్ పేరు లేదనీ, అదే తెలంగాణ నర్సెస్ అండ్ మిడ్ వైవ్స్ కౌన్సిల్ జాబితాలో ఉందని తెలిపారు. గత ఎనిమిదేండ్ల నుంచి రిజిస్టర్ కాకుండా పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థినీల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ స్కాంలో చాలా మంది హస్తం ఉందని చెప్పారు. అంతకు ముందు ఫిబ్రవరి 12న విద్యార్థినీల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇప్పించాలని ఆమె సీఎస్‌కు లేఖ రాశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
మంగళవారం మార్చి 04, 2025 www.navatelangana.com

ప్రభుత్వ పార్కు స్థలాలను కాపాడాలని వినతి



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ పరిధిలో ఉన్న శ్రీశ్రీ హెూమ్స్ కాలనీలో వెంచర్‌లో ఉన్న పార్క్, స్విమ్మింగ్ పూల్, సంప్ హౌస్ స్థలాలను బిల్డర్ భూకబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతికి సోమవారం వినతి పత్రం అందజేశామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో నేరుగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చి శ్రీశ్రీ హెూమ్స్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలి

● కార్పొరేటర్ చింతల్ అరుణాసురేంద్రనాథ్ యాదవ్



నవతెలంగాణ-నాగోల్

కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులు చిన్నప్పటి నుండే లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి పాఠశాలకు ఈ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అన్న సురేందర్ నాథ్ యాదవ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం అరుణోదయ నగర్ కాలనీలోని హరిహర స్కూల్‌లో సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫేర్‌లో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మీకు మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోని రావాలని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు అధిరోహించాల న్నారు. ఈ కార్యక్రమంలో హరిహర స్కూల్ డైరెక్టర్ రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు

హామీలను నెరవేర్చని అసమర్థ సీఎం రేవంత్‌రెడ్డి

● కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




నవతెలంగాణ-బడంగ్‌పేట్

గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైనట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 15మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందని తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కులను సకాలంలో అందజేస్తే అప్పుల బాధ తల్లిదండ్రులకు ఎంతో కొంత విముక్తి అవుతుందని అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ తులం బంగారం కూడా అందరికీ అందజేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 14 నెలలు గడిచిన ప్రభుత్వ పనితీరు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఇకనైనా ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించాలని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల తహశీల్దార్ ఇందిర దేవి, డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్‌రెడ్డి, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి,మాజీ కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్,ఏనుగు రాంరెడ్డి, నాయకులు సంరెడ్డి వెంకట్ రెడ్డి, బీమిడి జంగారెడ్డి, జెనిగ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సెల్ అధ్యక్షులు కె.జంగయ్య, అను బంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాళ్ల తదితరులు పాల్గొన్నారు.

పాత లే ఔట్లలో కబ్జాల జోరు

● హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాత లే ఔట్లను చెరిపేసి తమ ప్లాట్లతో పాటు, ప్రజావసరాలకు ఉద్దేశించిన పార్కులు, రహదారులను కబ్జాచేసేస్తున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. 1980–1990 సంవత్సరాల కాలంలో వేసిన లే ఔట్లు మాయం చేసి, భూమినంతా తమ ఆధీనంలోకి తీసుకున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన హైడ్రా ప్రజావాణిలో మొత్తం 49 ఫిర్యాదులందాయి. ఇందులో ఎక్కువగా నగర శివార్లలోని లే ఔట్లకు సంబంధించినవి ఉన్నాయి. భూములకు ధరలు పెరగడంతో, గతంలో తమకు అమ్మినవారే కొన్ని చోట్ల కబ్జాలు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. పంచాయతీ లే ఔట్లను వ్యవసాయ భూములుగా మార్చేసి, సాగు చేసుకుంటున్నారని హైడ్రా దృష్టికి తీసుకొచ్చారు.

1980లో చాణక్యపురి లేఔట్.. 30 ఎకరాల కబ్జా

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామంలో 1980 దశకంలో 2684 ప్లాట్లతో చాణక్యపురి లేఔట్ వేయగా 2024 వచ్చేసరికి అందులో 30 ఎకరాల మేర కబ్జాకు గురైందని పలువురు ఫిర్యాదు చేశారు. ఆ లే ఔట్‌లోని పార్కులు, రహదారులు కూడా కబ్జాకు గురయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 58, 59లో ఉన్న ఎన్ఎంఆర్ – దివ్యానగర్ లే ఔట్‌లో తాము ప్లాట్లు కొనగా ఇప్పుడవి కనిపించడంలేదని పలువురు ప్లాట్ల యజమానులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇలా 66 ప్లాట్లు గల్లంతయ్యాయని, ఇప్పుడక్కడ వ్యవసాయం చేస్తున్నారని వాపోయారు. ఇందులో పార్కులు, రహదారులు కూడా ఉన్నాయని, ఈ లే ఔట్‌ను కాపాడాలని పలువురు కోరారు.

టీఎన్‌జీవో కాలనీలో.. ప్రయివేట్ వ్యక్తులకు ధారాదత్తం

గచ్చిబౌలిలోని గోపన్నపల్లిలోని టీఎన్‌జీవో కాలనీలో ఉద్యోగులకు కేటాయించిన భూములను కొంతమంది టీఎన్‌జీవో ప్రతినిధులుగా పేర్కొని 8 ఎకరాలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని టీఎన్‌జీవో కాలనీ సంక్షేమ సంఘం (గచ్చిబౌలి) ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇదిలావుండగా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా చెంగిచర్ల గ్రామంలోని సర్వే నంబరు 7, 10లో వేసిన శ్రీపురం కాలనీలో పార్కులు, రహదారులు కబ్జాకు గురయ్యాయని.. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు.

సమగ్ర విచారణకు ఆదేశం

ఫిర్యాదుదారుల సమక్షంలోనే హైడ్రా కమిషనర్ స్వయంగా గూగుల్ మ్యాప్‌లు, సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులను పరిశీలించారు. సమగ్ర విచారణకు అధికారులను ఆదేశించడంతో ఫిర్యాదుదారులు ఊపిరి పీల్చుకున్నారు. అక్కడికక్కడే అధికారులకు ఫిర్యాదులను అందజేసి, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడుతామని కమిషనర్ హామీ ఇవ్వడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం



నవతెలంగాణ-హయత్‌నగర్

దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం నూతన కమ్యూనిటీహాల్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దానిలో భాగంగా డ్రయినేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉందని నూతన డ్రయినేజీ పనులు మంజూరు చేయాలని, కొంతమేర అలాగే రోడ్డు వెడల్పు చేయాలని, నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పకుండా దశలవారీగా అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా డ్రైన్స్ నిర్మాణం చేపట్టి అనంతరం రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కాలనీ నందు ఉన్న పార్క్ కూడా అతిత్వరలో అందుబాటులోకి తీసుకొనిరావడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మన్సూరా బాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలపై రెవెన్యూ అధికారుల వైఖరి స్పష్టం చేయాలి



నవతెలంగాణ-హయత్‌నగర్

పేదలు కొనుగోలు చేసిన ప్లాట్లను వారికే అప్పగించాలని సీపీఐ డిమాండ్ చేస్తుందని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహరించే అధికారులు అందిరిపట్ల ఒకేవిధానంతో పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారి సూచించారు. పేదలకు, పెద్దలకు వేరువేరుగా రెవెన్యూ నిబంధనలు లేవని అధికారులకు సున్నితంగా హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల పరిధిలోని ముదిరాజ్ కాలనీలోని ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ భూములను సీపీఐ ఎల్బీనగర్ కన్వీనర్ సామిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారిలు కలిసి సోమవారం పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ హయత్‌నగర్ ఆన్మగల్ రెవెన్యూ పరిధిలోని 255 సర్వే నెంబర్‌లో 75 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకునేందుకు పేదలకు అసైన్డ్ చేసిందన్నారు. ఈ అసైన్డ్ భూమిని రైతులు ఆర్థిక అవసరాల కోసం పేద, మధ్య తరగతి కుటుంబాలకు 40 గజాల నుంచి 70 గజాల వరకు విక్రయాలు జరిపినట్లు తెలిపారు. హెచ్ఎండీఏకి అప్పగించిన భూమిని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటికైన కాయకష్టం చేసి కొనుగోలు చేసిన పేదలకు ప్లాట్లు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారుల వ్యవహారంలో తీరు మారకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. 255 సర్వే నెంబర్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో వివరించాలని కోరారు. పేదల పక్షపాతిగానే భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సీపీఐ పార్టీ పనిచేస్తుందన్నారు.సాధారణ ప్రజలపై అధికారులు ప్రతాపం చూపించడం సరియైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతారాజు నర్సింహ్మా, హయత్‌నగర్ డివిజన్ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్ హయత్‌నగర్ మండల కార్యదర్శి శ్రీదేవి సహాయ కార్యదర్శులు శోభన్, అరుణ్, నియోజకవర్గ కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులున్నారు.

మామిడి సీజన్‌లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తాం

మామిడి సీజన్ సన్నాహక సమావేశంలో చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ప్రస్తుతం మామిడి సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా బాటసింగారం పండ్ల మార్కెట్‌లో మామిడి దిగుమతులపై సోమవారం మార్కెట్ ప్రాంగణంలోని కార్యాలయం ఆవరణలో మార్కెట్ కమిటీ పాలకవర్గం, మామిడి వ్యాపారస్తులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి చైర్మెన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అధ్యక్షత సన్నాహక సమావేశం నిర్వహించారు. మామిడి వ్యాపారులు సీజన్‌లో ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సలహాలను, సలహాలు తెలియపరిచారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు, ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్‌లో జరుగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం కూడా మామిడి దిగుమతి /ఎగుమతి దృష్ట్యా రైతులకు, వ్యాపారస్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు వ్యాపారం సమృద్ధిగా జరుగుటకు రైతులు, వ్యాపారస్తులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటామన్నారు. రైతులకు కనీస వసతు లు సౌకర్యాల సమస్యలు తలెత్తకుండా విశ్రాంతి, వైద్య సేవలు అందిస్తూ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఇంతకు ముందు ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపడతామన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం సమిష్టి కృషితో మార్కెట్ అభివృద్ధి వేగవంతం చేస్తామన్నారు. అలాగే మార్కెట్ ప్రాంగణంలో అధిక కమీషన్లు వసూలు చేసి వినియోగదారులకు ఇబ్బంది గురిచేసే వారి మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు, వ్యాపారులందరు మార్కెట్ కమిటీ సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ ఎస్ హెచ్ ఓ. అంజి రెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, బాస్కర చారి, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజయ్య, లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చెందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం లు, అధికారులు, పలువురు వ్యాపారులు, తదితరులున్నారు.


లిటిల్ ఏంజెల్ స్కూల్‌లో సెల్ఫ్ గవర్నమెంట్



నవతెలంగాణ-సిటీబ్యూరో

లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్‌లో సెల్ఫ్ గవర్నమెంట్ స్పోర్ట్స్ మేట్స్ నిర్వహించినట్టు స్కూల్ డైరెక్టర్లు నరేందర్ రెడ్డి డాక్టర్ సౌమ్య డాక్టర్ స్నేహ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం చాలా ముఖ్యమని దీని ద్వారా విద్యార్థులు ఉన్నత స్థానాల్లో చేరుకుంటారన్నారు. సెల్ఫ్ గవర్నమెంట్ స్పోర్ట్స్ మీట్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ శ్రీనివాస్, హయత్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపినందుకు జైలు శిక్ష



నవతెలంగాణ-హయత్‌నగర్

మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు నాలుగో సారి పట్టుబడిన వ్యక్తికి ఎల్‌బి నగర్ కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించిన ఘటన ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి కాలనీకి చెందిన జగదీష్ ఇతను మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు నాలుగో సారి పట్టుబడడంతో ఎల్బీనగర్ 6వ మెట్రోపాలిటన్ న్యాయస్థానం రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. ఐదుగురికి ట్రాఫిక్ డ్యూటీ, ఇద్దరికీ రెండు రోజులు చొప్పున జైలు శిక్ష మిగతా వారికి ఆరు లక్షల, 37వేల ఎనిమిది వందల జరిమానా విధించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నలుగురు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోద్దని, ప్రమాదాలకి గురి కావడం వల్ల కుటుంబానికి శిక్ష వేసిన వాళ్లు అవుతారని ఆయన హెచ్చరించారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హయత్‌నగర్



యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయన నివాసంలో కార్యకర్తల నడుమ జన్మదిన వేడు కలు జరుపుకున్నారు. కొందరు కార్యకర్తలు స్వచ్ఛందంగా తలసేమియా బాధితులకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలతో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లు తెలిపారు.

స్వయం ఉపాధికి తోడ్పడ్తా



నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

యువత ముందుకు వచ్చి స్వయం ఉపాధి అవకాశాలు చేపడితే సహకారాన్ని అందిస్తానని ప్రజా సేవకులు యువజన కాంగ్రెస్ నేత చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్‌కెపురం డివిజన్ అల్కాపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య ఫ్యాషన్ సెంటర్‌ను సోమవారం ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నో స్వయం ఉపాధి అవకాశాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఫ్యాషన్ సెంటర్ అధినేత రామ్ సైనీ, కెబి శ్రీనివాస్, శర్మ శ్రవణ్, డిల్లీ శీను, సంతోష్, నగేష్, కోటేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-కొత్తపేట

కొత్తపేట చెందిన భరతనగర్‌లో రోడ్ నెంబర్ 6,7లో విపరీతమైన డ్రయినేజీ సమస్య ఉందని కొత్త పైపులైన్‌లు వేసి సహకరించాలని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి బీఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలుగా రోడ్ నెంబర్ 2,4,1లలో డ్రయినేజీ పైప్‌లైన్ తవ్వి రోడ్లన్నీ అలాగే వదిలేశారని రోడ్లు గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే రోడ్లు వేయించాలన్నారు. కాలనీలోని కమ్యూనిటీ హాల్ లేక ఉన్న కమ్యూనిటీ హాల్ బస్తీ దేవకానగా వినియోగించుకుంటున్నారని కమ్యూనిటీహాల్ కట్టించి సహకరించాలని కాలనీకి చెందిన లింగాల రాహుల్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, తిరుపతి, చిరంజీవి, పరశురాం, ప్రవీణ్ వినతి పత్రం సమర్పించి కోరారు.

పోక్సో కేసులో నిందితుడికి మూడేండ్ల జైలు శిక్ష..

● బాధితురాలికి లక్ష పరిహారం



నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రేమ పేరుతో మైనర్ బాలిక ను పలుమార్లు వ్యక్తిగత ఫోటోలు పంపించి వేధిస్తూ అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధించినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత తెలిపారు. సరూర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న యాస సుమంత్ రెడ్డి(23). నల్లగొండ జిల్లా, తిప్పర్తి మండలం, కోరివేణి గూడెం గ్రామం. ఇతనిపై 2020లో పోక్సో కేసులో పూర్తి ఆధారాలు పరిశీలించిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ సోమవారం నిందితుడిని దోషిగా నిర్ధారించి, మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 5వేల జరిమాన విధించారు. బాధితురాలికి రూ.లక్ష నష్టపరిహారం అందజేయాలని ఆదేశించారు.



నవతెలంగాణ, బడంగ్‌పేట్

మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో నాదర్‌గుల్ గ్రామ పరిధిలో ఉన్న కమ్మ గూడకు చెందిన ఆంథోని రాజ్‌కు సీఎం సహాయనిధి పథకం రూ.54వేల చెక్కును సోమవారం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య, నాయకులు నరేష్ చారి, సుభాష్ రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు.

వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అత్తాపూర్‌లోని ఉప్పర్‌పల్లిలో వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ, అత్యాధునిక బ్యాడ్మింటన్ శిక్షణా సౌకర్యాలతో సోమవారం ప్రారంభించారు. అకాడమీ ప్రపంచ స్థాయి కోచింగ్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ఔత్సాహిక బ్యాడ్మింటన్ ఆటగాళ్లకు సానుకూలమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ప్రఖ్యాత బ్యాడ్మింటన్ ఆటగాళ్ళు, కోచ్‌లు, క్రీడా ఔత్సాహికులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్రా సంగీత, అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటేష్, రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ మొంద్రా కొమురయ్య, అత్తాపూర్ డీఎస్ఈ ప్రిన్సిపాల్ అగస్టిన్ థామస్, బిగ్ఎఫ్ఎం ఆర్జె క్రిష్, వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్స్ శిరీష పాములా, సరణ్దీప్, బీసీ మంజులా, సత్యవాణి, స్వాతి, కిరణ్ పటేల్, మధురి, మొహమ్మద్ నయీమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ భవిష్యత్ ఛాంపియన్లను రూపొందించడంలో నిర్మాణాత్మక పాత్ర పోషించనుందన్నారు. ఈ సందర్భంగా వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అధినేత శిరీష మాట్లాడుతూ వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీని దూరదృష్టితో భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తమ లక్ష్యం యువ అథ్లెట్లకు వృత్తిపరమైన శిక్షణ, అగ్రశ్రేణి సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ.. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించేల తీర్చిదిద్దడమని తెలిపారు. తాము ప్రతిభను పెంపొందించడానికి అన్ని స్థాయిల్లో క్రీడను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. కాగా ప్రపంచ స్థాయి సౌకర్యాలు, నిపుణుల కోచింగ్ వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అంతర్జాతీయ-ప్రామాణిక కోర్టులు, అధునాతన ఫిట్‌నెస్, ఫిజియోథెరపీ కేంద్రాలు, ఆధునిక శిక్షణా పరికరాలను కలిగి ఉంది. అధిక-నాణ్యత శిక్షణను నిర్ధారించడానికి అకాడమీ అనుభవజ్ఞులైన కోచ్‌లు, మాజీ ప్రొఫెషనల్ ప్లేయర్‌లతో భాగస్వామ్యం కలిగి ఉంది.

నా జీవితం ప్రజా సేవకే అంకితం

● మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నా జీవితం ప్రజా సేవకు అంకితం చేయటం జరుగుతుందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 19వ డివిజన్ సాయి నగర్ ఫేస్ 2 కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డిని కాలనీ వాసులు ఆత్మీయ సమ్మేళనం, అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్కీశెట్టి మనోహర్, గిరి ముదిరాజ్, భాను, కాలని కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రంగం సిద్ధం



నవతెలంగాణ-ఎల్‌బినగర్

జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ పరిధిలో మంగళవారం ఎల్ఆర్ఎస్ అవగాహన సదస్సును గడ్డి అన్నారంలోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించడానికి అధికారులు సిద్ధమైన్నారు. అందులో భాగంగా ఎల్ఆర్ఎస్ లబ్ధిదారులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించి వెంటనే దరఖాస్తులను పూర్తి చేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జీఓ నెంబర్ 28 పేరుతో ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. గతంలో చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించడానికి మార్గం ఏర్పడింది. మార్చి 31 వరకు దరఖాస్తులను పరిష్కరించుకోవాలని అధికారులు తెలిపారు. దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ నెంబర్‌కు ఫీజు వివరాలు ఇస్తామని అధికారులు తెలిపారు. ఫీజు ముందు 10శాతం వసూలు చేసి మిగతా 90శాతం ఫీజు దరఖాస్తులను పరిశీలన చేసిన తర్వాత తీసుకోవాలని నర్సిరెడ్డి కోరారు. పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. అన్ని అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని దరఖాస్తులను పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులు తమకు ఉన్న సమస్యను అడిగి తెలుసుకొని పరిష్కరించుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, సిటీ ప్లానర్ శ్రీనివాస్‌యాదవ్, రంజిత్ కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సామ్ సాంగ్, ప్రతాప్, ముంతాజ్ బేగం పాల్గొన్నారు.



ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మికులకు సెలవు ఇవ్వాలని జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ సిటీ సెంట్రల్ కార్యదర్శి సి.మల్లేష్ అధ్వర్యంలో మెహిదీపట్నంలో ధర్నా నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ కార్మికులు నవతెలంగాణ-మెహిదీపట్నం

క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

● హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వైష్ణవ బండారు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండారు వైష్ణవ 28వ జన్మదినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్ రోటరీ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఉచిత హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై మాట్లాడుతూ బండారు వైష్ణవ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మెరుగైన ఆరోగ్యానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా నాయకురాలు విజయలక్ష్మి, సికింద్రా బాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, కార్పొరేటర్లు పావని వినయ్ కుమార్, సుప్రియ నవీన్ గౌడ్, రచన శ్రీ, తదితరులు పాల్గొన్నారు.



ఎందుకు పరిష్కారం కాలేదో అర్జీదారులకు చెప్పాలి

● జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి
● జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 193 అర్జీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చిన విన్నపాలకు ప్రాధాన్య తనిచ్చి సమస్యలసత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు ఆదేశించారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి కమిషనర్ నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరి చేలా ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమస్య పరిష్కారం అయితే అర్జీదారునికి తెలియజేయాలని తెలిపారు. ఒకే సమస్యపై అర్జీదారులు పదే పదే ప్రజావాణికి తిరగకుండా త్వరితగతిన పరిష్కరించాలని, సమస్య పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలు తెలియజేయాలన్నారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదని ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 107 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 62, ట్యాక్స్ విభాగానికి 11, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలకు 7 చొప్పున, ఫైనా న్స్ విభాగానికి 4, యూసీడీ, ల్యాండ్ అక్విజిషన్ విభాగాలకు రెండు చొప్పున, యూబీడీ అడ్మినిస్ట్రేషన్, హెల్త్, ఎలక్ట్రికల్, అడ్వర్టైజ్ మెంట్ విభాగా లకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదులు అందాయి. ఆరు జోన్లలో మొత్తం 86 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సుభద్రదేవి, యాదగిరి రావు, సీసీపీ శ్రీనివాస్, అడిషనల్ సీసీపీలు గంగాధర్, ప్రదీప్, వెంకన్న, జోనల్ సీపీలు, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, యూబీడీ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ సీ.ఇ.ఓ పనస రెడ్డి, రెవెన్యూ జేసీ మహేష్ కులకర్ణి, వాటర్ వర్క్స్ జీఎం సాయి రమణ ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బస్తీలో డ్రయినేజీ సమస్యను పరిష్కరించండి

సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం. దశరథ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బస్తీలో డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్ అన్నారు. సోమవారం కవాడిగూడ డివిజన్‌లోని చిత్రాల్ నగర్‌లో డ్రయినేజీ పైప్‌లైన్లను వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తూ బస్తీ పర్యటన ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్ మాట్లాడుతూ చిత్రాలనగర్‌లో గత 30 సంవత్సరాల క్రితం వేసిన డ్రయినేజీ పైప్‌లైన్‌ల మూలంగా నిత్యం బస్తీలో డ్రయినేజీ పొంగి పోవడంతో బస్తీలో దుర్వాసన వస్తుందన్నారు. డ్రయినేజీ నీరు పొంగిపొర్లడంతో మంచినీటి పైప్ లైన్లలోకి వెళ్లి మంచి నీరు కలుషితమై త్రాగు నీరు రంగు మరి, దుర్వాసనతో వస్తుందని, దీని వలన ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. 30 ఏండ్ల క్రితం వేసిన పైప్‌లైన్ వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. చిత్రాల్ నగర్‌లోని రోడ్లు చాలా అధ్వానంగా తయారయ్యాయని బస్తీలో నడవడానికి కూడా చాలా ఇబ్బందికరంగా రోడ్లు ఉన్నాయని విమర్శించారు. వెంటనే నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో డ్రయినేజీ రోడ్లు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేదలు ఎక్కువ మంది నివసిస్తున్న చిత్రల్ నగర్ బస్తీలో ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కింద రూ.5 లక్షలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ముషరాబాద్ జోన్ కార్యదర్శి ఆర్.వెంకటేష్, కార్యదర్శి వర్గ సభ్యులు పి.విమల, బాబు, రమేష్, మహేందర్, జోన్ కమిటీ సభ్యులు లెనిన్, నాయకులు చారి, రోజా, బాలమణి, మల్లయ్య, కోటి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'మూలవాసీ బచావో మంచ్ పై నిషేధం ఎత్తివేయాలి'



● ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మూలవాసీ బచావో మంచ్‌పై నిషేధం ఎత్తివేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్ చేసింది. సోమవారం హైదర్‌గూడ, ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేదిక కో-కన్వీనర్లు గడ్డం లక్ష్మణ్, నారాయణ్ రావు, జి.భవాని, జాన్, చంద్ర మౌళి, టీపీఎఫ్ రాంబాబు, పీడీఎం రాజు మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మూలవాసీ బచావో మంచ్ మాజీ అధ్యక్షులు రఘు మిడియామిని ఎన్ఐఏ పోలీసులు రాయపూర్‌లో 27-2-2025 నాడు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సంఘీభావ వేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రఘును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన విచ్చలవిడిగా కొనసాగుతుందని, ఆ ఉల్లంఘనలను మేధావులు, ఆలోచనాపరులు తీవ్రంగా ఖండించాలన్నారు. ఇప్పటికే ఈ 14 నెలల కాలంలో 434 మందిని కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, ఆ రాష్ట్రంలో పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మూలవాసీ బచావో మంచ్ అనే సంస్థను ఆదివాసీలు ఏర్పాటు చేసుకుందన్నారు. ఈ రాష్ట్రంలోని అప్రజాస్వామిక యుద్ధ పరిస్థితులను బాహ్య ప్రపంచానికి చేరవేస్తున్నాడనే నెపంతో జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్ ను హత్య చేశారని ఆరోపించారు. ఈ కారణం చేత మూల వాసీ బచావో మంచ్ అనే సంస్థను ప్రభుత్వం నిషేధించిందని గుర్తు చేశారు. ఎన్ఐఏ పుట్టక ముందు నుంచి ఆదివాసీలు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు.రఘు, లక్ష్మణ్, గజేంద్రులను వెంటనే విడుదల చేయాలని, ఛత్తీస్ ఘడ్ లో వెలసిన పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని, ఆదివాసీ మహిళలపై జరుగు తున్న అత్యాచారాలను నిలిపివేయాలని, మావోయిస్టులు, ఆదివాసీలను ఎన్ కౌంటర్ చేయడాన్ని వెంటనే మాను కోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

● అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

నియోజకవర్గ అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం బీటీ రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మవెంకట రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని పలు బస్తీలలో నూతనంగా రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో కలిసి డీడీ కాలనీ, సోమసుందర్ నగర్ లేన్ 10 నుంచి 12 వరకు పర్యటించారు. ఈ సందర్భంగా సోమసుందర్ నగర్ కాలనీ వాసులు తమ కాలనీలో గల పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో గుంతలుగా మారిన రోడ్లకు ప్యాచ్‌వర్క్ వేయాలన్నారు. కాలనీలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వీధి దీపాల నిర్వహణ ఏఈ సౌమ్యను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. హార్టికల్చర్ సూపర్‌వైజర్ శ్రీధర్‌నీ పిలిచి కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకు ండా చెట్టు కొమ్మలు కొట్టి వేయాలని చెప్పారు. పారిశుద్ధ్య సూపర్వైజర్లకు చెప్పి మట్టికుప్పలు, చెత్తచెదారాన్ని లారీలలో ఎత్తించారు. వచ్చే శ్రీరామనవమి వరకు కాలనీలో రూ.22 లక్షలతో నూతన రోడ్డును నిర్మిస్తామన్నారు. కోతుల బెడదకు కూడా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, వాటర్ వర్క్స్, డీజీఎం విష్ణు వర్ధన్ రావు, మేనేజర్ మాజీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, వీధి దీపాల ఏఈ సౌమ్య, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముది రాజ్ బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ సీహెచ్ చంద్రమోహన్, పి.గెల్వయ్య, టి.రమేష్, కెంచె మహేష్, బంగారు శ్రీను, జె.బాల్రాజు, శ్రీహరి, సురేష్, శ్రీను, వెంకటరమణరాజు, శివ తదితరులున్నారు.

యువతి అదృశ్యం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

యువతి అదృశ్యమైన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అస్లం తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ కమాటి పురా జెండా ప్రాంతానికి చెందిన అర్జున్ శర్మ కూతురు దుర్గేష్ శర్మ (14) స్టూడెంట్ ఈ నెల 3 తేదీ ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్ళింది. సాయంత్రం ఎంతకీ తిరిగి రాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గోల్కొండ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐగా కె.శ్రీధర్‌రావు పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించిన ప్రజా ఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, ఎస్‌బీఎఎస్ఐ అమరనాథ్ రెడ్డి, యుఆర్ఎఎస్ఐ నాగరాజు తదితరులు

ప్రజలు సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావొద్దు

● అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఇమ్మన్యూయేల్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజలు సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావొద్దని అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఇమ్మన్యూయేల్ అన్నారు. సోమవారం అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లోని ఆయన ఛాంబర్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, యువత సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావొద్దన్నారు. బ్యాంక్ ఖాతాదారు లు బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని ఫోన్‌లో వచ్చే మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అను సరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరైనా మోసపోతే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇవ్వాలన్నారు. 5న జరగనున్న ఇంటర్మీ డియట్ పరీక్ష కేంద్రాల వద్ద పూర్తి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కళాశాలల వద్ద గట్టి బందోబస్తు చర్యలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. ప్రశాంతంగా పరీక్ష వ్రాయాలని సూచించారు. ఒత్తిడితో ఆందోళన చెంది ఎలాంటి అగత్యాలకు పాల్పడవద్దని సూచించారు. ప్రశాంతంగా మానసిక ఒత్తిడి లేకుండా ఉండాలని, పరీక్షకు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ దీపక్ శర్మకు డాక్టరేట్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రముఖ సంఘ సేవకులు, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ దీపక్ శర్మకు న్యూ ఢిల్లీకి చెందిన ఐకానిక్ పీస్ అవార్డ్స్ కౌన్సిల్ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రధానం చేసింది. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఐకాన్ పీస్ అవార్డ్స్ కౌన్సిల్ నిర్వా హకులు దీపక్ శర్మకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించారు. గత 15 సంవత్సరాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పేద ప్రజలకు సొంత నిధులతో దీపక్ శర్మ చేస్తున్న సమాజ సేవను గుర్తించి, డాక్టరేట్‌ను ప్రధానం చేసి ఆయనను గౌరవించినట్లు తెలిపారు. డాక్టరేట్ గ్రహీత దీపక్ శర్మ మాట్లాడుతూ గత 15 ఏండ్లుగా సమాజానికి తనవంతుగా వివిధ రూపాల్లో సేవలందించినట్లు తెలిపారు. ప్రజలు, పౌరుల న్యాయమైన హక్కుల కోసం హ్యూమన్ రైట్స్ యాక్టివిస్టా తనవంతు కృషి చేశాని, భవిష్యత్తులో కూడా సేవలను కొనసాగిస్తానన్నారు. తనను డాక్టరేట్ పురస్కారంతో సత్కరించిన ఐకానిక్ పీస్ అవార్డ్స్ కౌన్సిల్ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణితో ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం

నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న సూచించారు. ఆయన పర్యవేక్షణలో చాంద్రాయణగుట్ట సర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణ గుట్ట, సంతోష్ నగర్, చార్మినార్ సర్కిల పరిధిలోని అక్రమ నిర్మాణాలపై, ఇంజనీరింగ్ సమస్యలపై వంటి పలు ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో తమకు అందిన ఫిర్యాదులను పరిశీలించి వాటిని తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సీటి ప్లానర్ మహమ్మద్ అబ్దుల్ మాజీద్ , ఎలక్ట్రికల్ ఈఈ రామారావు, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యాచకుడు మృతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గుర్తుతెలియని యాచకుడు మృతి చెందిన ఘటన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్‌లోని పర్వాన్ హెూటల్ సమీపంలోని బీర్బన్ గల్లీలో గుర్తు తెలియని యాచకుడు 45 మృతి చెంది పడి ఉండడం గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ముషీరాబాద్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని యాజకుడి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతుడి వివరాలకై దర్యాప్తు చేపట్టారు.

'తెలంగాణలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత'

● ఐపీఎస్ అధికారి శిఖా గోయల్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ఐపీఎస్ అధికారి శిఖా గోయల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం నెక్లెస్ రోడ్‌లో 'ఎల్లో రిబ్బన్ రన్ రెండవ ఎడిషన్' ను ప్రారంభించారు. ఎండోమెట్రియోసిస్ పై అవగాహనను పెంపొందించడానికి ఏర్పాటు చేసిన రన్‌లో 1,500 మందికి పైగా పాల్గొన్న వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు తమను ప్రభావితం చేసే సమస్యలను తెలుసుకుని, వాటిపై స్వరం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులను, ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ విమీ బింద్రాను అభినందించారు. అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ బాలికలకు, మహిళలకు ఎండోమెట్రియోసిస్ పరిజ్ఞానంపై సాధికారత కల్పించే ఆరోగ్యకరమైన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని ఆమె పేర్కొన్నారు. ఎల్లో రిబ్బన్ 10కె, 5కె, 3కె పరుగులో పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులను, సర్టిఫికెట్లను ఎండోమెట్రియోసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు డాక్టర్ విమీ బింద్రా ప్రధానం చేశారు.

'మహిళల్లో వెన్నుముక సమస్యల పట్ల అవగాహన'

● ఎన్ సూర్ హెల్తీ స్పైన్ సీఈఓ పగిడిమర్రి నరేష్ కుమార్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హర్ హెల్త్ స్పైన్ ద్వారా మహిళల్లో వెన్నెముక సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ముఖ్య ఉద్దేశమని సీఎస్ఎస్ హెచ్ ఎన్ సూర్ హెల్తీ స్పైన్ సీఈఓ, సహ వ్యవస్థాపకులు పగిడిమర్రి నరేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ సూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ (సీఎస్ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందన్నారు. స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ (సీఎస్ఎస్ హెచ్), దాదాపు మూడు వేల మందికి పైగా క్లయింట్లను పరిశీలించగా, అందులో 75 శాతం మంది మహిళలు స్పైన్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారన్నారు. ఇందులో భాగంగా 5న పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఒక ప్రత్యేక చర్చా కార్యక్రమం జరుగనుందని ఆయన తెలిపారు.

'ఉత్తర భారతీయుల వల్ల స్థానిక నిరుద్యోగులకు అన్యాయం'



● దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హైదరాబాద్‌లో ఉత్తర భారతీయులు మఖం వేసి ఇక్కడి పూర్తి ఉద్యోగాలను వారే పొందుతూ స్థానిక నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆరోపించారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో 'మా ఉద్యోగాలు, వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు, మా పాలన మాకే కావాలి' అనే అంశాలపై రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే దక్షిణాది అభివృద్ధి మండలిని పునరుద్ధరించి, లక్ష కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని, లేకపోతే 'నాన్ ముల్కి నార్త్ ఇండియా గో బ్యాక్' అన్న నినాదంతో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ప్రయివేట్ ఉద్యోగ నియామకాల్లో 75 శాతం తెలంగాణకు మిగతా 25 శాతం దక్షిణాది రాష్ట్రాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉత్తర భారత ఉద్యోగులను వెంటనే వెనక్కి పంపాలని కోరారు. హైదరాబాద్‌లో దేశ రెండవ రాజధానిగా ప్రకటించి పార్లమెంట్ భవనం, సుప్రీంకోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దక్షిణాది అభివృద్ధి మండలికి ఉప ప్రధాని స్థాయిలో చైర్మెన్‌ను నియమించాలని కోరారు. దక్షిణాది భాషాభివృద్ధి మండలిని ఏర్పాటు చేసి మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని, హిందీని బలవంతంగా రుద్దవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్-చైర్మెన్లు ఆనంద్ కుమార్, సంజీవరావు, సంపత్, బింగి రాములు, నాయకులు సుమంత్ రెడ్డి, శర్మ ఎండి.షకీల్ తదితరులు పాల్గొన్నారు.

వీరాచారిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపించాలి

● బ్రదర్ అద్దంకి ఇమ్మనుయెల్, బ్రదర్ శాంసన్, ముత్తయి, బ్రదర్ రేపాక సైమన్

నవతెలంగాణ-ముషీరాబాద్

వివిధ కేసుల్లో నేర రూపణ ఉండి పరారీలో ఉన్న రాగి వీరాచారిని అదుపులోకి తీసుకొని విచారించాలని బ్రదర్ అద్దంకి ఇమ్మనుయెల్, బ్రదర్ శాంసన్, ముత్తయి, బ్రదర్ రేపాక సైమన్ తెలిపారు. గోల్కొండ చౌరస్తాలో గల ప్రతిష్టాత్మక హెబ్రోన్ చర్చిలో పలు వివాదాలకు మూల కారకుడుగా ఉన్న రాగి వీరాచారి ప్రస్తుతం పరారీలో ఉన్నారని, ఆయన కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు నగరంలో విస్తృతంగా గాలిస్తున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను దొంగిలించారనే ఆరోపణపై రాగి వీరాచారిపై కేసు నమోదు అయిందని తెలిపారు. జిల్లా కోర్టు రాగి వీరాచారిని దోషిగా తేల్చి తొమ్మిది నెలల పాటు కఠిన కారాగార శిక్ష విధించగా వీరాచారి హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినప్పటికీ సుప్రీంకోర్టు కూడా కింది కోర్టు తీర్పును సమర్థించిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును కూడా వీరాచారి తుంగలో తొక్కి పరారీలో ఉన్నట్లు పోలీసులను మేనేజ్ చేశారని 2025 ఫిబ్రవరి 24న జిల్లా కోర్టు కల్పించుకొని మరోకసారి రాగి వీరాచారిని పట్టుకొని శిక్షించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. తాజా కోర్టు ఆదేశాలతో భద్రాది కొత్తగూడెం జిల్లా పోలీసులు అతని కోసం రాగా ముందస్తు సమాచారం అందుకున్న వీరాచారి పరారయ్యారని ఫిబ్రవరి 27వ తేదీ వరకు హైదరాబాదులో యథేచ్ఛగా తిరిగిన రాగి వీరాచారి కనపడకుండా పరారీ కావడం వెనక స్థానిక చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీసుల ప్రమేయం ఉన్నట్లు వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాగి వీరాచారి అక్రమంగా సంపాదించిన డబ్బుతో ముషరాబాద్‌లో ఎన్నో అపార్ట్మెంట్లు సంపాదించారని ఆరోపించారు. ఈ నేర చరిత్ర ఉన్న వ్యక్తికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్, ఢిల్లీ మాజీ కాంగ్రెస్ మైనార్టీ వింగ్ నేత అనిల్ థామస్ లు సంపూర్ణ సహకారం ఎందుకు అందిస్తున్నారని ప్రశ్నించా రు. స్థానిక పోలీసులను మేనేజ్ చేసి రాగి వీరాచారిని చట్టానికి దొరకకుండా పోలీసులను ఎందుకు మేనేజ్ చేస్తు న్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీస్‌లు కండ్ల తెరిచి తగిన చర్యలు తీసుకోకపోతే ఇతని నేరాలు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

● నియో బీబీసీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మంచుకొండ రంగయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని నియో బీబీసీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మంచుకొండ రంగయ్య అన్నారు. ఆదివారం నియో బీబీసీ హాస్పిటల్ యొక్క 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హైకోర్టు జడ్జి వీవీఎస్ రావు, విశిష్ట అతిథులుగా డాక్టర్ ఏవై చారి, రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వీఎం అబ్రహం మాజీ శాసనసభ్యులు అలంపూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియో బీబీసీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మంచుకొండ రంగయ్య మాట్లాడుతూ జంట నగరాలలో ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయిలో వైద్య సహాయం ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. జంట నగరాల్లో ఉన్న 100కు పైగా పీడియాట్రిక్ హాస్పిటల్‌లలో మా నియో బీబీసీ హాస్పిటల్ ఒకటి ఆరోగ్యశ్రీ సదుపాయాన్ని కలిగి ఉందని దీని ద్వారా పేద ప్రజలకు వైద్య సహాయం అందించగలుగుతున్నామన్నారు. ఈ వార్షికోత్సవానికి జంట నగరాలలో ఉన్న పీడియాట్రీషన్స్ దాదాపు 150కి పైగా పాల్గొనడం జరిగిందన్నారు. ఇందులో సీనియర్ పీడియాట్రిక్ డాక్టర్లను దాదాపు 25 మందిని గౌరవించడం జరిగింది. నియో బీబీసీ హాస్పిటల్‌లో డాక్టర్స్‌ను ముఖ్య అతిథులు సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమానికి సభ్యులైన డాక్టర్ బి సురేష్, డా .మహేందర్ రెడ్డి, శ్రీరామ్, శ్రీధర్, నరేందర్, ప్రభాకర్ రావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద ఆయన సన్నిహితులు రాయుడి వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన క్యాలెండర్లు స్టిక్కర్లు సోమవారం కెఎస్‌ఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, ఫణి, ప్రసాద్, సామ్రాజ్యలక్ష్మి, రామచంద్రనాయక్, తెలంగాణ స్టేట్ ఐఎన్‌టీ యూసీ మహిళా ప్రెసిడెంట్ ఎన్ జ్యోతి, మొరంపూడి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, రామానాయుడు, కృష్ణ, కె.రాము, రాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

ప్రజావాణికి 9 ఫిర్యాదులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ , గాజులరామారం జంట సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 9 ఫిర్యాదులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నరసింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 7 ఫిర్యాదులో అందాయి. వాటిలో టౌన్ ప్లానింగ్ – 6, యుబిడి విభాగానికి 1 చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. అలాగే గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజావాణిలో 2 ఫిర్యాదులు వచ్చాయి. 2 కూడా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు వాటి పరిష్కారానికి సంబం ధిత అధికారులకు అర్జీలు పంపిస్తామని వారు తెలిపారు.

సీఐటీయూలో సెంట్రింగ్ కార్మికుల చేరిక..



- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మండలం వివిధ బస్తీలలోని సెంట్రింగ్ కార్మికులు సోమవారం సీఐటీయూ షాపూర్ నగర్ కార్యాలయంలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ కార్యక్రమంలో కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సెంట్రింగ్ కార్మికులు సీఐటీయూ నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో సంఘంలో చేరడం జరిగిందన్నారు. సెంట్రింగ్ కార్మికులకు గుత్తేదారుల నుంచి గానీ, బిల్డర్స్ నుంచి గానీ, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సీఐటీయూ సంఘం వాళ్లకు అండగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే, భవన నిర్మాణ, సెంట్రింగ్ కార్మికుల పనిలో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి.. కార్మికులకు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పేరుకే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వడంతోనే అధి కారులు చేతులు దులిపేసుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల కు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. మరణించిన కార్మికుడి కుటుంబానికి సగం డబ్బులు వస్తు న్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు సెంట్రిగ్, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మధు, దిగంబర్, చంద్రకాం త్, దీపక్, మారుతి, కిషోర్, రవి, కరీం, రోషన్, సుధా, సతీష్ పాల్గొన్నారు.

సూదుల్లై గుచ్చుతున్న దోమలు

- చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, చెత్తా చెదారం
- మూసాపేటలో ముసురుకున్న దోమలు
- అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు
- పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేటలో ముసురుతున్న దోమలు, సూదుల్లా గుచ్చి రక్తం జుర్రుతుండటంతో అనారోగ్యాలకు, గురై ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ జేబులు ఖాళీ చేసుకుంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మూసాపేటను ఆనుకుని మైసమ్మ చెరువు, కాముని చెరువులు ఉండటంవల్ల, చెరువుల చుట్టూ వెలసిన అపార్ట్‌మెంట్‌లు, కాలనీల మురుగు నీరు, ఆ చెరువుల్లో కలిసిపోయి మురికి మారిపోయింది. చెరువులో నీరు కూడా కనపడకుండా గుర్రపు డెక్క, చెత్తా చెదారంతో నిండిపోయి దోమలకు ఆవాసంగా మారిపోయింది. ఒకప్పుడు మంచి నీటి చెరువులుగా ఉన్న చెరువులు కాస్త మురికి నీటితో నిండిపోవడం దోమలు పెరిగిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దోమల బెడదతో అల్లాడుతూ అనారోగ్యాల పాలవుతూ ఉన్నామని, చెరువులో ఉన్న చెత్త,చెదారం, గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించి దోమల సమస్య లేకుండా చూడాలని మూసాపేట పరిసర ప్రాంత ప్రజలు సంబంధిత అధికారులను కోరారు.



సూదుల్లా గుచ్చుతున్న దోమలు..

రోజూ పగలు, రాత్రి,అనే తేడా లేకుండా సూదుల్లా గుచ్చు తున్న దోమలతో, ఆల్ ఔట్, మస్కిటో అగర్ బత్తిలు, ఎలక్ట్రిక్ బ్యాట్‌లతో, మూసాపేట, ఆంజనేయ నగర్ పరిసర ప్రాంత ప్రజలు ప్రతి రోజు యుద్ధం చెయ్యాల్సిన పరిస్థితి నెలకొందని, టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పు రాము అన్నారు.

వాటిని వాడినంత సేపు కనపడని దోమలు, వెంటనే మళ్ళీ దాడి చేస్తాయంటూ తెలిపారు. ఈ దోమల కారణంగా స్థానికులు అనారోగ్యాలకు గురై.. ఆస్పత్రుల చుట్టూ తిరిగి డబ్బులు ఖర్చు చేసుకుంటున్నారని తెలిపారు. ఇందుకు కారణం ముఖ్యంగా మూసాపేట్ పక్కనే ఉన్న మైసమ్మ చెరువు, కాముని చెరువులో కలుస్తున్న డ్రయినేజీ, చెత్త చెదారం ముఖ్య కారణం అన్నారు. కాబట్టి ఆ చెరువుల్లో ఎప్పటికప్పుడు చెత్త చెదారం, గుర్రపు డెక్క తొలగించి చెరువులను శుభ్రంగా ఉంచితేనే దోమల బెడద తగ్గుతుందన్నారు. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి చెరువులను శుభ్రం చేయాలని కోరుతున్నానని అన్నారు.

-టీడీపీ సీనియర్ నాయకుడు ఉప్పు రాము



ప్రజా సమస్యలు పట్టించుకోని జీహెచ్‌ఎంసీ...

జీహెచ్‌ఎంసీ అధికారులు, ప్రజా సమస్యలను గాలికి వదిలే యడం సిగ్గుచేటని కార్పొరేటర్ మహేందర్ కొడి చెర్ల అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో జీహెచ్‌ఎంసీ సమావే శాల్లో మూసాపేట చెరువులోని గుర్రపు డెక్క తొలగించాలని, సమావేశ ప్రాంగణంలో గుర్రపు డెక్కతో నిరసన తెలియజేశారు. అప్పుడు తొలగించిన గుర్రపు డెక్క మళ్ళీ తొలగించలేకపోయారన్నారు. అందువల్ల విపరీతమైన దోమలు పెరగడంతో.. మైసమ్మ చెరువు చుట్టుప్రక్కన అనుబంధ బస్తీలలో ప్రజలు ఇండ్లలో ఉండ లేని పరిస్థితి నెలకొందని తెలిపారు. దోమల బాధతో ఒంటి పై దద్దుర్లు వచ్చి ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలియజేశారు. కాబట్టి తక్షణమే చర్యలు తీసుకుని దోమల సమస్యను, సంబంధిత జీహెచ్‌ఎంసీ అధికారులు పరిష్కరించాలన్నారు. నెలలు గడుస్తు న్న జీహెచ్‌ఎంసీ నిర్ణయాలలో మార్పు లేదన్నారు. దోమల నియంత్రణకు చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

-కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్

సీఎంఆర్ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో సెమినార్



నవతెలంగాణ-మేడ్చల్

సివిల్ సర్వీసులను ప్రథమ ప్రయత్నంలో ఎలా క్లియర్ చేయాలి అనే అంశంపై సోమవారం మేడ్చల్ కండ్ల కోయలోని సీఎంఆర్ సెట్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వింగ్స్ మీడియా, జి 5మీడియా గ్రూప్, 21 ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 21 ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి.కృష్ణ ప్రదీప్ హాజరై విద్యార్థులతో ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరు కష్టపడి ఇష్టంతో చదవాలని ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి అవార్డు అందుకున్న ఐఏఎస్ అధికారి అమ్రపాలి ప్రయాణాన్ని వివరించారు. ఐఏఎస్‌గా తనకు ఉన్న అధికారంతో ప్రజలకు తాను చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం 21 ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ చీఫ్ మెంటార్ డా.భవాని శంకర్, ఐఐటీ ఐఐఎమ్ విద్యార్థులకే యూపీఎస్‌సి అవకాశాలు ఉంటాయని భావించడం ఒక అపోహ అని తెలిపారు. 6వ తరగతి స్థాయి ప్రాథమిక సూత్రాల ఆధారంగా ఉంటాయి కాబట్టి, కచ్చితమైన ప్రణాళికతో ఎవరైనా సివిల్ సర్వీసులను క్లియర్ చేయగలరు అని సూచించారు.

ఈ సెమినార్‌లో సీఎంఆర్ సెట్ డైరెక్టర్ మేజర్ డా. నారాయణ చేతుల మీదుగా "సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్" పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. పి.రవి కుమార్ డీన్, ఫ్యాకల్టీ స్టూడెంట్ అఫైర్స్ డా.జి. దేవదాసు డీన్ – అకడమిక్స్, సెమినార్ ద్వారా అందిన సూచనలు, మార్గదర్శనాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్. గోపాల్ రెడ్డి, సీఈఓ అభినవ్ కుమార్, డైరెక్టర్ మేజర్ డా. నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే ఉజ్వల భవిత



- బీఆర్‌ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థుల చిన్ననాటి నుంచే పట్టుదల చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీఆర్‌ఎస్.విప్, స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఆదివారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్పనగర్ ప్రధాన రహదారిలోని స్వాతి విద్యానికేతన్ హైస్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కళల, సామాజిక విలువల గూర్చి ప్రోత్సహించినట్లయితే అనుకున్న గమ్యం చేరుతారన్నారు. తల్లిదండ్రుల, గురువుల కలలను సాకారం చేసేది విద్యార్థులేనని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మెన్ వేణుయాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు మెట్ల శ్రీను, రేగూరి ప్రవీణ్ గుప్తా, శశిధర్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆత్మీయ ఆహ్వానం..

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు తమ అభిమాన నేత, బీఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ని సోమవారం కలిశారు. పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.



నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడోత్సవం



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల "ఉత్కృష్ట" పేరిట ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ మీట్ సోమవారం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్వాల్ ట్రాఫిక్ ఏసీపీ కె.వెంకట్ రెడ్డి గౌరవ అతిథిగా, జేఎన్‌టీయూహెచ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి విభాగాధిపతి డా.ఎన్ఎస్ దిలీప్ హాజరయ్యారు .ఇందులో భాగంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని, రోగ నిరోధక శక్తి మెరుగవుతుందని తెలిపారు. క్రీడల వల్ల సామాజిక నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకోవడం, వంటి ఎన్నో ఉపయోగాలున్నాయని డా.దిలీప్ తెలిపారు. అనంతరం కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల యొక్క ప్రాముఖ్యాన్ని తెలిపారు. ఉత్కృష్ట పేరిట జరిగే ఈ క్రీడోత్సవానికి తమ కళాశాల వేదికగా నిల్చినందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. తమ కళాశాల చదువులతో సమానంగా క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతీ విద్యార్థి తప్పకుండా ఏదో ఒక క్రీడలో తమ నైపుణ్యాన్ని కనబర్చాలని, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం అన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల పి.డి. వంశీ కృష్ణ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు. కళాశాల నిర్వహిస్తున్న ఉత్కృష్ట అను ఇంటర్ కాలేజియేట్ స్పోర్ట్స్ మీట్‌కు 35 మంది కళాశాల విద్యార్థులు అద్భుత స్పందనతో 100 జట్ల వరకు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఎ.మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, సాక్ కన్వీనర్ డా. పురుషోత్తమ ప్రసాద్ , సాక్ సమన్వయ కర్త శైలజ రెడ్డి , పి.డి వంశీకృష్ణ, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాన్ని సమర్థంగా నిర్వహించడమే లక్ష్యం



- జేఎన్‌టీయూ హెచ్ వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంచి, విశ్వవిద్యాలయ పరిపాలనను మరింత సమర్థంగా నిర్వహించడమే లక్ష్యమని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన బోధనేతర సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆయనతో పాటు ప్యాటన్లు డా. కె.విజయ కుమార్ రెడ్డి, డా. కె.వెంకటేశ్వరరావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూజీసీ – మాలవ్య మిషన్ టీచర్ ట్రెనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మార్చి 3 నుండి మార్చి 6వరకు కూకట్‌పల్లి క్యాంపస్‌లో ఈ శిక్షణ కొనసాగనుందన్నారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ అధికారిక కమ్యూనికేషన్, నోట్ తయారీ (డ్రాఫ్టింగ్), పరిపాలనా నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. అధికారిక పత్రాలు స్పష్టంగా, నిర్దిష్టంగా, సందేహాలకు తావులేని విధంగా రాయడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. కంప్యూటర్ నైపుణ్యాలు, ఆడిట్ సమాధానాలు, బడ్జెట్, ఖర్చుల నిర్వహణ, కొనుగోలు విధానాలు (ప్రొక్యూర్‌మెంట్ ప్రాసెస్), సేవా నియమాల అవగాహన, పే ఫిక్సేషన్, పెన్షన్ లెక్కలు, ఆర్టీఐ వంటి పరిపాలనా వ్యవహారాలు ఈ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా బోధనేతర సిబ్బందికి అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరచాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో సోమవారం నియోజకవర్గ ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పెద్దపీట వేసిందాన్నారు. మహిళల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందాన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులతో తదితరులున్నారు.

దరఖాస్తులు పునరావృతం కాకుండా చూడాలి

- వెంట వెంటనే సమస్యలను పరిష్కరించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులు పునరావృతం కాకుండా సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డీఆర్ఓ హరిప్రియతో స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 100 ఫిర్యాదులు అందినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వల్ల అభ్యర్థులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకుంటున్నారనీ, ఈ విషయాన్ని జిల్లా అధికారులు గమనించి, దరఖాస్తులు పునరావృతం కాకుండా వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖల్లో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వ హిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణ మే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతని స్తూ అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన పరపాలని సూచించారు. అనంతరం అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

నేర రహిత సమాజంలో సీసీ కెమెరాలు కీలకం



- బాలానగర్‌లో సీసీ కెమెరాలతో తగ్గుతున్న నేరాలు
- బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు

నవతెలంగాణ-బాలానగర్

శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న బాలానగర్ పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలనీలోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ వారు ఏర్పాటు చేసినా 13 సీసీటీవీ కెమెరాలను సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ రాంనారాయణ్, చర్చ్ కమిటీ సభ్యులతో కలిసి ఏసీపీ హనుమంతా రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని ఏసీపీ హనుమంతా రావు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపరచుకోవాలని సూచించారు. సీసీటీవిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు.

అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థుల పై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం" అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతి బాబు, పరంజ్యోతి (సోను), సందీప్, రవి కుమార్, రాహుల్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



వేసవి తాపం పెరుగుతుండడంతో ప్రజలకు ఎంతో ఉపయోగపడే చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కేపీహెచ్ బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం సాయి నగర్ లోని జేఎన్టీయూ మెట్రో స్టేషన్‌కు అత్యంత సమీపంలో ఇగ్నైట్ విద్యాసంస్థల వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల ప్రారంభం నుంచి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ పర్యాంతం సాయి నగర్ వాసులకు, బాటసారిలకు, పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కల్పించే సదుద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మెన్ కొర్లకుంట రమేష్‌ని అభినందించారు. చలివేంద్రాలు బాటసారులకు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సాయి నగర్ వాసుల వైఎస్ ప్రసాద్, అచ్యుత రామయ్య దుర్గాప్రసాద్ రెడ్డి, ఉమామ హేశ్వరరావు, తులసి, విష్ణు, కాలనీవాసులు తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

మాజీ హోంమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



- కూకట్‌పల్లి మైనార్టీ అధ్యక్షుడు ఇజాజ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కూకట్‌పల్లి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు ఇజాజ్ సోమవారం మాజీ హోం మినిస్టర్ మహమ్మద్ అలీ జన్మదినం జరుపుకున్నారు. అనంతరం ఆగంపురాలోని మాజీ హోంమంత్రి కార్యాలయంకి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు చెప్పి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. అలాగే రంజాన్ శుభాకాంక్షలు కూడా చెప్పారు. ఇజాజ్‌తో పాటు మైనార్టీ నాయకుడు జావేద్ కూడా మాజీ హోంమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్‌బోయిన్‌పల్లి హెచ్‌ఏఎల్ పార్కును సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, మక్కల నర్సింగ్ రావు, హెచ్‌ఏఎల్ కాలనీ కమిటీ సభ్యులు, అంజయ్య నగర్ వాసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, ఈఈ గోవర్ధన్ గౌడ్, ఏఈ ఆశ వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సుమారు కోటి 79 లక్షల రూపాయల విలువజేసే 179 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి చెక్కులను ముషీరాబాద్ మండలానికి చెందిన పలువురికి పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాటాడుతూ.. పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వర ప్రసాదంగా నిలుస్తుందని అన్నారు. పేద ప్రజల పిల్లల పెళ్ళిండ్ల ఖర్చు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత కేసీఆర్ ప్రభుత్వం అద్భుతమైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. పలు అలవి కాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత రమేష్, తాహశీల్దార్ ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్‌తో పాటు ప్రభుత్వ పథకాలకు ఎవరూ లంచాలు చెల్లించ రాదని, సితాఫల్‌మండీలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతి

- రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు షురూ..
- ఈనెల 25వరకు కొనసాగనున్న ఎగ్జామ్స్
- నగరంలో మొత్తం 244 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 1,79,218 మంది విద్యార్థులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లావ్యాప్తంగా ఇంటర్ ప్రథమ పరీక్షలకు అంతా సిద్ధమైంది. రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమై..ఈనెల 25వ తేదీతో ముగియనున్న ఎగ్జామ్స్‌కు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. హైదరాబాద్ జిల్లాలోని 29 పోలీసు స్టేషన్ల పరిధిలో పరీక్షల నిర్వహణకు 244 సెంటర్లు ఏర్పాటు చేయగా.. 85,753 మంది విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాయనున్నారు. సెకండర్ ఇయర్ పరీక్షలకు 93,465 మంది హాజరు కానున్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి మొత్తం 1,79,218 మంది పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9గంటలకు పరీక్షలు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష జరగనుంది. హైదరాబాద్ జిల్లా డీఐఈవో డి.ఒడ్డెన్న ఆధ్వర్యంలో పరీక్షల ఏర్పాటు పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇప్పటికే పోలీసు, ఆర్టీసీ, వైద్య, పోస్టల్ అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేశారని ఆయన గుర్తుచేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కన్వీనర్‌గా నలుగురు సభ్యులతో కూడిన జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, హైపవర్ కమిటీలు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించనున్నారు. ఇక మాల్ ప్రాక్టీస్‌ను అరికట్టడానికి నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్, పది సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలను ఏర్పాటు చేసినట్టు డీఐఈవో చెప్పారు. కాగా విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, అత్యసరమైతేనే.. 5 నిమిషాలలోపు ఆలస్యంగా వస్తే పరీక్షలకు అనుమతిస్తామని ఆయన తెలిపారు. సెంటర్ లోకేటర్ యాప్ ఆధారంగా సెంటర్లకు సులువుగా చేరుకోవచ్చునని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే జిల్లాలోని సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించి గట్టి నిఘా పెట్టడంతో పాటు మాల్ ప్రాక్టీస్‌కు ఏమాత్రం ఆస్కారం లేకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్‌ఎస్‌తో పాటు ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన తాగునీరు సరఫరా, ఫర్నిచర్, శానిటేషన్‌తో పాటు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోగా.. పరీక్ష కేంద్రాలకు వెళ్లే రూట్లలో ఆర్టీసీ అదనంగా ప్రత్యేక బస్సులు నడపనుంది.

నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పరీక్షలు ...

ఇంటర్ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం జరగనున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి పరీక్ష కేంద్రం లోపలికి అనుమతిస్తారు. 9గంటల 5నిమిషాల తర్వాత వస్తే.. పరీక్ష రాసేందుకు అనుమతించమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రధానంగా నగరంలో ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఉదయం 8గంటలకే ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

పరీక్షా కేంద్రానికి చేరుకోండి ఇలా..

సెంటర్ లోకేటర్ మొబైల్ యాప్ ద్వారా విద్యార్థులు తమకు కేటాయించిన ఎగ్జామ్ సెంటర్‌కు సులువుగా చేరుకునే వీలుంది. ఇందుకోసం విద్యార్థులు గూగుల్ ప్లేస్టోర్ లోకి వెళ్లి సెంటర్ లొకేషన్ యాప్ అని టైప్ చేసి ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. యాప్‌లో హాల్‌టికెట్ నంబర్ టైప్ చేసి సెర్చ్ చేస్తే.. విద్యార్థి ఉన్నచోటికి ఎగ్జామ్ సెంటర్ ఎంత దూరంలో ఉందో తెలిసిపోతుంది. సెంటర్‌కు ఏ రూట్లో ఎలా చేరుకోవాలో కూడా తెలుసుకునే అవకాశముంది. ఈ యాప్‌తో పాటు టీఎస్‌బీఐఈ ద్వారా హాల్ టికెట్లను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇలా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకమూ అవసరంలేదు.

అందుబాటులో టెలి మానస్ సేవలు ..

ఇంటర్ పరీక్షల వేళ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా టెలి మానస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ కోసం 'టెలీ మానస' హెల్ప్‌లైన్ నంబర్ 14416ను ఏర్పాటు చేశారు. ఈ నెంబర్‌కు కాల్ చేసి నిపుణులతో కౌన్సిలింగ్ తీసుకోవచ్చని డీఐఈవో సూచించారు.

సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి..

విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. గంట ముందు నుంచే కేంద్రాల్లోకి అనుమతిస్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. పరీక్షకు వచ్చేముందు ఉదయం అల్పాహారం చేయాలి. ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షకు వచ్చేముందు హాల్‌టికెట్, పెన్, ప్యాడ్ వంటివి ముందుగానే సర్దిపెట్టుకోవాలి.

ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకోవాలి

- ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చిరు వ్యాపారులు వ్యాపారం సాగించుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు. సోమవారం ట్రాఫిక్ పోలీసులు సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముందు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని తోపుడు బండ్లను పోలీసులు తొలగించారు. దీంతో చిరు వ్యాపారులు తమ జీవనాధారం దెబ్బతింటుందని ఎమ్మెల్యేను కలిసి వారి గోడు వినిపించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్రాజు, స్థానిక ట్రాఫిక్ సీఐ మధుబాబు, కంటోన్మెంట్ సూపరింటెండెంట్ దేవేందర్‌తో కలిసి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో చర్చించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా వ్యాపారం చేసుకుంటారని చెప్పారు అలాగే ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని, రోడ్డు పైకి రాకుండా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, పరిసరాల్లో చెత్త వేయకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని వ్యాపారులకు సూచించారు. వ్యాపారుల జీవనాధారానికి సహకరించాలని అధికారులకు చెప్పారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి వ్యాపారులకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానం వద్ద అనుమతి ఇచ్చారు.

ప్రజలకు అండగా సీపీఐ(ఎం) నాయకులు

- ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న నాయకులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ కమిటీ బోరబండ సైట్ త్రీలోని సంతోష్‌నగర్‌లో సోమవారం ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంది. స్థానిక ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను సీపీఐ(ఎం) నాయకులకు విన్నవించుకున్నారు. ప్రధానంగా సంతోష్ నగర్ చెన్నకేశవ స్వామి గుడి వద్ద ఆ చుట్టుపక్క ప్రాంతాల్లో, రాత్రిపూట మందుబాబులు అరాచకాలు ఎక్కువయ్యాయని, సీసీ కెమెరాలు బిగించాలని బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయకులను కోరారు. అదేవిధంగా బస్తీలో పది ఇండ్లకు ప్రతి రోజూ కరెంటు పదిసార్లు పోయి వస్తుందని, ఆ లైను మార్చాలని ప్రజలు కోరారు. ఇంకొక లైను మొత్తం ఇండ్లకు ఆనుకొని ఉన్నందున షార్ట్ సర్క్యూట్ అయి తరచూ కరెంటు పోయి వస్తుందని దానిని మార్చాలని తెలిపారు. కొన్ని స్ట్రీట్ లైట్స్ కొత్తగా వేయాలని కూడా కోరారు. వ్యక్తిగతంగా ఎక్కువగా వృద్ధాప్య వికలాంగ పింఛన్లు ఐదేండ్ల నుంచి అప్లై చేసుకున్న రావటం లేదని, రేషన్ కార్డులు కోసం ఇప్పటికే అనేకసార్లు దరఖాస్తులు పెట్టుకున్న ఇప్పటికీ ఇవ్వలేదని, ప్రజా పాలనలో 6 స్కీములు కోసం దరఖాస్తు చేసుకున్న కూడా చాలామందికి కరెంటు బిల్లులు, గ్యాస్ బిల్లులు మాఫీ కాలేదని, సిస్టంలో మీ పేరు మీ అప్లికేషన్ నెంబరు అప్లోడ్ కాలేదని అధికారులు చెబుతున్నారని ప్రజలు విన్నవించారు. జూబ్లీహిల్స్ జోన్ నాయకులు టీ. సాయి శేషగిరిరావు, జాకటి స్వామిలు మాట్లాడుతూ.. అధికారులు ఆరు స్కీముల కోసం ప్రజాపాలన దరఖాస్తులు మళ్లీ ప్రజలకి అప్లై చేసుకోవటానికి అవకాశం ఇవ్వాలన్నారు. ప్రతి నాలుగు లేక మూడు నెలలకు ఒకసారి ఈ ప్రోగ్రాం ఉంటుందని ప్రభుత్వం చెప్పిందన్నారు. పింఛన్లకు, రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న ఇదిగో..అదిగో అంటున్నారని ఇంతవరకు చేతికి అందలేదని పేర్కొన్నారు. అప్లై చేసిన వాళ్లందరికీ ఇస్తారా.. లేదా కొందరికే ఇస్తారా అన్న అయోమయంలో బస్తీ వాసులు ఉన్నారన్నారు. ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న కూడా అప్లై చేసిన అప్లికేషన్ వారి వద్ద ఉందో లేదో చెప్పటం లేదని, మళ్లీ అప్లై చేయాలని చెబుతున్నారని, దీని మీద ఒక క్లారిటీ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో వచ్చే సమస్యలన్నిటిని క్రోడీకరించి పరిష్కారానికై అధికారులకు నివేదించటం జరుగుతుందని తెలిపారు. అప్పటికి పరిష్కారం కాకపోతే పోరాట బాట పట్టడమే సీపీఐ(ఎం) విధి విధానాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, ఏ ఆర్ నరసింహ, బాలయ్య, జ్యోతి, సత్యనారాయణ, శేషు, భవాని, మల్లీశ్వరి, షేక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఎక్కువ.. తరగతి గదులు తక్కువ..

- చెట్ల కింద పిల్లలకు పాఠాలు
- కార్పొరేటర్ లక్ష్మీ బాల్ రెడ్డి
- నూతన గదులు నిర్మించాలని కలెక్టర్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సనత్‌నగర్‌లోని రౌండ్ టేబుల్ స్కూల్‌లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దాంతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇటీవల స్థానిక కార్పొరేటర్, అధికారులతో కలిసి రౌండ్ టేబుల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులు, స్కూల్ సిబ్బందితో మాట్లాడారు. తరగతి గదుల కొరత కారణంగా విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపలేకపోతున్నారని కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మచారిలు వివరించారు. సమస్య పరిష్కారం కోసం రౌండ్ టేబుల్ స్కూల్ సమీపంలో నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో, నూతన ప్రైమరీ స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా పబ్లిక్ హెల్త్ సెంటర్ స్థలంలో స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం అనుమతించాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కోరుతూ ఒక లేఖ పంపారు.

ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి



-తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘాలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

జనాభా దామాషా ప్రకారం రాష్ట్రంలో వెనుక బడిన వర్గాల జనాభాలో అత్యంత ఎక్కువ జనాభా ఉన్న ముదిరాజ్‌లకు అంతే నిష్పత్తిలో వాటాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘాలు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశాయి. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప్పరి నారాయణ ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్, శివ ముదిరాజ్‌లు మాట్లాడారు. ఎన్నికల ముందు ఒకటి ఎన్నికల తర్వాత ఒకటి వాగ్దానాలు ఉట్టి నీటి మాటలేనా అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మత్స్య రక్షణ చట్టం అమలు చేస్తామని, ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏ గ్రూప్‌లోకి చేరుస్తామని చెప్పిన మాటలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్‌కు వైస్ చైర్మెన్‌గా ముదిరాజ్‌లకు అవకాశం ఇవ్వాలనీ కోరారు. ముదిరాజ్‌లకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందని కనీసం రెండు మంత్రి పదవులు, రెండు ఎమ్మెల్సీలు కేటాయించాలన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులను విస్మరిస్తే గత ప్రభుత్వం గతపడుతుందని హెచ్చరించారు. బీసీ కమీషన్‌లో ముదిరాజ్లకు స్థానం కల్పించాలని, ఎన్నికల సమయంలో అభయ హస్తం మేనిఫెస్టోలో ముదిరాజ్లకు ఇచ్చిన హామీలను తక్షణమే మంత్రివర్గ ఆమోదం తెలిపి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్‌లకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ల నగేష్, దారం యువరాజ్, తెలంగాణ సంపత్, పలువురు ముదిరాజ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సబ్మిషన్ గడువు పొడగించాలి



- ఓయూ పీహెచ్డీ విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

పరిశోధన గడువును ఒక ఏడాదికి పొడగించాలని ఇప్పటికే ఈ సమస్యను వీసీ, రిజిస్ట్రార్‌కు తెలియజేసిన పట్టించుకోవడం లేదని పీహెచ్డీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 28 లోపు తెలియజేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదన్నారు. విద్యార్థుల న్యాయమైన సమస్యపై తక్షణమే వీసీ, రిజిస్ట్రార్ స్పందించాలని సోమవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ.. పీహెచ్డీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2018 నుంచి 2019 వరకు కొనసాగడం. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత కరోనా రావడంతో రెండేండ్లు కోల్పోయారు. ప్రీ పీహెచ్డీ పరీక్ష 2021లో నిర్వహణ. కరోనా కాలానికి యూజీసీ ఇచ్చిన రెండేండ్లు పొడిగింపు రూల్స్‌ని అన్ని యూనివర్సిటీలు పాటిసున్నాయి. ఓయూలో కూడా పాటించాలి అని కోరుతున్నామని తెలిపారు. నేషనల్ ఫెలోషిప్, స్టేట్ యూనివర్సిటీలో ఫెలోషిప్‌లు అందకపోవడంతో విద్యార్థులు పరిశోధనను పూర్తిచేయడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సరైన టైమ్‌లో చేయలేని పరిస్థితి నెలకొన్నది. పరిశోధనలు చేస్తున్నది మొదటి తరం గ్రామీణ ప్రాంత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేద విద్యార్థులే కాబట్టి ఈ పరిస్థితులను దృష్ట్యా విద్యార్థులకు ఒక సంవత్సరం గడువు పెంచాలని పీహెచ్డీ విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్ మూర్తి, తొప్పెట్ల ప్రవీణ్ కుమార్, రవి, చందు, అరుణ్ ఆదివాసీ షాగంటి రాజేష్ ఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్ వెంకన్న, క్రాంతి, రవీందర్, నరేష్విద్యార్థులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయాలి

- శబ్ద సౌందర్యాన్ని పరిచయం చేసే భాగ్యం అందరికీ దక్కదు
- మంత్రి కొండా సురేఖ
- వినికిడి లోపాన్ని అరికట్టేందుకే అవగాహన సదస్సు
- ఎండి, డా. కెఆర్. మేఘనాథ్





నవతెలంగాణ-బంజారహిల్స్

వినికిడి లోపం, చెవి వినికిడి సంరక్షణ యొక్క కీలకమైన ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ప్రతి ఏడాది నిర్వహిస్తోన్న ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని మాఈ.ఎన్.టి. సగర్వంగా జరుపుకుందని ఎండి, డా. కెఆర్. మేఘనాథ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేసే వినికిడి సమస్యను పరిష్కరించడానికి నివారణ చర్యల ద్వారా అరికట్టవచ్చని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సోమవారం జూబ్లీహిల్స్‌లోని మా ఈఎన్‌టీ ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన 'భవిష్యత్ వినండి' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై పోస్టర్ని ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ.. శబ్ద సౌందర్యాన్ని పరిచయం చేస్తునే వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేసే మాటలను నేర్పే అత్యాధునిక సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రజలకు సేవ చేసే ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుదని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందలానే తపనతో ఆరోగ్యశ్రీకీ శ్రీకారం చుట్టారనీ గుర్తు చేశారు. ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రివర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని ఆరోగ్యశ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విషయాన్ని ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు. డాక్టర్ మేఘనాథ్ మాట్లాడుతూ.. వినికిడి లోపాన్ని అరికట్టేందుకే ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. కాక్లియర్ ఇంప్లాంట్ ప్రోగ్రామ్ అనేది ప్రతి వ్యక్తి, తమ సామర్థ్యాలతో సంబంధం లేకుండా, శాశ్వత ప్రభావాన్ని సృష్టించడానికి వ్యక్తులు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి శక్తిని అందించే ఈ అసాధారణ జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తూ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, ప్రతి ఒక్కరినీ శబ్ద సౌందర్యాన్ని పరిచయం చేసే అవకాశం ఇవ్వటం గొప్ప విశాయమని పేర్కొన్నారు. శబ్ద సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే భాగ్యం అందరికీ దక్కదని ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవంతంగా 700కి పైగా శాస్త్ర చికిత్సలు పూర్తి చేసుకున్న సందర్భంగా జీవితాలను మార్చగలవనే లక్ష్యంతో 2001లో తమ కార్యకలాపాలను ప్రారంభించిన సంస్థ కాక్లియర్ ఇంప్లాంటేషన్, శ్రవణ చికిత్సలతో అనేక కుటుంబాల జీవితాలను మార్చిందని అన్నారు. కాక్లియర్ ఇంప్లాంట్లు పొందిన అనేక మంది పిల్లలు విద్యాపరంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి సహాయపడిందనీ అన్నారు. పేద వర్గాలకు తమ సేవలను విస్తరిస్తుందనీ, ఇక్కడ 4 వేల కంటే ఎక్కువ మంది రోగులు ఉచిత ఈఎన్‌టీ స్క్రీనింగ్ చికిత్స పొందారనీ మా గ్రూప్ చైర్‌పర్సన్ సునీత కుమార్ తెలిపారు.

వెయ్యి మంది విద్యార్థినిలతో మహిళా దినోత్సవం




- కివి ఇషా ఫౌండేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఈ నెల 7న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రివి ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'బాలికా రక్షణ ఉద్యమం' అనే కార్యక్రమాన్ని వెస్ట్ మారెడ్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించనున్నట్టు ఫౌండేషన్ వాలంటరీ కె. వేదకీర్తి తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సరితా సింగ్, బ్లేస్సి, దిశా వైష్ణవ్, అనఘ, దీపక్ సింగ్‌లతో కలసి దానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం బాలికల హక్కులు, మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తూ, శారీరక మానసిక ఆరోగ్యం అనే రెండు అంశాలపై ప్రాధాన్యనిస్తూ, సమాజ అభివృద్ధిలో మహిళల శక్తిని ప్రోత్సహించడానికి ఇది పూర్తిగా మద్దతనిస్తుందన్నారు. తెలంగాణ జానపద నృత్య ప్రదర్శన కూడా చేయనున్నట్టు తెలిపారు. ఇది లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అండ్ హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ స్థాయికి ప్రయత్నించనుందనీ తెలిపారు. బాలికలు బలంగా ఎదగాలి అనే సందేశాన్ని ప్రజలకు చేరవేసి, బలమైన సమాజం బలమైన మహిళల ద్వారానే సాధ్యమనే అంశాన్ని పరిగణంలోకి తీసుకొని వెయ్యి మంది విద్యార్థినులతో అవగాహన సదస్సు నిర్వహించానున్నట్టు ప్రకటించారు.

విద్యారంగం డిజిటల్ విద్యావిధానాన్ని అందిపుచ్చుకుంది

- ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ. బాలక్రిస్టా రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు కోసం జరిగే మూల్యాంకన ప్రక్రియలో అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో 'న్యాక్ అక్రిడిటేషన్, అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ త్రూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ డిజిటల్ లెర్నింగ్' అనే అంశంపై మూడు రోజుల కార్యశాలను ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరంతో కలిసి ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.బాలకృష్టా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పదమూడు వందలకుపైగా అధ్యాపకులు హాజరైయ్యారు. వారిని ఉద్దేశించి ప్రొ. బాలకిష్టారెడ్డి ప్రసంగించారు. ఆధునికత కారణంగా విద్యారంగంలో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా సంప్రదాయ విద్యాసంస్థలు సాంకేతికను అందిపుచ్చుకుని కాలానుగుణంగా మారాలని సూచించారు. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ ఫలితాలను మనం చూస్తున్నామన్న ఆయన ఆ తర్వాత వచ్చిన కొవిడ్ సంక్షోభం విసిరిన సవాళ్లను అధిగమించి, విద్యారంగం డిజిటల్ విద్యావిధానాన్ని అందిపుచ్చుకుందని అన్నారు. అధ్యాపకులు సైతం ఆధునికత సహకారంతో విద్యార్థులకు నైపుణ్యాలను అందించాల్సి ఉందని గుర్తు చేశారు. ఈ మూడు రోజుల జాతీయ కార్యశాల ద్వారా ఓయూ పరిధిలోని ప్రతి అధ్యాపకుడికీ న్యాక్ ప్రక్రియను పరిచయం చేయటం, న్యాక్ మూల్యాంకనానికి సన్నద్ధం చేస్తున్నామని ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం అన్నారు. న్యాక్ అక్రిడిటేషన్ నాలుగో సైకిల్‌కు ఈ కార్యశాల ఉపయోగపడుతుందని, విద్యారంగంలో వస్తున్న డిజిటల్ సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన సన్నద్ధతను అందిస్తుందని ఆయన వివరించారు. ఇందుకు నైపుణ్యాధారిత విద్య, ఇంటర్న్‌షిప్స్, అంకురాల ఏర్పాటు, పరిశ్రమలతో కలిసి పనిచేయటం, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ దృక్పథాన్ని కొనసాగిస్తూనే అంతర్జాతీయ సంస్థలతో పరస్పర అవగాహనా ఒప్పందాలు చేసుకోవటం ద్వారా ప్రపంచ స్థాయి విద్యా విధానాలను అందింపుచ్చుకోవచ్చని వివరించారు. రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు అప్‌డేట్ అయ్యేందుకు ఈ కార్యశాల ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొపెసర్స్ పాల్గొన్నారు.

> విద్యా రంగంలో మార్పులకు అనుగుణంగా, సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా దినోత్సవం 2025 వేడుకల పోస్టర్‌ను కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇంజులరెడ్డి , సునీతజోసి, కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 6,7, 8 తేదీలలో క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వ శారీరక విద్య కళాశాల (ఆట స్థలంలో) నిర్వహించనున్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా మహిళా చైర్‌పర్సన్ ఇంజులా రెడ్డి, పావని, డాక్టర్ సునీత జోషి, డాక్టర్ అమరావతి, జ్యోతి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కష్ణ యాదవ్, అసిస్టెంట్ అధ్యక్షులు, ఆశన్న, సెక్రెటరీ ఖాదర్, జాయింట్ సెక్రెటరీ శ్రీరామ్, జాయింట్ సెక్రటరీ జి వెంకటరమణారెడ్డి, బీసీ వెల్ఫేర్ నుంచి అపర్ణ, సంధ్య, నాగలక్ష్మి, స్నేహా, ఎమ్మార్వో సునీత తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి 119 దరఖాస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో ప్రజల నుండి 119 దరఖాస్తులు అందాయని ఆయన తెలిపారు . అట్టి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజావా ణిలో గృహ నిర్మాణ శాఖకు 48, పెన్షన్ 37,రేషన్ కార్డ్స్ 4,ఇతర శాఖలకు సంబంధించినవి 30 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్స్ కదిరివన్ పలని, డాక్టర్ జి. ముకుంద రెడ్డి,డిఆర్ఓ ఈ. వెంకట చారి, ఆర్డీఓ సాయిరాం, జిల్లా అధికారులు పవన్ కుమార్, కోటాజీ, డి ఎం హెచ్ ఓ వెంకటి, ఎల్ డి ఎం సుబ్రహ్మణ్యం, రాజేందర్ ,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగించుకోవాలి

- మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి

నవతెలంగాణ - మేడ్చల్

ఎల్ఆర్ఎస్ పథకాన్ని మేడ్చల్ మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ బి.నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్దీకరణకు 2020 సంవత్సరములో రూ.1000 చెల్లించి ఎల్ ఆర్ఎస్ కోసం రిజిస్టర్ చేసుకున్న లే అవుట్లు, ప్లాట్ల యజమానులు మార్చి 31 2025లోగా పూర్తి ఫీజు చెల్లించడం ద్వారా 25శాతం రాయితీ పొందవచ్చన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 28జారీ చేసిందని పేర్కొ న్నారు. ఫీజు చెల్లింపుల కోసం మున్సిపల్ కార్యాలయం లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. సెలవు రోజులలో సైతం హెల్ప్ డెస్క్ సేవలు అందుబాటులో ఉంటుంది కనుక దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ గురించి ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తుదారులు పూర్తి వివరాలకు కోసం ఈ నెంబర్లను 6281453929, 9866796368 88865 89563 సంప్రదించవచ్చని తెలియజేశారు.

వివాహిత అనుమానస్పద మృతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మలక్‌పేటలోని జమున టవర్స్‌లో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా పరకాలకు చెందిన విజయలక్ష్మి చిన్న కూతురు శిరీష(32)కు నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంటకు చెందిన వినయ్‌తో ఆరేండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేండ్ల కూతురు ప్రిన్సి ఉంది. ప్రస్తుతం వీరి కుటుంబం మలక్‌పేటలోని జమునా టవర్స్‌లో నివాసం ఉంటున్నది. కాగా, ఆదివారం రాత్రి శిరీషకు ఛాతిలో నొప్పి వచ్చిందని చెప్పి సమీపంలోని ఆస్పత్రికి వినయ్ తరలించారు. అక్కడ శిరీషను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందిందని నిర్ధారించారు. దీంతో శిరీష కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని తమ స్వగ్రామం దోమలపెంటకు తరలించేందుకు సిద్ధమయ్యాడు. అయితే అనుమానంతో శిరీష కుటుంబసభ్యులు మలక్‌పేట్ పోలీసులను ఆశ్రయించారు.

కేసు నమోదు చేసిన పోలీసులు, శిరీష మృతదేహాన్ని ఉస్మానియా మార్చు రీకి తీసుకు రావాలని వినయ్ కి చెప్పారు. దీంతో శిరీష మృతదేహాన్ని అతను ఆస్పత్రికి తీసుకురాగా పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు పోలీసులు. శిరీష మృతికి కారణమైన వినయ్ ని కఠినంగా శిక్షించాలని ఆమె కుటుంబ సభ్యులు కోరుతున్నారు. శిరీష మృతిపై పోస్ట్ మార్టం రిపోర్ట్ కీలకంగా మారింది.

CHANG OF NAME

I, **GUNDEGANI SWETHA (old name) D/o PANJALA VENKATAYA** 18-127-01/822 G-FLOOR MAA BHAVANI ENCLAVE PERZADIGUDA HYDERABAD 500098 TG I have changed my name as **DARA SANDHYA**

PUBLIC NOTICE

The General Public are hereby Informed that my client M/s. ABODE ELITE PROJECT and 3 others has entered into an agreement of sale to purchase agriculture land in part of Sy. No. 176 admeasuring Ac. 0.10.64 gts or equivalent to 1287.44 or equivalent to 1076.46 Sq. Meters (Out of 1589.94 Sq.Yards), Situated at IBRAHIM BAGH Village, Golconda Mandal, Hyderabad, Telangana State, and bounded by: NORTH: Neighbours's Land, SOUTH: 40'-0 Wide Road, EAST: Neighbour's Land, WEST: Neighbour's Land, belongs to 1. Smt. Naram Sangeetha W/o. Late Naram Koteshwar Rao, 2. Naram Vaishnavi D/o. Late Naram Koteshwar Rao, 3. Naram Vishal S/o. Late Naram Koteshwar Rao and Paid with Substantial Part Sale Consideration, My Client is intending to obtain Registered Sale deed from the above-named owners by paying balance sale consideration. In case anybody has got any objection to the above sale transaction or any claim of whatever nature over the above- mentioned land, they may contact me with supporting documents within seven days from the date of publication of this notice otherwise, my client will proceed with the sale transaction treating the said land is free from third party claims, any objections or claims made thereafter shall not be binding on my client.

Sd/- K. Rajeshwar Reddy,
Advocate
Plot No. 87, Vinayak Nagar Colony, Manikonda, Hyderabad. Ph. No. 9948076142,
Email ID: kotarajesh71@gmail.com

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE-cum-VI ADDL. J.M.F.C. MEDCHAL-MALKAJGIRI DISTIRCT: UPPAL, AT: L.B.NAGAR
O.S.No.728 of 2024

Between:-
Basani Vikaram Preetham Reddy ...Plaintiff
AND
1.The Thahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District, at Uppal,
2.All Concerned ...Defendants

To
All Concerned,
Please take notice that the above named Plaintiff filed the above O.S. to declare the plaintiff as Legal Heirs of late Basani Bala Showri Reddy, who died on 21-05-2024 and the matter is posted to 11-03-2025 for appearance and counter if any of any concern, as such if any person/s having any objections, they may appear before this Court on 11-03-2025 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided by setting you ex-parte.

// By order of the Court //
M/s.Dr.A.NARASIMHA RAO
Advocate
Flat No.503, Sri Sai Residency, Prashanthnagar, Vanasthalipuram Hyderabad. Cell: 9848047426.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.604 of 2023

Between:
Canara Bank, N.S.Road Branch, Hyderabad ...Plaintiff
And
Sri S.Srinivasulu Reddy and another ...Defendant-1

To
1.Sri S.Srinivasulu Reddy S/O S.Nagi Reddy, aged about 60 years, Occ: Employee, R/o H.No.3-118/1, Near Old Grampanchayat, Badangpet, Hyderabad-500058 (R.R.Dist.,).
PH NO: 9291213820.
Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.1,99,101/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 26th March, 2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.VENUGOPALA RAO
ADVOCATE
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4 SRL COLONY, KOTHAPET, HYDERABAD, Cell:98492 64568

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల సబ్ స్టేషన్ పరిధిలోని 4వ దశ పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం 11కేవీ ఫేస్ 4 ఫీడర్ జీడిమెట్ల సబ్ స్టేషన్ 2 నుంచి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కృష్ణ తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాంలో భాగంగా.. మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులందరూ విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL., METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI COURTS, Uppal, AT: L.B.NAGAR
O.S.No.437 of 2022

Between:
Canara Bank, JSN Colony Branch, R.R.Dist., ...Plaintiff
And
Sri Kolla Satish Kumar ...Defendant

To,
Sri Kolla Satish Kumar S/o K.Narsing Rao, aged about 38 years, Occ: Business, R/o H.No.1-1-32/2236, Sai Baba Nagar,Kapra, R.R.Dist-500062.
PH NO: 9966651887.
Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.3,22,731/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 18th March, 2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.VENUGOPALA RAO
ADVOCATE
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4 SRL COLONY, KOTHAPET, HYDERABAD, Cell:98492 64568

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT :: AT: KUSHAIGUDA
G.W.O.P.NO. 4 OF 2025

Between :
Sri.Aripaka Venkata Pavan & Others ...Petitioners
AND
All Concerned ...Respondent

NOTICE

To, whomsoever it may concern.
The general public are hereby informed that the above named Petitioners filed the above Petition Guardians and Wards Act, seeking permission of the court to sell the minor's property, i.e., all that House No. 9-169/4/5/3, Ground + 2 Floors Building, Plot no. 105, admeasuring 266 Sq.yards or 243.23 Sq.mtrs in Sy. No.572, 573, 574 part situated in Maruthi Nagar Colony, Shiva Reddy Guda, Ghatkesar Municipality and Mandal, Medchal-Malkajgiri District, and the said matter is posted to 18.03.2025 for appearance of objections, if any by anyone in the above case and therefore make it convenient to appear before the above Hon'ble Court at 10.30 am on 18.03.2025 either in person or through an advocate duly instructed by you, in case of failure to appear on the said date, the matter will be decided on merits in your absence.

(By ORDER OF THE COURT)
M/s.KAVADI NARESH
B.Naveen Varma
B.Vincent Jaya Raj
A.Y.Swamy
Advocates
Office : H.No. 9-22, Opp SBI, Ghatkesar Municipality, Medchal Malkajgiri District, Telangana – 501301.
Cont. 9848234011

PUBLIC NOTICE

The general public is hereby informed that my client M/s.MAC PROPERTIES # 2-16-90, Ground Floor, Prashanth Kuteer, Road No.2, Prashanth Nagar, Opp: SBI, East Kalyanpuri, Uppal, Hyderabad, is intending to purchase the below schedule property from its lawful owner i.e., Brothers of St. Gabriel Educational Society, authorized (represented) by the Mr.K.M. Joseph S/o. C.T. Mathew. If anybody is having any objection, claim, interest, dispute regarding the schedule property or transaction, such person may contact the undersigned with evidence of such claim/objection within 7 days from the date of publication of this notice, failing which my client will proceed with for purchasing of the said property and thereafter no claim/s will be entertained.

SCHEDULE OF PROPERTY
Agricultural Land to an Extent of Ac.16-00 Gts in Sy.No.51/a/e/u, Pigilipur Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by: North: Village Boundary & Part of Vendor's land, South: Existing 40 ft Road & GP Layout in SyNo. 51, East: Road & Horizon Hills GP Layout in Sy.No. 51, West: Part Village Boundary and Part Vendor's land.

Sd/- B.A.PRAKASH REDDY.
ADVOCATE
H.No. 8-5-283/205,
MADHAVANAGAR COLONY,
KARMANGHAT,
HYDERABAD.
9247184648

గౌరవ నీయులైనా సీనియర్ సివిల్ జడ్జి చేవేళ్ళ, రంగారెడ్డి జిల్లా
I.A.No. 210 OF 2020
IN
O.S.No. 25 OF 2022

మధ్యన
విజయలక్ష్మి ....వాది
మరియు
ఎస్. నర్సింలు మరియు ఇతరులు ....ప్రతివాదులు

శ్రీయుత
R3. లింగాల శోభ భర్త ఎల్ రవీందర్, వయస్సు 32 సం॥లు వృత్తి గృహిణి, నివాసం ఇంటి నెం. 12-6-2/134, వి.వి. నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్.
R6. గౌతమ్ చంద్ తండ్రి శ్రీ ఇందెర్మల్, వయస్సు 63 సం॥లు వృత్తి వ్యాపారం,
R7. లలిత్ కుమార్ తండ్రి : గౌతమ్ చంద్, వయస్సు : 40 సం॥లు వృత్తి : వ్యాపారము, ఇద్దరి నివాసం హౌస్.నెం. 3-5-855/10, హైదర్‌గూడ, హైదరాబాద్.
R8. ఎండి. అబ్దుల్ శకీల్ తండ్రి అబ్దుల్ సత్తార్, వయస్సు 48 సం॥లు వృత్తి : వ్యాపారము, నివాసము : 11-3-608/11, హబీబ్‌నగర్, మల్లేపల్లి, హైదరాబాద్.
R9. సయ్యద్ వజీఉద్దీన్ ఘెరి తండ్రి సయ్యద్ యూసుఫుద్దీన్ ఘెరి, వయస్సు : 39 సం॥లు, వృత్తి : వ్యాపారము, నివాసము : 9-4-61/ఆ/17/1, మహారాజ్ కాలనీ/టోలిచౌకి, హైదరాబాద్
R10. మంగిలిబై భర్త ఒక చౌదరి, వయస్సు 59 సం॥లు వృత్తి : గృహిణి, నివాసం హౌస్.నెం. 1-04-35/9/1/డి/1 పోచమ్మ బస్తీ, మసబ్‌ట్యాంక్, ఆసిఫ్‌నగర్, హుమాయూన్ నగర్, హైదరాబాద్.
R11. తులసిబై భర్త రాంలాల్ చౌదరి, వయస్సు : 44 సం॥లు వృత్తి : గృహిణి, నివాసం హౌస్.నెం.1-16-2-333/1, 2వ అంతస్తు, సత్యనారాయణస్వామి కాలనీ, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్
R12. తారదేవి భర్త గణేష్ లాల్ చౌదరి, వయస్సు : 38 సం॥లు వృత్తి : గృహిణి, నివాసం : హౌస్.నెం. 8-3-230/ఎ/1, ఫ్లాట్‌నెం.1, వెంకటగిరి, ఎపిఎస్ఎఫ్‌సి ఆఫీసర్ కాలనీ, యూసుఫ్‌గూడ, హైదరాబాద్
R13. రేఖా చౌదరి భర్త సోమ్‌ప్రకాష్ చౌదరి, వయస్సు 32 సం॥ లు వృత్తి గృహిణి, నివాసం : హౌస్.నెం. 10-4-35/9/1/డి/1 పోచమ్మ బస్తీ, మసబ్‌ట్యాంక్, ఆసిఫ్ నగర్, హుమయూన్‌నగర్,హైదరాబాద్.
R14. రేఖా చౌదరి భర్త సోమ్‌ప్రకాష్ చౌదరి, వయస్సు 32 సం॥ లు వృత్తి గృహిణి, నివాసం : హౌస్.నెం. 8-3-230/ఎ/1, ఫ్లాట్ నెం. 1, వెంకటగిరి,, ఎపిఎస్ఎఫ్‌సి ఓఫ్ఫీసెర్స్ కాలనీ, యూసుఫ్‌గూడ హైదరాబాద్
R15. పాలంకి కవిత చౌదరి భర్త సరేందర్ చౌదరి, వయస్సు : 27 సం॥లు వృత్తి : గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం.91,ఎస్.ఎస్ కాలనీ ధనలక్ష్మి స్టోర్, కెపిహెచ్‌బి కూకట్‌పల్లి, హైదరాబాద్.
R16. ఎండి. ఖాజా తండ్రి ఎండి.హుస్సేన్, వయస్సు : 55 సం॥లు, వృత్తి : వ్యాపారం
R17. ఎండి అంజాద్ తండ్రి ఎండి ఖాజా, వయస్సు: 33 సం॥లు, వృతి: వ్యాపారం, ఇద్దరి నివాసం. ఇ.నెం. 13-6-437/ఎ/36/36/7, ఇందిరా నగర్, ఖాదర్ బాఘ్, గోల్కొండ, హైదరాబాద్
R18. శేహెద అబ్బుల్ల భర్త ఎండి అబ్బుల్ల, వయస్సు 52 సం॥లు, వృతి: గృహిణి, నివాసం: ఇ.నెం. 13-6-431/ఇ/1 మొఘల్ నగర్, కార్వాన్, కుల్సుంపుర, హైదరాబాద్.
R21. షాహెరా బేగమ్ భర్త శైక్ షంషుద్దమ్, వయస్సు: 42 సం॥లు, వృతి: గృహిణి, నివాసం: ఇ.నెం. 6-1-522/16, బిబిర్ నగర్, ఖైరతాబాద్, హైదరాబాద్.
R22. విట్టల్ రాయ్ తండ్రి లేట్ తుకారం, వయస్సు: 33 సం॥లు వృతి వ్యాపారం, నివాసం, ఇ.నెం.13-6-919, బంజర్వది, కార్వాన్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్.
R23. జి. సాయినాథ్ తండ్రి గౌలికార్ దశరథ్, వయస్సు: 31 సం॥లు వృతి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 13-4-590/ఎ/17, దర్యాబాఘ్, కార్వాన్, హైదరాబాద్.
R24. జబీన్ సుల్తానా భర్త ఎండి. కుతుబుద్దీన్, వయస్సు: 49 సం॥లు వృతి: గృహిణి, నివాసం: ఇ.నెం.12-2-37/ఎ/4, మురద్ నగర్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్.
R27. ఇఫ్రత్ బేగమ్ భర్త అబ్దుల్ నయీమ్, వయస్సు: 31 సం॥లు వృతి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం. 96, ఇంద్ర రెడ్డి నగర్ కాలనీ పిరంచెరువు, గోల్కొండ దొంగ హుస్సైన్ షవాలి, హైదరాబాద్.
R29. డా॥. యాసిన్ ఫాతిమా భర్త ఎండి దావూద్ అహ్మెద్, వయస్సు: 34 సం॥లు, వృత్తి డాక్టర్, నివాసం: ఇ.నెం. 9-4-134/34, అరుణ కాలనీ, తొలిచౌకి, గోల్కొండ, హైదరాబాద్,
R30. సయ్యద్ మొహిన్ తండ్రి సయ్యద్ ఖాజా, వయస్సు: 26 సం॥లు, వృతి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 8-1-399/29, జానకి నగర్ కాలనీ, నియర్ శృహ్ మస్జిద్, శైక్పేట్, గోల్కొండ, హైదరాబాద్.
R31. మిర్ మహమ్మద్ అలీ ఖాన్ తండ్రి మిర్ ఆజం అలీ ఖాన్, వయస్సు: 33 సం॥లు, వృతి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 19-2-21/23/22/1, భారత్ నగర్, కల పథేర్, చార్మినార్, ఫలక్నుమ, హైదరాబాద్.
R32. సయ్యద్ మొయిజ్ తండ్రి సయ్యద్ ఖాజా, వయస్సు: 26 సం॥లు, వృతి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 8-1-399/29, జానకి నగర్ కాలనీ, నియర్ శృహ్ మస్జిద్, శైక్పేట్, గోల్కొండ, హైదరాబాద్.

పైన తెలిపిన వాది గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ చేవెళ్ళ కోర్టులో ప్రతివాదులు పైన Suit For partition and separate possession దావా, భూమి సర్వే నెంబర్ 83/ఆ విస్తీర్ణం ఏకరములు 4-08 గుంటలు, మరియు సర్వే నెంబర్ 81/ఇ1 విస్తీర్ణం ఏకరములు 6-07 గుంటలు, మల్లాపూర్ గ్రామము, చేవెళ్ళ మండలము, రంగారెడ్డి జిల్లాలో కలదు. ఇట్టి భూమి పైన తెలిపిన వాది దావా వేసియున్నారు. అందులో మిమ్మల్ని ప్రతివాదులు నెంబర్ గా చేర్చియున్నారు. గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం I.A.No. 210 of 2020 in O.S. No.25 OF 2022 తమరి హాజరుకై తేది: 17-03-2025 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేదా కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

// కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది //
శ్రీ పి. సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్
ఇ.నెం.4-2-879/10/1, నియర్ గౌతమి జూనియర్ కాలేజీ, వికారాబాద్ మున్సిపాలటీ & టౌన్, వికారాబాద్ జిల్లా.
ఫోన్: 9440356499

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL., METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI COURTS, Uppal, AT: L.B.NAGAR
O.S.No.75 of 2023

Between:
Canara Bank, Nagole Branch, R.R.Dist., ...Plaintiff
And
M/s Sri Durga Enterprises ...Defendant

To
M/s Sri Durga Enterprises, Represented by its Sole Proprietor Sri A.Srikanth S/o A.Anji Reddy, aged about 29 years, Occ: Business, R/O 2-3-385/1/1, Road No.4, Srinagar Colony, Nagole, R.R.Dist-500068.
PH NO: 8179706105.
Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.2,23,142/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 18th March, 2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.VENUGOPALA RAO
ADVOCATE
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4 SRL COLONY, KOTHAPET, HYDERABAD, Cell:98492 64568

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.691 OF 2024

Between:
Sametla Umakanth and 2 others ...Plaintiffs
AND
The Tahsildar, Musheerabad Revenue Mandal, and another ....Defendants

To,
All concerned (D2)
Please take notice that the Plaintiffs have filed the above suit for Declaration of legal heirs to declare the Plaintiffs are legal heirs of deceased Sametla Pandu Rangam and Sametla Amrutha, for the purpose of legal status only and the matter is posted for the any claims/objections from all concern. Hence if any person(s) is/are having any claims/objections they may appear before this Hon'ble Court on 19/03/2025 at 10:30 either in person or through an Advocate, duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in Ex parte.

(By order of the Court)
Sd/-
KOTLA SUDHAKAR
(Advocate & Associates)
H.No.13-18-78/A/F1, Flat No.F1, Kamala Nivas Kamala Nagar, V.V Nagar Road, Gaddiannaram, Saroornagar, Hyderabad, 500060
(M) 9390626508

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 43 OF 2023

Between:
UNION BANK OF INDIA
Mehdipatnam Branch ...Plaintiff
AND
Mr. BOYA VENKATESH ...Defendant
To
Mr. BOYA VENKATESH
W/o Boya Darma Rajulu
Aged About 27 Years,
Occ Busines
R/o. H.no. 13-3-1050/23/A
S Nagar, Jiyaguda
Hyderabad-500 006
....Defendant
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **05-03-2025** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-MOMIN MOHAMMED RAFIQ,
ADVOCATE
Flat No.103, First Floor, 1-1-694/103, M.G. Castle, Gandhi Nagar, Hyderabad-500080.

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE SANGA REDDY DISTRICT, AT: SANGA REDDY
O.S.No.287 OF 2025

Between:
Smt.Venu Gopal Naidu Bhanumathi & Others ...Plaintiffs
And
Tahsildar, Patancheru Mandal & Others ...Defendants

To,
ALL CONCERNED ...Defendant No. 4
That the above named Plaintiffs have filed the above Suit seeking permission of the Hon'ble Court to declare Plaintiffs are the Legal Heirs of Late Raman Naidu Venu Gopal to succeed his Estate i.e., Suit Schedule Property House bearing No.9-35/9/2 on Plot No. 84/Part, Adm 147 Sq.Yds or 122.90 Sq. Mts in Sy No.9, situated at Muthangi Village, Patancheru Mandal, Sanga Reddy Dist. The above said case is posted on 09-04-2025 for the objections and claims of all the concerned to appear before the above said Court on 09-04-2025 at 10.30 a. m and to submit their objections/claims if any to the Hon'ble Prl Senior Civil Judge, Sanga Reddy District, at Sanga Reddy. If no objection received, the Hon'ble Court will pass the Order as per law.

(By Order of the Court)
U.Venkateswara Rao
Advocate,
Plot No. 813, Vivekananda Nagar, Kukatpally, Hyd - 72
Cell: 98480 24373,

BEFORT THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, SANGAREDDY
IN
CC NO. 02/ 2025

Between
Smt. Raghu Hemalatha. ...Complainant
AND
1. M/s Bharati Builders India Pvt. Ltd. & Others
2. Sri Dupati Nagaraju, S/o Tirupathaiah,
3. Sir. M. Siva Rama Krishna, S/o M. Raja Rao, ...Opposite Parties

NOTICE

To,
1. M/s Bharati Builders India Pvt ltd. (CIN: U70200TG2021PTC150306), Registered Office: Plot No. 216, Lamba Trendz Unity, Kavuri Hills, Guttala Begumpet, Hyderabad-500033 Telangana ...Opposite Party No.1
(Representatives by the Directors/ Opposite Parties Sl.Nos 2&3
Please take notice in the above case the complainant filed the above complaint under section 35 of Consumer Protection Act against Opposite Parties Nos.1,2,&3. And the said matter is posted to 13/03/2025 at 10.30 am for your personal appearance before the above court. You should persent before the Hon'ble District Consumer Forum on the above mentioned Court and date and time either in person or through an authorized representative Failing which, the matter will be heard and decide ex-parte as per law.

(By order of the Hon'ble Forum)
T.BUCHAIAH
B.BALAWANTHA
Advocate
Sangareddy
Cell: 9966610356

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 1852 OF 2021

Between:
UNION BANK OF INDIA
Asifnagar Branch, ...Plaintiff
AND
NENAVATH SOMULA ...Defendant
To
NENAVATH SOMULA
S/o. N. BOJYA
Aged About 35 Years,
Occ: Business,
R/o. H.no. 3-3-105/3,
Erraboda, Upperpally.
Rajendra Nagar,
R.r. District-500 048
...Defendant
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **10-03-2025** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-MOMIN MOHAMMED RAFIQ,
ADVOCATE
Flat No.103, First Floor, 1-1-694/103, M.G. Castle, Gandhi Nagar, Hyderabad-500080.

IN THE COURT OF THE HON'BLE IX ADDL.DIST.JUDGE R.R.DIST AT:L.B.NAGAR
I.A.No.1120 of 2022
In
O.S.No.1599 of 2022.

BETWEEN:
L.Chandra Prakash and another ...PETITIONERS/PLAINTIFFS
AND
Krishnaiah and others ...RESPONDENTS/DEFENDANTS

NOTICE

To
Balamani W/o.Ramnivas R/o.H.No.2-1-75 Nallakunta Hyderabad-44
Take notice that the above named Petitioners/Plaintiffs filed the above suit for Partition and along with Injunction Petition also. The Petition is coming for your appearance and Counter on 18-3-2025 at about 10-30 A.M in the above Hon'ble court. If you are failed to appear on the said date and time before the court either in person or through an Advocate, the matter will be decided on the material available in the file.

//BY ORDER OF THE COURT
S.N.CHARY,
SADITHY A AND
A.LAXMINARAYANA
ADVOCATES,
D.No.48-559 Ganesh Naar Chintal, HYDERABAD

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT AND SESSNIONS JUDGE: AT BHONGIR
I.A.No. 709 OF 2024
IN
G.W.O.P.No. 13 OF 2023

Between:-
Nomula Venkat Ram Reddy ...Petitioner/Aggrieved party
AND
Nomula Kundan Reddy and another ...Respondents/petitioners.

To
1.Nomula Kundan Reddy S/o. N.Upender Reddy, Aged about 9years, Occu: Student Minor Represented by his mother Smt. Nomula Shilpa @ Mekala Shilpa W/o.Nomula Upender Reddy, Aged about 34 years , Occu:House wife, R/o.H.No.1-3-30, Kothapet Village, Saroornagar, Hayathnagar, GSI (Sr) Bandlaguda, Ranga Reddy District -500 068
2.Smt.Nomula Shilpa @ Mekala Shilpa W/o. Nomula Upender Reddy , Aged about 34 years , Occu:House wife, R/o.H.No.1-3-30, Kothapet Village, Saroornagar, Hayathnagar, GSI(Sr) Bandlaguda, Ranga Reddy District -500 068 ...Respondents/petitioners
*****
Take notice that the above named Petitioner/Aggrieved party field the above said petition to review the order in G.W.O.P.No.13/2023 Date d:18-4-2024 and the said I.A is posted on 13-03-2025 at 10-30 A.M for your appearance. As such you the above named addresses shall appear before the above court on above said date through person or through your pleader, otherwise the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
A.GOVINDA REDDY
CHEGURI AILAIAH
ADVOCATES, BHONGIR
Cell: 9542471441
Counsel for the Petitioner/Aggrieved party

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
Execution Petition No.191 of 2024
IN
Original Suit No. 197 of 2021

Between:
Smt.Krishnaveni Mone ...Decree Holder
A N D
M/s.Adhwik Wellness and others ...Judgment Debtors

NOTICE TO SHOW-CAUSE WHY EXECUTION SHOULD NOT ISSUE

To,
1.M/s. Adhwik Wellness (A Unit of Tantra) 1 st Floor, Jyothi Celesta Building, Above CI Gusta Restaurant, Kavuri Hills, Hyderabad, rep. by its Proprietor T.Durga Vijay Kumar. ...JDr-1
2.T.Durga Vijay Kumar, S/o.Mr. T.Koteswara Rao, Aged about 40 years, Occ: Business, R/o.6-10-148/41/1, Plot No.97, Sai Nagar, Balanagar, Hyderabad – 42. Proprietor of M/s. Adhwik Wellness. ...JDr-2
Whereas Smt.Krishnaveni Mone has made Application in this Court for Execution of Decree in Suit No.197 of 2021. On the contention that the said Decree has been transferred to her by assignment or without assignment this is to give Notice that you are to appear before this Court on the day 20 th of March 2025 to Show-Cause why Execution should not be granted.

SCHEDULE OF PROEPRTY
All that is an independent house in a 600 sqyds land with a built up area admeasuring 4000 sq.ft of the premises bearing Plot No.288-A, M.L.A.Colony,Road No.12, Banjara Hills, Hyderabad and bounded by
NORTH : Road,
SOUTH : Open Land,
EAST : Plot No.287-A,
WEST : Plot No.289-A

// BY OR DER OF THE COURT//
M.R.N. REDDY,
Advocate,
203, Jagannadh Residency, Vidyanagar, Hyderabad-44.
(Phone) 040 – 27618498,
(M) + 91 94402 46447.

మహారాష్ట్రశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, ఒంగోలు.
O.S.NO.53/2024

కొప్పోలు రామరావు ...వాది
మరియు
ముచ్చు రమణమ్మ మరియు ఒకరు..... ...ప్రతివాదులు

To,
(D1) ముచ్చు రమణమ్మ భర్త లేటు సుబ్బారావు, సుజా ఎలైజన్, బి.బ్లాక్, 413-మధురానగర్, ప్రశాంతి హీల్స్, భూమి సూపర్ మార్కెటు దగ్గర, నిజాంపేట, హైదరాబాదు.
(D2) ముచ్చు శివప్రసాద్, తండ్రి లేటు సుబ్బారావు, సుజా ఎలైజన్, బి.బ్లాక్, 413-మధురానగర్, ప్రశాంతి హీల్స్, భూమి సూపర్ మార్కెటు దగ్గర, నిజాంపేట, హైదరాబాదు.

నోటీసు

పై నెంబరు సివిల్ దావాలో మీరు 1 మరియు 2వ ప్రతివాదులు అయిఉన్నారు. మీయొక్క నోటీసు జారీ చేయు నిమిత్తం తేదీ. 24-03-2025 కి వాయిదా అయిఉన్నది. కావున ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా కాని, అడ్వొకేటు ద్వారాకాని, పై కోర్టువారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజే యటమైనది.

//కోర్టువారి అనుమతితో//
ఒంగోలు,
తేది:03-03-2025.

ఇట్లు,
పరుచూరి లక్ష్మీకుమారి
కూనం హేమంత్ కుమార్
పిటీషనర్ తరుపు న్యాయవాదులు,
ఒంగోలు. ప్రకాశం జిల్లా.

BEFORE THE CHAIRMAN CONSUMER DISPUTES REDRESSAL COMMISSION: AT ALGONDA
C.C.NO. 24 OF 2024

Between:
Vootukuru Surender Reddy. Complainants.
And
Online Elevators rep. by its proprietor, Kallu Sudeer Reddy. ... Opposite party

To:
Online Elevators rep. by its proprietor, Kallu Sudeer Reddy S/o Chelapalli Reddy, O/o Plot no. 128, C.M.R. Complex, Bhulaksgmi Nagar, Vanasthalipuram, Hyderabad- 500070. Cell: 9666210210
Where as the above named complainant has filed petition as you committed deficiency of services in respect of Lift which is not functioned not properly before the district consumers redress commission, you are hereby summoned to appear in this commission in person or by a pleader duly instructed and able to answer all material question relating to the petition on 24th day of March 2025 at 10-00 O clock in the per-noon before above commission to answer the claim and as the day fixed for your appearance is appointed for the final disposal of the petition. On your failure to appear the matter will hear and determined in your absence.

(By order of the Hon'ble court)
Mohammed Feroz
Mohammed Zafeeruddin
Advocate: Nalgonda
Cell: 9666542116

గౌరవ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, హుజురాబాద్,
IA No. 1372 0f 2022
IN
IA No. 512 of 2018
IN
OS NO. 147 of 2016

Between
చందా చంద్రశేఖర్ మరియు ఇతరులు. ...పిటిషనర్స్
మరియు
చందా సత్యనారాయణ ...రెస్పాండెంట్స్.

To
1) చందా కమల W/o. సత్యనారాయణ, R/o. H.No. 16-11-741/D/2, G-2, శ్రీ సత్యసాయి అపార్ట్మెంట్స్, విజయ దయాగ్నోస్టిక్స్ పక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 036.
2) చందా విజయ్ కుమార్ S/o. సత్యనారాయణ, వయసు 38 సం॥లు, R/o. H.No. 16-11-741/D/2, G-2 శ్రీ సత్యసాయి అపార్ట్మెంట్స్, విజయ దయాగ్నోస్టిక్స్ పక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 036.
3) కొడిత్యాల అనిత W/O. సత్యనారాయణ, వయసు 47 సం॥లు, R/o. సాయి భార్గవి కలర్ పేయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, పెట్రోల్ పంపు ఎదురుగా, గ్రామము మరియు మండలం మానకొండూర్, జిల్లా కరీంనగర్.
4) గుండా వాణి W/o. రవిచందర్ R/o.నక్షత్ర సూపర్ మార్కెట్, పెద్ద మోరి దగ్గర, నయీంనగర్, హనుమకొండ గ్రా॥, మండలము, జిల్లా.

పై దరఖాస్తు IA NO. 20 లో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. కోర్టు నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనలేదు. కావున కోర్టు వారి అనుమతితో ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై దరఖాస్తు విచారణ తేదీ: 27-03-2025 నకు వాయిదా పడినది. కావున మీరు పైన తెలిపిన రోజున ఉదయము గం॥10-30ని॥లకు కోర్టు వారి ముందు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా హాజరయి, మీ యొక్క జవాబు గాని లేదా అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షములో పై దరఖాస్తు విచారణ చేయబడును.

// కోర్టు వారి అనుమతితో //
తేదీ: 03-03-2025
సం/-
కేసరి శేషయ్య, B.Com., LL.M.
అడ్వకేటు, హుజురాబాద్
#5-22/1, Shivajinagar
HUZURABAD-505 468
Cell: 9391720006

ఎల్‌ఆర్‌ఎస్‌ను తప్పనిసరిగా కట్టాలి



- ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఎల్‌ఆర్‌ఎస్‌ను తప్పనిసరిగా కట్టాలని ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మార్చి 31 లోగా ఎల్ ఆర్ ఎస్ కట్టుకుంటే 25 శాతం తగ్గింపు ఉంటుందని చెప్పారు. లేకుంటే తర్వాత తగ్గింపు ఉండకుండా ఎల్‌ఆర్‌ఎస్ కట్టకుంటే రిజిస్ట్రేషన్ కూడా నిలిపే అవకాశం ఉంటుందన్నారు. ఘట్కేసర్ మున్సిపల్‌లో ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు చెల్లించి ఘట్కేసర్ మున్సిపల్ అభివద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు మున్సిపల్ అభివద్ధికి ప్రజలు అభివద్ధి కోసం ముందుకు రావాలని, అభివద్ధిలో ప్రజలందరికీ చెయ్యి కలపాలని ఆయన కోరారు.



విదేశీ పర్యటనను ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త అంజి రెడ్డిని భవన్‌నగర్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. నవతెలంగాణ-కాప్రా

6-8 వరకు ఉత్పత్తుల ప్రదర్శన

- చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు గోవింద్‌రెడ్డి



నవతెలంగాణ-చర్లపల్లి

ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక (ఎంఎస్ఎంఈ) ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించనున్నట్టు చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవింద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. చర్లపల్లి సీఐఏ హాల్‌లో పదేండ్లుగా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు చెందిన భారీ పరిశ్రమలు మొదలు ఎంఎస్ఎంఈ యూనిట్ల వరకు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా వివిధ బ్యాంకులు తాము అందజేసే పథకాలు, ఇతర రుణ సౌకర్యా లపై అవగాహన కల్పించే స్టాళ్లను సైతం ఏర్పాటు చేయను న్నట్టు తెలిపారు. పరిశ్రమలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగించే ఈ ప్రదర్శనలో మొత్తం 106 స్టాళ్ల ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.



మార్కెటింగ్‌కు ఎక్స్‌పోలు దోహదం

మార్కెటింగ్‌కు ఎక్స్‌పోలు దోహదం చేస్తాయని గోవింద్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రదర్శన ప్రతి ఏడాదీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చర్లపల్లి పారిశ్రామికవాడలో తయారు చేసే ఉత్పత్తులకే ఎక్స్‌పోలో ప్రాధాన్యం కల్పించినట్టు తెలిపారు. 106 స్టాల్స్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. ఎంఎస్ఎంఈల ఉత్పత్తులను డిస్కౌంట్లపై నేరుగా పారిశ్రామికవేత్తలకే అందజేస్తే బాగుంటుందని చెప్పారు. రుణాలు అందించే క్రమంలో బ్యాంకులు కూడా కొంత వెసులుబాటును ఇచ్చి ఎంఎస్ఎంఈలను మరింత పటిష్టం చేయాలని కోరారు. స్టాల్ బుక్కింగ్, రిజిస్ట్రేషన్, ఇతర వివరాల కోసం 9291315514 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సాయి ప్రియా పార్క్ స్థలం సంరక్షణ ఎలా..?



- ఫెన్సింగ్ వేసేది ఎప్పుడు
- విలువైన స్థలాలు కాపాడి ప్రజా వినియోగంలోకి తేవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-బోడుప్పల్

విలువైన భూములను కాపాడడంలో నగర పాలక సంస్థ అధికారుల అలసత్వం పూర్తి స్థాయిలో కనపడుతున్నదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 3 వ డివిజన్ లో ఉన్న సాయి ప్రియా కాలనీలో ఉన్న 2000 గజాల పార్క్ స్థలాన్ని కాపాడడంలో కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కనపడుతుంది. సర్వే నెంబరు 1 నుంచి 21, 10 అ లలో లే అవుట్ చేసిన ప్రజా అవసరాల కోసం సుమారు 2000 గజాల పార్క్ స్థలాన్ని కేటాయించారు. అనంతరం భూముల ధరలు భారీగా పెరగడంతో పార్క్ స్థలంపై కన్నేసిన కబ్జా దారుల బై నెంబర్లో పార్క్ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

అనుమతులు ఇచ్చి....రద్దు చేసి..

సదరు పార్క్ స్థలంలో నిర్మాణాలు చేపట్టేందుకు గాను గత పాలక మండలి అండ దండలతో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు కానీ ఫిర్యాదులు రావడంతో స్పందించిన నగర ప్రణాళిక అధికారులు నిర్మాణపు అనుమతులను వెంటనే రద్దు చేశారు.

ఫెన్సింగ్ వేసేది ఎప్పుడు ?

నిర్మాణపు అనుమతులు రద్దు చేసి సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పార్క్ స్థలాన్ని కాపాడేందుకు కార్పొరేషన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రజా అవసరాలకు ఉపయోగించాల్సిన పార్క్ స్థలాన్ని కాపాడి ప్రజావినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

విలువైన స్థలాలు కాపాడి ప్రజా వినియోగంలోకి తేవాలి



నగర పరిధిలో లే అవుట్ చేసిన సమయంలో ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారు లది. కోట్ల రూపాయలు విలువ చేసే భూములపై కబ్జా దారుల కన్నేయాడంతో పార్క్ స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్క్ స్థలాలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలి.

- ఎస్.సృజన, సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

త్వరలోనే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తాం



పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి సాయిప్రియా కాలనీలో ఉన్న 2000 గజాల పార్క్ స్థలానికి సంబంధించిన అంశంపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చాయి. సదరు పార్క్ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తాం.

- త్రిలేశ్వర్‌రావు, కమిషనర్, పీర్జాదిగూడ నగర పాలక సంస్థ

గ్రంథాలయాలను ఆధునీకరించాలి



- ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ ఉప్పల్

మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను ఆధునీకరించాలని, గ్రంథాలయాల అభివద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కషి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. హబ్సీగూడ డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నంబర్ 8లో గల గిరిజన బస్తి లో సీఎస్ఆర్ ఫండ్స్‌తో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, ప్రజలకు మేలుకొలిపే జాగతజ్యోతులుగా గ్రంథాలయాలు ఉంటాయన్నారు. సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంథాలయాలు దేవలయాలతో సమానం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్ , వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడ్చల్ నుంచి కిష్టాపూర్ వెళ్లే రోడ్డుకు మరమ్మతులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-మేడ్చల్

'అధ్వానంగా మేడ్చల్ - కిష్టాపూర్ రోడ్డు' అనే శీర్షికతో ఇటీవల నవ తెలంగాణ పేపర్ లో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. సోమవారం మేడ్చల్ నుంచి కిష్టాపూర్ వెళ్లే రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. మున్సిపల్ అధికారులు గుంతలను తారుతో పూడ్చి మరమ్మతులు చేపట్టారు. దాంతో పలువురు వాహనదారులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.







కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

వీఎన్ రెడ్డి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. వీఎన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి సోమవారం ఆయన విచ్చేసి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, కనకరాజ్ గౌడ్, కోశాధికారి రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, వీరయ్య, రంగారెడ్డి, జాయింట్ సెక్రటరీస్ హన్మంత్ రెడ్డి,బాల్ రాజ్, బుచ్చిరెడ్డి, రవీందర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి,బాలరెడ్డి, నగేష్,రాజశేఖర్ రెడ్డి, అడ్వైజర్ ఎస్ తిరుపతయ్య గుప్తా, సూర్య భగవాన్, లక్మన చారి,లక్ష్మణ్ సింగ్,వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

- కీసర సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-కీసర

ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని కీసర సీఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కీసర పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ (శాంతి కమిటీ సభ్యులు)తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రంజన్ మాసం ప్రారంభమైనందున ముస్లింలందరూ శాంతియుతంగా ప్రార్థనలు జరుపుకో వాలన్నారు. మసీదుల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఐలు ,పాల్గొన్నారు.



ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకోవాలి



- దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కీసర

ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించు కోవాలని దమ్మాయిగూడా మున్సిపల్ కమిషనర్ నాగమణి అన్నారు.సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనధికార లేఔట్ లో ఉన్న ప్లాట్లు లేఔట్ క్రమబద్ధీకరణకు రాష్ట్రప్రభుత్వం మరోసారి కల్పించిన ఎల్‌ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగించుకోవాలని తెలిపారు. 2020లో స్వీకరించిన ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31 2025 వరకు క్రమబద్ధీకరించు కోవాలని, ఫీజు చెల్లించిన వారికి '25 శాతం' రాయితీ లభిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో 28 జారీ చేసిందన్నారు. ఫీజు చెల్లించేం దుకుగాను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయం త్రం 6 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని కమిషనర్ తెలిపారు. సెలవు దినాల్లో కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చు అన్నారు. దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు.

మల్లికార్జున స్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



నవతెలంగాణ -శామీర్‌పేట

సమాజంలో గొల్ల కురుమల జీవనశైలి సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేకమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి అన్నారు. సోమవారం శామీర్ పేట్ మండలం కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో భాగంగా మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి స్వామివారి కళ్యాణంలో పాల్గొని అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అనిత లాలి, మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మెన్ ఐలయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జర్నలిస్టులది కీలకపాత్ర



- ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ -శామీర్‌పేట

సమాజంలో జర్నలిస్టులది కీలకపాత్ర అని జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎంపీని జిల్లా కమిటీ సభ్యులతో కలిసి టీయూడబ్ల్యూజే రాష్ట్ర , మేడ్చల్ జిల్లా డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులందరికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను తాను పార్లమెంటులో సైతం లేవదీసిన విషయాన్ని గుర్తు చేశారు. నిరంతరం వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల సంక్షేమం బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులందరితో తాను త్వరలోనే ప్రత్యేకంగా సమావేశం అవుతానని, అందుకు తగు ఏర్పాటు చేయాల్సిందిగా మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పి విక్రం రెడ్డికి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, హరినాథ్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, మలారెడ్డి, విజయ్,ఏవి శ్రీధర్ రావు, గంగరాజు, భూపాల్, రవి, మహేందర్ రేడ్డి , నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ -శామీర్‌పేట



జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు, ఫీల్డ్ వెరిఫికేషన్‌పై తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం కమిషనర్ వెంకట గోపాల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత నెల 20న వచ్చిన జీఓ నెంబర్ 28 ప్రకారం ఎంఏ/యూడీ లోని నియమ నిబంధనలను అధికారులకు వివరించారు. ఈ జీఓ ప్రకారం ాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై 25 శాతం రాయితీ కల్పించిందని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై విస్తృత స్థాయిలో ప్రచారం, కాల్ సెంటర్, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రొహిబిటెడ్ ల్యాండ్స్ అలాగే వాటర్ బాడీస్ కి 200 మీటర్లకు బయట ఉన్న వాటిని తక్షణమే గుర్తించి ఈ నెల 31 వరకు ఎల్‌ఆర్‌ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు, వార్డు అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, ఆపరేటర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, రిసోర్స్ పర్సన్స్, డవలపర్స్ పాల్గొన్నారు.



బాధ్యతగా, అంకితభావంతో పనిచేయాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- జీహెచ్ఎంసిలో 174 మంది జూనియర్‌లకు నియామక పత్రాలను అందజేసిన మేయర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్స్‌ను సోమవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. ఈ నియామకాలు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) ద్వారా గ్రూప్- 4 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా జీహెచ్ఎంసీకి కేటాయించిన అభ్యర్థుల్లో రిపోర్ట్ చేసిన 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయాలకు కేటాయిస్తూ పోస్టింగ్ ఆర్డర్లను మేయర్ సంబంధిత ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇంత మందికి జీహెచ్ఎంసీలో ఉద్యోగాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని రిలాక్స్ కావద్దని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా అంకితభావంతో పనిచేసి కార్పొరేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగికి గుర్తింపుతో పాటు మరింత ఉన్నతంగా రాణిస్తారన్నారు. ముఖ్యంగా నగరంలో హెల్త్, శానిటేషన్ నిర్వహణ బాగుండాలని, ఆ విషయంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్, ఏఎంసి జీవన్ కుమార్, ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

'సీఎంఆర్‌సీఈటీ'లో విజయవంతంగా సెమినార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

"సివిల్ సర్వీసులను మొదటి ప్రయత్నంలో ఎలా క్లియర్ చేయాలి" అనే అంశంపై మేడ్చల్ లోని సీఎంఆర్‌సీఈటీ కళాశాలలో విజయవంతంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వింగ్స్ మీడియా , జీ5 మీడియా గ్రూప్, 21వ సెంచరీ అకాడమీ ద్వారా నిర్వహించారు.

21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడారు. ప్రధాన మంత్రి అవార్డు అందుకున్న ఐఏఎస్ అధికారి అమ్రపాలి ప్రయాణాన్ని వివరిస్తూ , యూపీఎస్సీ అభ్యర్థులకు ఆదర్శంగా నిలిచేలా సూచించారు. తనకు ఉన్న అధికారంతో ప్రజలకు తాను చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. 21వ సెంచరీ ఐఏఎస్ డైరెక్టర్, చీఫ్ మెంటార్ డా. భవాని శంకర్, ఐఐటీ, ఐఐఎం విద్యార్థులకే యూపీఎస్సీ అవకాశాలు ఉంటాయని భావించడం ఒక అపోహఅ అని అన్నారు.. సాధారణ డిగ్రీ కళాశాలల విద్యార్థులకూ యూపీఎస్సీలో విజయావకాశాలు సమానంగా ఉంటాయని వివరించారు. యూపీఎస్సీ ప్రశ్నలు 6వ తరగతి స్థాయి ప్రాథమిక సూత్రాల ఆధారంగా ఉంటాయి కాబట్టి కచ్చితమైన ప్రణాళికతో ఎవరైనా సివిల్ సర్వీసులను క్లియర్ చేయగలరు అని సూచించారు. ఈ సెమినార్‌లో సీఎంఆర్‌సీఈటీ డైరెక్టర్ మేజర్ డా. నారాయణ చేతుల మీదుగా "సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్" పోస్టర్ ను అధికారికంగా ఆవిష్కరించారు. డా. పి. రవి కుమార్ (డీన్-ఫ్యాకల్టీ అండ్ స్టూడెంట్ అఫైర్స్), డా. జి. దేవదాసు (డీన్ - అకడమిక్స్), ఈ సెమినార్ ద్వారా అందిన సూచనలు, మార్గదర్శనాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, సీఈఓ అభినవ్ కుమార్,డైరెక్టర్ మేజర్ డా. నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

శానిటేషన్, మలేరియా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వీఎస్. బోస్

నవతెలంగాణ-కాప్రా

మున్సిపల్‌లో పని చేస్తున్న శానిటేషన్, మలేరియా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి విఎస్. బోస్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్, మలేరియా కార్మికుల వేతనాలు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగటంలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న హైకోర్టు తీర్పును కూడ అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. కార్మికులకు కావలసిన రక్షణ పరికరాలు (సేఫ్టీ కిట్స్)ను సైతం ఇవ్వడం లేదన్నారు. మలేరియా కార్మికులకు చెరువులో ఉన్న గుర్రపు డెక్క ఆకును తొలగించే పనిని మ్యానివల్ చేయించటం ద్వారా కార్వాన్ ప్రాంతంలో ఇద్దరు కార్మికులు మరణించారని, కాప్రా సర్కిల్లో కూడా అదే విధంగా పని చేయించే పద్ధతిని స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించే కార్యక్రమానికి అధునాతన యంత్రాలను ఉపయోగించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది మూడు పర్యాయములు హాజరు తీసుకోవటం వల్ల కార్మికుల ఇబ్బందితో పాటు పనికి కూడా అంతరాయం కలుగుతుంది కాబట్టి పాత పద్ధతి ప్రకారం రెండు పర్యాయములు ఉదయము పని ముగింపు సమయంలో హాజరు తీసుకోవాలని కోరారు. ఎండలు పెరుగుతున్న సందర్భంగా కార్మికులకు పని సమయాలను మార్పు చేయాలని, పండగ సెలవులు ఇవ్వాలని, అలాగే చనిపోయిన, ఆరోగ్యం బాగాలేని వారి డ్యూటీలను వారి కుటుంబ సభ్యులకు లేదా బంధువులకు ఇవ్వాలని కోరారు. హెల్త్ కిట్లు, సబ్బులు, నూనెలు, మాస్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ విభాగం అధ్యక్షుడు శంకర్ రావు, శానిటేషన్ విభాగం ప్రధాన కార్యదర్శి మిరియాల సాయిలు, మలేరియా విభాగం ప్రధాన కార్యదర్శి బి.సాలయ్య జాన్, శివయ్య, నర్సింహా,శివశంకర్, ఎల్లయ్య,పోచయ్య రాజు,రాములు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన డీఈఈ

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ డివిజన్ 2 అధికారి డీఈఈ లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికాడు. వివరాల్లోకెళ్తే.. జీహెచ్ఎంసీ డివిజన్ 2లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఏ.దశరథ ముదిరాజ్ ఓ బాధితుడి ఫైల్ క్లియర్ చేసేందుకు రూ.20,000 డబ్బులు డిమాండ్ చేశాడు. ముందుగా రూ.10,000 ఇచ్చిన బాధితుడు మిగతా డబ్బులు పని అయిన తర్వాత ఇస్తానని చెప్పాడు. అయితే డీఈఈ మిగతా డబ్బులు ఇవ్వాలని బాధితుడిపై ఒత్తిడి తేవడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు డిప్యూటీ ఈఈకి రూ. 20,000 కార్యాలయంలో ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తర్వాత డిప్యూటీ ఈఈని నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చాగా, రిమాండ్ విధించారు. దీంతో డీఈఈని ఏసీబీ అధికారులు జైలుకు పంపించారు.

సాహితీ రంగంలో మహిళామణులు



శ్రామిక ఉద్యమంగా మొదలైన 'మహిళా దినోత్సవం' నేడు సామాజికం, ఆర్థికం, రాజకీయం, సాహిత్యం ఇలా అన్ని రంగాల్లో మహిళలు ఎంత మేరకు ఎదిగారో గుర్తు చేసుకొనే రోజుగా మారిపోయింది. వాస్తవానికి మహిళల పోరాట చరిత్రను గుర్తుచేసుకునే రోజే మార్చి 8. మహిళలు నేడు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేసుకుంటున్నారు. సాధికారత దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకొని తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. వంద ఏండ్ల కిందటే తమ ప్రతిభను నిరూపించుకున్న మహిళా మణులు సాహితీరంగంలోనూ ఎందరో ఉన్నారు. అద్భుతమైన రచనలు చేసి సాహిత్యానికి ఆకాశమంత పందిరి వేసి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు. మరికొద్ది రోజుల్లో మహిళా దినోత్సవం జరుపుకోబోతున్న తరుణంలో అలాంటి ప్రతిభామూర్తుల గురించి తెలుసుకుందాం.



కుప్పాంబిక: తెలుగులో మరో గొప్ప కవయిత్రి కుప్పాంబిక. రంగనాథ రామాయణం రాసిన గోన బుద్ధారెడ్డి కూతురు కుప్పంబిక. తండ్రి వారసత్వంగా ఆమెకు సాహిత్యం వచ్చింది. భర్త మాల్యాల గుండనాధుని ఆస్థానంలో కవులను చూసి తన కవిత్వానికి మెరుగులు దిద్దుకున్నారు. అయ్యలరాజు రామభద్రుడు సంకలనం చేసిన ఓ గ్రంథాంలో కుప్పాంబిక రాసిన పద్యాన్ని ఉంచారు. ఇది తప్ప ఆమె రచనలు అందుబాటులో లేవు.



మాలతి చందూర్: పరిచయం అక్కరలేని రచయిత్రి మాలతి చందూర్. ఆంధ్రప్రభ వారపత్రికలో 'ప్రమదావనం' శీర్షికలో మహిళల అంశాలు రాయడంతో ఆమె ప్రస్థానం మొదలైంది. 'రవ్వల దిద్దులు' ఆమె మొదటి నవల. 'భూమి పుత్రిక' నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 'హృదయనేత్రి' నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారంతో పాటు బెంగాల్ నుండి 'భారతీయ భాషా పరిషత్' పురస్కారాలు అందుకొన్నారు.



ఇల్లందుల సరస్వతి దేవి: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన తొలి తెలుగు రచయిత్రి ఇల్లెందుల సరస్వతీ దేవి. 250 కథలు, ఐదు నవలలు, ఐదు వ్యాస సంపుటాలు, అనేకమంది జీవిత చరిత్రలు రాశారు. ఆమె బాలసాహిత్య రచయిత్రిగా నాటికలు, రేడియో నాటకాలు రాశారు. ఎన్నో ఇతర భాషా పుస్తకాలను తెలుగులోకి అనువాదం చేశారు. స్వర్ణకమలాలు, తులసీదళాలు, రాజహంసలు ఆమె కథా సంకలనాలు. 1982లో 'స్వర్ణకమలాలు' కథా సంకలనానికి రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారం వచ్చింది.



వింజమూరి వెంకటరత్నమ్మ: తెలుగులో తొలి మహిళా సంపాదకురాలు వింజమూరి వెంకట రత్నమ్మ. 1916లో 'అనసూయ' అనే పత్రికను స్థాపించి 1940 వరకు దిగ్విజయంగా నడిపారు. 1911లలో మహిళల్లో భాషా సాహిత్యం అంశాలపై రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గెలిచి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు వెంకట రత్నమ్మ. ఈమె మహిళల ఆలోచనలు, సంస్కరణలను ప్రచారం చేయడానికి పత్రిక అవసరమని 'అనసూయ' అనే పత్రిక ద్వారా మహిళల ప్రతిభకు పట్టం కట్టారు.



పుట్టపర్తి కనకమ్మ: 1921లో జన్మించిన ఈమె మధుర కవయిత్రిగా ప్రసిద్ధి చెందారు. 2021లో ఈమె శతజయంతి జరిగింది. ఒంటిమిట్ట రాముడి మీద ఈమె సంస్కృతంలో సుప్రభాతం రాశారు. ఈమె అక్షరాన్ని నమ్ముకున్నారు, అక్షరాన్ని ఆరాధించారు. ఈమెకు కవిత్వం పుట్టుకతో అబ్బిందని చెప్పవచ్చు. ఆమె కవితాఝరి ఒక గొప్ప వరం, ఒక ప్రవాహ సదృశ్యంగా మారి ముందుకు సాగారు. కవికి ఉండవలసిన సున్నిత హృదయం కూడా ఆమెలో ఉండడం వల్ల కవిత్వంలో పటుత్వం, అవగాహన చేసుకొనే ఆలోచన మెండుగా ఉన్నాయి. ఈమె తెలుగు, సంస్కృతంలో గొప్ప పండితురాలు.



తెన్నేటి హేమలత: స్త్రీ పురుష సంబంధాలలో సంక్లిష్టతను వైరుధ్యాలను రాసిన మొదటి రచయిత్రి తెన్నేటి హేమలత. సంస్కృతం, ఆంగ్లంలో కూడా ఆమె పండితురాలు. 18 ఏటనే 'శిలా హృదయం' అనే నాటికను రాశారు. 1956లో 'ఊహాగానం' పేరుతో కాలమ్ రాశారు. విజయవాడ ఆకాశవాణి ఎనౌన్సర్‌గా, స్క్రిప్టు రైటర్‌గా పనిచేశారు. 600 రేడియో నాటకాలు, గాలి పడగలు, నీటి బుడగలు, సప్త స్వరాలు, మిగిలిందేమిటి, రక్త పంపకం, పదవిహీన, మహానగరంలో స్త్రీ... లాంటి వందకు పైగా నవలలు, 100 కథలు, ఐదు సాహిత్య వ్యాసాల సంపుటాలు రాసి 'లతా సాహిత్యం' అని పేరు తెచ్చుకున్నారు. ఆమె రచనల్లో 'మోహన వంశీ' సాహిత్య పరంగా ప్రత్యేక గుర్తింపు పొందింది.



పాకాల యశోదా రెడ్డి: తెలంగాణా భాషకు, యాసకు ప్రాణం పోసిన రచయిత్రి పాకాల యశోదారెడ్డి. స్త్రీల పైన, భాషా సాహిత్యం పైన తెలంగాణ యాసలో వందల కొద్ది వ్యాసాలు రాసిన ఈమె నేటి తరానికి ఆదర్శం. సాహిత్యం పట్ల సరైన అవగాహన లేని కాలంలోనే సాహిత్యంలో తెలంగాణా భాషకు చక్కని గుర్తింపుని ఇచ్చారు. ఈమె ఆంగ్లం, సంస్కృతం, తెలుగు భాషల్లో పండితురాలు. ఈమె సుమారుగా నాలుగు వేల మాండలిక పదాలను సేకరించి పొందుపరిచారు. చాలా ఏండ్ల కిందటే రేడియో ప్రసంగాలు చేసేవారు. 'మా ఊరి ముచ్చట్లు' అని ఇటు సామెతల్ని అటు తెలంగాణ నుడికారాలను వాడుతూ అద్భుతంగా చెప్పారు. 'అచ్చమ్మ కథలు' అంటూ అనేక కథలు రాశారు. 'సూటి తప్ప పక్క పోటు ఎరుగదు నా మాట' అని పొల్లుపోని వ్యక్తిత్వంతో తెలంగాణా మాండలిక పద సంపదకు, పరిరక్షణకు ఎనలేని సేవలందించిన విదుషీమణి పాకాల యశోదారెడ్డి.



వాసిరెడ్డి సీతాదేవి: సంచలన రచయిత్రిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు వాసిరెడ్డి సీతాదేవి. 'సాంబయ్య పెళ్లి' అనే ఆమె మొదటి కథ. ఆమె రాసిన మొదటి నవల నాటి రాష్ట్ర రాజకీయాలలో సంచలనం రేపింది. ఆడపిల్లలకు ఆస్తి హక్కు మీద 'వైతరిణి' అనే నవల రాశారు. ఆమె రాసిన 'మట్టి మనిషి' నవల దేశంలో చాలా భాషల్లోకి అనువాదం అయింది. 1970ల్లో యువతను నక్సలిజం, హిప్పీ సంస్కృతి ప్రభావితం చేసిన తీరు మీద ఆమె రాసిన 'మరీచిక నవల'ను మొదట్లో రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. మరో దయ్యం కథ, రాబందులు, రామచిలుకలు నవలలు కూడా అలాంటివే. ఐదు సార్లు ఉత్తమ రచయిత్రిగా 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ' నుంచి పురస్కారాలు అందుకున్న ఏకైక రచయిత్రి ఈమె.

గిడుతు రామానుజమ్మ: 1928 లోనే ఈమె మహిళలు చదువుకోవాల్సిన అవసరం మీద వ్యాసాలు రాశారు సికింద్రాబాదుకు చెందిన గిడుతు రామానుజమ్మ. ఆమెతో పాటు తల్లావఝుల జాలమాంబ, ఎస్. సుందరీ బాయి, రావి చెట్టు లక్ష్మీనరసమ్మ లాంటి వారు కూడా స్త్రీ విద్య మీద రచనలు చేశారు.



తాళ్లపాక తిమ్మక్క: ఈమె తొలి తెలుగు కవయిత్రి. ఈమెను తిరుమలాంబ, తిమ్మాంబ అని కూడా అంటారు. ఈమె తాళ్లపాక అన్నమాచార్యుల వారి భార్య. కీర్తిశేషులు వేమూరి ప్రభాకర శాస్త్రి అమూల్య పరిశోధనల వల్ల తిమ్మక్క రాసిన 'సుభద్రా కళ్యాణం' గ్రంథం వెలుగులోకి వచ్చింది. ఈమె నన్నయ్య భారతం ఆధారంగా 1163 పాదాలతో సుభద్రా కళ్యాణం అనే ద్విపద కావ్యం రాసింది. మహాభారతంలోని పాత్రలైన అర్జునుడు, సుభద్రల వివాహం గురించి సంస్కృత ఇతిహాసాల నుండి తీసుకున్న కథలో తెలుగు, సంస్కృతిని మేళవించి ఆమె తన కావ్యాన్ని అపురూప గ్రంథంగా తీర్చిదిద్దింది. ద్రౌపది, సుభద్రల పాత్ర చిత్రణ సహజ సుందరంగా అడుగడుగునా మహిళా ఔదార్యం అవగతమయ్యే రీతిన కథను నడిపించిన తిమ్మక్క నిజంగా మహా కవయిత్రి, ధన్యజీవి. అలాగే తన కావ్యానికి 'సుభద్రా కళ్యాణం' అని నామధేయం పెట్టడంలో తిమ్మక్కలోని మహిళా దృక్పథం విదితమవుతుంది.

ఇలా తెలుగు సాహిత్యంలో ఎందరో మహిళా రచయిత్రులు తమ ప్రతిభను ఎలుగెత్తి చాటారు. పాత తరంలో తాళ్లపాక తిమ్మక్కతో మొదలై శతాబ్దాలుగా తెలుగు సాహితి ప్రపంచానికి వన్నెతెస్తూ తమ రచనలతో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, మహిళలపై ఆంక్షలు బలీయంగా ఉన్న సమయంలో కూడా తమ సాహిత్యంతో సమాజంలో ఎన్నో మార్పులు తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ తరంలో కూడా ఇలాంటి రచయిత్రులు వందల సంఖ్యలో ఉన్నారంటే తెలుగు సాహిత్యానికే గర్వకారణం. పద్యం, సాహిత్యం, వచన కవిత్వం, నవలలు, విప్లవ సాహిత్యం, కామెడీ రచనలు, కథలు...ఇలా తాము సైతం అంటూ ముందుకు దూసుకు వెళుతున్నారు మహిళలు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను కూడా అవలీలగా అందిపుచ్చుకుంటూ సాహితీపూదోటలో, సాహితి వినీలాకాశంలో అగ్ర తాంబూలం అందుకుంటున్న ప్రతి మహిళామతల్లికి పేరుపేరునా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి,
9704725609



ఎల్ఆర్ఎస్ జీవోను ప్రజానుకూలంగా మార్చాలి

(మొదటిపేజీ తరువాయి)

లేదంటూ ఇవి అక్రమ ప్లాట్లనీ, ఇంటి నిర్మాణాలకు, రిజిస్ట్రేషన్లకు అనుమతించబోమనీ, వాటిని సక్రమం చేసుకోవడానికి ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రభుత్వానికి పెనాల్టీలు చెల్లించాలని ప్రభుత్వం చెప్తున్నదని పేర్కొన్నారు. లేఅవుట్ వేసిన భూ యజమానిని తప్పించి తర్వాత ప్లాటు కొనుగోలు చేసిన వ్యక్తులపై భారం వేయడం ఏ మాత్రం సమంజసం కాదని తెలిపారు. కావున ఎల్ఆర్ఎస్ 2020కి సవరణ చేస్తూ తెచ్చిన జీవో 28 నిబంధన '8బి'లో పొందుపర్చిన విధంగా దరఖాస్తుదారులపై భారం పడకుండా తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల్లో ఆటోమేటిక్ ఫీజు జనరేషన్ పద్ధతిని అవలంబిస్తున్నారని తెలిపారు. క్రమబద్ధీకరిస్తే సర్టిఫికెట్ ఇస్తామనీ, ఒకవేళ తిరస్కరిస్తే చెల్లించిన డబ్బులో 10 శాతం నగదును మినహాయించుకుని మిగతా డబ్బును తిరిగి దరఖాస్తుదారుని బ్యాంకు ఖాతాలో వేస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ అకౌంట్లోకి డబ్బు వెళ్లాక తిరిగి రావడం చాలా అరుదు అని తెలిపారు. అందువల్ల ప్లాట్‌ల క్రమబద్ధీకరణకు అయ్యే ఫీజులో 10 శాతం రుసుం ముందుగా చెల్లించి, పరిశీలన అనంతరం మిగతా డబ్బులు ఎల్ఆర్ఎస్ పోర్టల్ ద్వారా చెల్లించేందుకు అవకాశం కల్పించాలని సూచించారు.

డిమాండ్లు :

- లేఅవుట్‌లోని మొత్తం ప్లాట్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియలో 10 శాతం ఓపెన్ స్పేస్‌ను స్థానిక పాలక సంస్థలకు గిఫ్ట్ డీడ్ చేసేటట్టుగా ఒత్తిడి చేయాలి.
- ఆటోమేటిక్ ఫీజు జనరేషన్ ద్వారా నిర్ధారించిన ఫీజు చెల్లించే పద్ధతి కాకుండా, ముందుగా కేవలం 10 శాతం ఫీజు కట్టిన తర్వాత దరఖాస్తును పరిశీలించాలి. అనంతరం మిగతా మొత్తం ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.
- భూ యజమాని నుంచి లేఅవుట్‌లో పది శాతం స్థలాన్ని పార్కు కింద తీసుకోలేని పరిస్థితుల్లో ఓపెన్ స్పేస్ చార్జీలు ప్లాట్ విలువలో 14 శాతం భూ యజమాని చేతనే చెల్లించేటట్టుగా చర్యలు తీసుకోవాలి.
- ప్లాట్ కొనుగోలు చేసిన వ్యక్తులపై భారం వేసే విధంగా ఉన్న ఈ జీవోను సవరించాలి.
- రియల్ ఎస్టేట్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత లావాదేవీలకు పూర్తి రాయితీ అమలు చేయాలి.
- ఈ ఏడాది మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలనే గడువును మరో రెండు నెలలు పొడిగించాలి.

వాక్ స్వాతంత్ర్యమంటే తెలుసా..?

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ.. ప్రముఖ వ్యక్తులు ఎవరైనా సోషల్ మీడియాల్లో ఏదైనా సమాచారాన్ని పోస్ట్ చేస్తే.. దానిని తొలగించే ముందు వారికి నోటీసులు జారీ చేసి.. వాదనలు వినాల్సిందిగా భావిస్తున్నట్టు వెల్లడించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ.. ఆరు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

బూతు జోకులు ప్రతిభ అనుకుంటున్నారా..?

యూట్యూబర్ అలహాబాదియాపై సుప్రీం అసహనం

ఇటీవల 'ఇండియాస్ గాట్ లేటెంట్ షో'లో బూతు వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియకు సుప్రీం చీవాట్లు పెట్టింది. హాస్యం కోసం పబ్లిక్ షోలలో బూతు జోకులు వేయడం ప్రతిభ అనుకుంటున్నారా.? అని మందలించింది. అదే సమయంలో ఆయన తన 'ది రణ్‌వీర్ షో' ను పున్హప్రారంభించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది. అయితే తన షోలో చేసే ప్రసారాలు మన సామాజిక నిబంధనలకు లోబడి ఉండాలని సూచించింది. ఏదైనా ప్రోగ్రామ్‌లో ప్రసారం చేయకూడని అంశాల గురించి, అందుకు సంబంధించిన నియమ నిబంధనల గురించి ప్రభుత్వం ప్రచారం చేయాలని సూచించింది. తన 'రణ్‌వీర్ షో' పున్హప్రారంభానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ రణ్‌వీర్ అలహాబాదియా దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పైవిధంగా స్పందించింది.

గుదిబండగా గోల్డ్ బాండ్లు

(మొదటిపేజీ తరువాయి)

మేర చెల్లింపులు జరిపారు. గోల్డ్ బాండ్ల జారీ ద్వారా ఆదాయం అంతకంతకూ పడిపోతుంటే చెల్లించాల్సిన మొత్తం మాత్రం కొండలా పెరిగిపోతోందని దీనిని బట్టి అర్ధమవుతోంది.

పెద్దల అసంతృప్తి

గత నెల 1వ తేదీన పార్లమెంటుకు బడ్జెట్ సమర్పించిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఎస్‌జీబీ పథకాన్ని రద్దు చేస్తారా అని ఓ పాత్రికేయుడు ప్రశ్నించగా అవునని ఆమె సమాధానమిచ్చారు. ఇదే సమావేశంలో పాల్గొన్న ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్ మరికొన్ని వివరాలు అందించారు. 'ఈ పథకం కారణంగా ప్రభుత్వం చేయాల్సిన చెల్లింపులు ఎక్కువవుతున్నాయని ఇటీవలి అనుభవాలు చెబుతున్నాయి. అందుకే ఆ దారి నుండి వైదొలగాలని ప్రభుత్వం నిర్ణయించింది' అని ఆయన చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ ఎస్‌జీబీలు జారీ చేయలేదు. 2025-26లో కూడా జారీ చేయబోదని బడ్జెట్ పత్రాలు చెబుతున్నాయి. 'వచ్చే ఆదాయం కంటే చేయాల్సిన చెల్లింపులే అధికంగా ఉంటున్నాయి. 2032 వరకూ ఈ భారాన్ని భరించక తప్పదు. అసలు ఈ బాండ్ల రూపకల్పన పైనే పీఎంఓ, ఆర్థిక శాఖ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి' అని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

అనుకున్న దొకటైతే అయింది మరొకటి

భౌతిక బంగారానికి పెరుగుతున్న డిమాండ్‌ను తగ్గించడానికి మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. బంగారానికి బదులు బాండ్లను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ కూడా చెల్లిస్తోంది. పథకం అమలుతో ప్రభుత్వ కరంట్ అకౌంట్ లోటు పెరగకుండా చూడవచ్చునని సర్కారు భావించింది. కేంద్ర ప్రభుత్వం 8-9 శాతం వడ్డీకి బయటి నుండి అప్పులు తెస్తోంది. ఎస్‌జీబీల ద్వారా సమకూరే సొమ్ముపై 2.5 శాతం వడ్డీ చెల్లిస్తే సరిపోతుందని, తద్వారా వడ్డీ భారం కూడా తగ్గుతుందని ప్రభుత్వం ఆశించింది. బంగారం ధరలు మార్కెట్‌లో స్థిరంగా ఉన్నంత కాలం అంతా సాఫీగానే జరిగిపోయింది. అయితే ఇటీవలి కాలంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న రేటు ప్రకారమే బాండ్ల కొనుగోలుదారులకు డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతేతప్ప బాండ్లు కొనుగోలు చేసినప్పుడు ఉన్న ధర ప్రకారం కాదు. దీంతో బాండ్ల కొనుగోలుదారులకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం చెల్లింపులు చేయలేక ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది.

ఎన్ని చర్యలు చేపట్టినా...

బంగారం ధరలు పెరుగుతాయి కానీ ఈ స్థాయిలో ఉంటాయని ప్రభుతం కలలో కూడా అనుకోలేదు. ధరల పెరుగుదలతో పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చునని, కొనుగోలుదారులకు ఎలాగోలా సర్దుబాటు చేయవచ్చునని భావించింది. వాస్తవానికి గోల్డ్ బాండ్ల పథకాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఉదాహరణకు 2017లో ప్రజలు కొనుగోలు చేసే బాండ్ల గరిష్ట మొత్తాన్ని 0.5 కిలోల బంగారం విలువ నుండి ఏకంగా నాలుగు కిలోల బంగారం విలువకు పెంచేసింది. మరోవైపు బంగారంపై దిగుమతి సుంకాన్ని కూడా గణనీయంగా పెంచింది. 2019 జూలైలో 10 శాతంగా ఉన్న సుంకం 2022 జూలై నాటికి 15 శాతానికి పెరిగింది. దిగుమతి చేసుకున్న బంగారం ధర పెరిగితే ప్రజలు బాండ్ల కొనుగోలు వైపు మళ్లుతారని ప్రభుత్వం ఆశించింది. కానీ అలా జరగకపోవడంతో గత సంవత్సరం జూలైలో దిగుమతి సుంకాన్ని ఆరు శాతానికి తగ్గించింది.

ఎందుకు విఫలమైంది ?

బంగారం ధరలు ఆకాశాన్ని తాకడంతో ఎస్‌జీబీ పథకం ఘోరంగా విఫలమైంది. 2017-18లో 10 గ్రాముల బంగారం ధర రూ.31,246 ఉంటే 2024-25 మార్చి 1వ తేదీ నాటికి రూ.84,450కి పెరిగింది. 2019 మార్చిలో పది గ్రాముల బంగారం ధర రూ.31,640 ఉండగా 2020 మార్చి నాటికి రూ.42,450కి చేరింది. అంటే కేవలం సంవత్సరం వ్యవధిలో 34 శాతం పెరిగింది. అప్పటి నుండి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణ నేపథ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా బంగారం ధరలు బాగా పెరిగిపోయాయి. 2017 మార్చిలో ఉన్న ధరతో పోలిస్తే ప్రస్తుతం బంగారం ధర 2.7 రెట్లు పెరిగింది. ఇక ఎస్‌జీబీ పథకం అమలులో ఉన్న సమయంలో కూడా బంగారం దిగుమతులు పెరుగుతూనే ఉన్నాయి. 2016-17లో 27.5 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు 2024-25 నాటికి 37.4 బిలియన్ డాలర్లకు చేరాయి. బంగారం దిగుమతులను తగ్గించుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదని దీనిని బట్టి అర్ధమవుతోంది. ఎస్‌జీబీ పథకం అమలు కారణంగా ప్రభుత్వం 2017-18లో రూ.6,664 కోట్లు చెల్లించగా 2023-24లో ఆ భారం రూ.68,598 కోట్లకు పెరిగింది. అంటే ఏకంగా 930 శాతం పెరిగిందన్న మాట. అప్పటి నుండి చెల్లింపులు తగ్గినా ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త బాండ్లు జారీ చేయకపోవడమే దీనికి కారణం. పథకాన్ని ఉపసంహరించినప్పటికీ ప్రభుత్వం ఇంకా 61 దఫాలుగా చెల్లింపులు జరపాల్సి ఉంది. దీనివల్ల 2032 నాటికి ప్రభుత్వ భారం రూ.1.12 లక్షల కోట్లకు పెరిగే అవకాశం ఉంది.

బురద మట్టిలోనే కార్మికులు



(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నాలు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనులు జరిగితే కార్మికులను బయటకు తీసే అవకాశముంది. అయితే సొరంగం పనుల్లో కేంద్ర ప్రభుత్వ పాత్ర నామమాత్రంగానే కనిపిస్తోంది. తెలంగాణ నుంచి ఇద్దరు మంత్రులు కేంద్రంలో ఉండి విమర్శలు చేయడం తప్ప ప్రమాదం పట్ల ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారుల తో సోమవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టీఎస్-ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో టన్నెల్ ఇన్‌లెట్ ఆఫీస్ వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు వేగం చేసి ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు.

సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 సంస్థలకు సంబంధించిన బృందాలతో అధికారులు సహాయక చర్యలపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ, ప్రత్యేక అధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో సొరంగంలో మట్టి, బురద, కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సొరంగంలో నీరు రాకుండా.. ఇప్పటికే నిలువ ఉన్న నీటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా యంత్రాలు నిరంతరం పని చేస్తున్నాయని అధికారులు వివరించారు.

టీబీఎం దగ్గరనే పొంచి ఉన్న ప్రమాదం

సొరంగంలో ప్రధాన మిషన్ దగ్గర ప్రమాదముంది. ఇరువైపులా సొరంగాన్ని తవ్వే టీబీఎం మిషన దగ్గర చివర ఐదు మీటర్ల వరకు రివేట్మెంట్ ఉండదు. ఇప్పుడు జరిగిన ప్రమాదం టీబీఎం కంటే ముందు రివెట్మెంట్ లేకుండా వదిలేసిన దగ్గర కొండ నుంచి నీరు ఉబికి వచ్చి తన్నేళ్లు చేరింది. దీంతో టీబీఎం దగ్గర ఉన్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. అయితే 15 టన్నుల బరువు కలిగిన టీబీఎం మిషన్‌ను తొలగించడం అంత సులువు కాదు. ఒకవేళ యంత్రాలతో తొలగించినా తిరిగి కొండ మీద నుంచి రాళ్లు.. మట్టి పడే అవకాశాలున్నాయి. అందుకే సాంకేతికంగా ముందుకు వెళ్లాలని ప్రమాద స్థలంలో ఇక రోబోలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. రోబోలు పనిచేసినా కన్వేయర్ బెల్ట్ పనిచేయకపోతే మట్టి బయటకు తీయడం కష్టమే. అందుకే టీబీఎం మిషన్‌కు ముందే కన్వేయర్ బెల్టు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అంతా సజావుగా జరిగితే బురదలో చిక్కుకున్న కార్మికులను మరో మూడు నాలుగు రోజుల్లో బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయని తెలిపారు.

పేదల స్థలాల జోలికొస్తే సహించం

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలంలోని ఈ కాలనీలో పేదల ఇండ్ల స్థలాల బై బ్యాక్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా లబ్దిదారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాలను గుంజుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఆటంకాలు కల్పించవద్దని తెలిపారు. సీపీఐ(ఎం) అనేక దఫాలుగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే గతంలో ఖమ్మం నగరంలోని పేదలకు రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం రెవెన్యూలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరానికి అతి సమీపాన ఉన్న రఘునాథపాలెం మండలంలో పేదలకు కరెంటు లేకుండా నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారని తెలిపారు. వెంటనే కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని, పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, షేక్ నాగుల్ మీరా, డివిజన్ నాయకులు షేక్ సైదులు, యర్రా రంజిత్, గుగులోత్ కుమార్, కూరపాటి శ్రీనివాస్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిర్ అడవుల్లో మోడీ

(మొదటిపేజీ తరువాయి)

ఆయన సాసన్‌లోని రాష్ట్ర అటవీ శాఖ నిర్వహించే సఫారీలో చేతిలో కెమెరా పట్టుకుని..సింహాల ఫొటోలను బంధిస్తూ బిజీ బిజీగా కన్పించారు.

అడవుల్లో అగ్గి

వాషింగ్టన్: అమెరికా, జపాన్‌లోని అడవుల్లో మంటలు వ్యాపించాయి. వీటిని ఆర్పటానికి అగ్నిమాపక సిబ్బంది శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అమెరికాలోని ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో కార్చిచ్చుతో ఇప్పటికే వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దక్షిణ కరోలినా రాష్ట్ర అటవీ సంరక్షణ విభాగం ప్రకారం.. ఇప్పటికే 4.9 చదరపు కిలోమీటర్ల మేరకు అటవీ భూమి దగ్ధమైంది. అయితే ఈ కార్చిచ్చులో ఇప్పటి వరకు ఎవరూ గాయపడినట్టు, ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం లేదు. సౌత్ కరోలినాలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్టు ఆ రాష్ట్ర గవర్నర్ హెన్రీ మెక్‌మాస్టర్ ప్రకటించారు. మొత్తం 175 ప్రదేశాల్లో మంటలు వ్యాపించినట్టు వెల్లడించారు. నార్త్ కరోలినాలో నాలుగు వేర్వేరు అటవీప్రాంతాల్లో రేగిన కార్చిచ్చుతో 161 హెక్టార్లు దగ్ధమయ్యాయి. వీటిల్లో ఉవారీ నేషనల్ ఫారెస్ట్‌లో చెలరేగిన మంటలు అతిపెద్దవని అధికారులు చెబుతున్నారు.

జపాన్‌లో 30 ఏండ్లలో అతిపెద్ద కార్చిచ్చు

జపాన్‌లో గత 30 ఏండ్లలో ఎన్నడూ చూడనంత అతిపెద్ద కార్చిచ్చు వ్యాపించింది. దీంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పటి వరకు 4,500 ఎకరాల్లో అటవీ సంపద కాలి బూడిదయ్యింది. ఈ మంటలు ఇప్పట్లో శాంతించేలా లేవని అధికారులు చెబుతున్నారు. ఆ దేశ ఫైర్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అంచనాల ప్రకారం ఈ కార్చిచ్చును తొలుత బుధవారం గుర్తించారు. నాడు కనీసం 84 ఇండ్లు కాలిపోయాయి. అదే సమయంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం ఉదయం దాదాపు 4,600 మందిని ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. 1,200 ఇండ్లల్లోని వారిని అత్యవసర వసతి ప్రదేశాలకు తరలించారు. దాదాపు 1,700 మంది సిబ్బందిని మంటలను ఆర్పేందుకు తరలించారు. సహాయక చర్యల కోసం విమానాలను కూడా రంగంలోకి దించారు. 1992లో హొక్కైడో వచ్చిన కార్చిచ్చుతో పోలిస్తే ఇది చాలా పెద్దది. నాడు అది 1,000 హెక్టార్ల అటవీ భూమిని దగ్ధం చేసింది.

అగ్రస్థానంలో మనోళ్లే..!

ప్రేగ్ చెస్ ఫెస్టివల్ మాస్టర్స్ 2025

ప్రేగ్ (చెక్ రిపబ్లిక్) : భారత గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద రమేశ్‌బాబు, అరవింద చిదంబరం ఐదో రౌండ్ గేమ్‌ను డ్రా చేసుకున్నారు. ప్రేగ్ చెస్ ఫెస్టివల్ మాస్టర్స్‌లో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న ప్రజ్ఞానంద, అరవిందలు ఐదో రౌండ్‌లో ముఖాముఖి పోటీపడ్డారు. ఉత్కంఠగా సాగిన గేమ్‌ను అరవింద, ప్రజ్ఞానంద డ్రా చేసుకుని చెరో అర పాయింట్ ఖాతాలో వేసుకున్నారు. దీంతో 3.5 పాయింట్లతో ఇద్దరూ సంయుక్తంగా ముందంజలో నిలిచారు. జర్మనీ గ్రాండ్‌మాస్టర్ విన్సెంట్ కీమెర్, వియత్నాం జీఎం క్వాంగ్ లియంలు సైతం ఐదో రౌండ్‌ను డ్రాగా ముగించారు.


అర్. ప్రజ్ఞానంద


ఎస్‌జాట్ డైరీతో హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్, ఇతర ఆఫీస్‌బేరర్లు

ఐపీఎల్‌కు ఉప్పల్ ముస్తాబు!

హైదరాబాద్ : ఐపీఎల్ 2025 సీజన్‌కు ఉప్పల్ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. సన్‌రైజర్స్ సొంతగడ్డ ఏడు మ్యాచులు సహా రెండు ప్లే ఆఫ్స్ మ్యాచులు హైదరాబాద్‌లో జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో స్టేడియంలో ఏర్పాట్లపై మంగళవారం హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ సమావేశం జరిగింది. అభిమానులకు చక్కటి అనుభూతి మిగిల్చేలా స్టేడియాన్ని తీర్చిదిద్దుతున్నామని ఈ సందర్భంగా హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జాట్) ప్రతినిధులు హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లను కలిసి వార్షిక డైరీలను అందజేశారు. మీడియాకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని క్రీడా పాత్రికేయులతో జగన్ అన్నారు.

భారత్‌కు హ్యాట్రిక్ సెమీస్

దుబాయ్ : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు తిరుగులేని రికార్డుంది. 2002, 2013లో చాంపియన్‌గా నిలిచిన టీమ్ ఇండియా.. ఈ మెగా ఈవెంట్ సెమీస్‌లో రికార్డు ఆరోసారి పోటీపడనుంది. ఇప్పటివరకు ఐదుసార్లు సెమీస్‌లో తలపడిన భారత్ ఒక్కసారే ఓటమిపాలైంది. నేడు ఆస్ట్రేలియాతో తలపడనున్న భారత్‌కు చాంపియన్స్ ట్రోఫీలో ఇది హ్యాట్రిక్ సెమీఫైనల్. భారత్, ఆస్ట్రేలియా చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో ఢీకొట్టనుండటం ఇదే ప్రథమం.





చాంపియన్స్ ట్రోఫీలో సూపర్ ఫైట్‌కు రంగం సిద్ధమైంది. అగ్రజట్లు భారత్, ఆస్ట్రేలియా నేడు దుబాయ్ వేదికగా సెమీఫైనల్లో తాడోపేడో తేల్చుకోనున్నాయి. 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత భారత్, ఆస్ట్రేలియా 50 ఓవర్ల ఫార్మాట్‌లో మళ్లీ పోటీపడటం ఇదే తొలిసారి. అహ్మదాబాద్ టైటిల్ పోరు పరాజయానికి దుబాయ్‌లో ప్రతీకారం తీర్చుకునేందుకు రోహిత్‌సేన సిద్ధమవుతోంది. గ్రూప్ దశలో హ్యాట్రిక్ విజయాలతో టీమ్ ఇండియా నేడు ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుండగా.. ఐసీసీ నాకౌట్ మ్యాచుల్లో ఆస్ట్రేలియా ఎప్పటికీ ప్రమాదకరమే. భారత్, ఆస్ట్రేలియా చాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్ పోరు నేడు.

చాంపియన్ల ఫైట్

- ఆసీస్, భారత్ సెమీఫైనల్ నేడు
- ఫైనల్లో బెర్త్‌పై కన్నేసిన ఇరు జట్లు
- ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025

మ॥ 2.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

నవతెలంగాణ-దుబాయ్

2010 నుంచి వన్డేల్లో ప్రతి జట్టుపై భారత్‌కు పాజిటివ్ గెలుపోటముల రికార్డుంది. కానీ ఆస్ట్రేలియాతో మాత్రమే 46 మ్యాచుల్లో 23 నెగ్గి, 23 ఓడి సమీకరణంగా సమంగా ఉంది. ఐసీసీ ఈవెంట్లలో భారత్‌కు నిలకడగా సవాల్ విసురుతున్న ఆస్ట్రేలియా ఆటకట్టించేందుకు నేడు టీమ్ ఇండియా అస్త్రాలు సిద్ధం చేస్తోంది. బ్యాట్‌తో, బంతితో, ఫీల్డ్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న టీమ్ ఇండియాను రెగ్యులర్ ఆటగాళ్లు లేని ఆస్ట్రేలియా ఏ మేరకు నిలువరిస్తుందో చూడాలి.

ఆ ముగ్గురు మెరవాలి :

భారత టాప్-3 బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి మంచి ఫామ్‌లో ఉన్నారు. కానీ న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో ఈ ముగ్గురు విఫలం అయ్యారు. టాప్ ఆర్డర్‌లో ఏ ఇద్దరు బ్యాటర్లు నిలిచినా భారత్ భారీ స్కోరు అలవోకగా చేయగలదు. ఆసీస్‌పై ఈ ముగ్గురు బ్యాటర్లకు మంచి రికార్డు ఉండటం విశేషం. మిడిల్ ఆర్డర్‌లో శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య నిలకడగా రాణిస్తున్నారు. టాప్ ఆర్డర్ 20 ఓవర్ల పాటు ఆడితే.. మిడిల్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు చేసేందుకు వీలు చిక్కుతుంది. శ్రేయస్ అయ్యర్ ఎదురుదాడితో పాటు అవసరమైన వేళ సంయమనంతో పరుగులు చేయగలనని గత మ్యాచ్‌లో నిరూపించాడు. వికెట్ కీపర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ అంచనాలను అందుకోవాల్సి ఉంది. లోయర్ ఆర్డర్‌లో రవీంద్ర జడేజా సైతం ఆల్‌రౌండర్ ట్యాగ్‌కు న్యాయం చేయాల్సి ఉంది.

నలుగురు స్పిన్నర్లతో..! :

భారత్ వరుసగా రెండో మ్యాచ్‌లో నలుగురు స్పిన్నర్లను బరిలోకి దించనుంది. న్యూజిలాండ్‌తో నలుగురు స్పిన్నర్ల ఫార్ములా భారత్‌కు గొప్ప సత్ఫలితం ఇచ్చింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలకు తోడు వరుణ్ చక్రవర్తి బంతిని టర్న్ చేయనున్నాడు. దీంతో ఒక్క స్పెషలిస్ట్ పేసర్‌నే తుది జట్టులోకి తీసుకోనున్నారు. పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య కొత్త బంతిని పంచుకునే అవకాశం ఉంది. నెమ్మదించిన పిచ్‌పై భారత్ 40 ఓవర్ల పాటు స్పిన్‌తో దాడి చేయనుంది. ఇది ఆస్ట్రేలియాకు అత్యంత కఠిన సవాల్ విసరనుంది.

సెమీస్‌లో భారత్ రికార్డు	
మ్యాచులు	05
విజయం	04
ఓటమి	01

మళ్లీ ట్రావిశ్‌పైనే ఫోకస్ :

భారత్‌తో ఆసీస్ మ్యాచ్ అనగానే అభిమానులకు గుర్తొచ్చే ఆటగాడు ట్రావిశ్ హెడ్. ఐసీసీ ఈవెంట్లలో టీమ్ ఇండియాపై హెడ్‌కు తిరుగులేని గణాంకాలు ఉన్నాయి. గ్రూప్ దశలో ఓ అర్థ సెంచరీ సాధించిన ట్రావిశ్ హెడ్ తనదైన ధనాధన్ మెరుపుల కోసం ఎదురుచూస్తున్నాడు. అచ్చొచ్చిన ప్రత్యర్థిపై నేడు ట్రావిశ్ హెడ్ ఇన్నింగ్స్ ఆసీస్ విజయావకాశాలను నిర్దేశించనుంది. స్లో పిచ్‌పై స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్ కీలక పాత్ర పోషించనున్నారు. స్మిత్, లబుషేన్ వికెట్లను పడగొట్టడం భారత బౌలర్లకు అతిపెద్ద సవాల్. కొత్త ఆటగాడు కూపర్ మిడిల్ ఆర్డర్‌లో ఏం చేస్తాడో చూడాలి. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తోనూ కూపర్ అద్భుతం చేస్తాడనే అంచనాలు ఆసీస్ శిబిరంలో ఉన్నాయి. గ్లెన్ మాక్స్‌వెల్, స్పెన్సర్ జాన్సన్, ఆడం జంపాలు కంగారూలకు నేడు కీలకం కానున్నారు.

పిచ్, వాతావరణం : గ్రూప్ దశలో పాకిస్థాన్‌తో భారత్ ఆడిన పిచ్‌నే నేడు సెమీఫైనల్‌కు సిద్ధం చేశారు. దుబాయ్ పిచ్‌లు నెమ్మదిస్తుండగా.. స్పిన్నర్లు ప్రభావశీల పాత్ర పోషిస్తున్నారు. ఈ సమయంలో ఇక్కడ మంచు ప్రభావం ఉండదు. దీంతో సహజంగానే టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునేందుకు మొగ్గు చూపనున్నాయి. మ్యాచ్ సాగుతున్న కొద్ది పరుగుల వేట కష్టతరంగా మారుతుంది. కానీ పాక్‌తో మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ కాస్త సులభతరం కావటం గమనార్హం. సెమీఫైనల్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవు.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమి, వరుణ్ చక్రవర్తి.

ఆస్ట్రేలియా : ట్రావిశ్ హెడ్, జోశ్ ఇంగ్లిశ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, కూపర్ కొనొల్లీ, అలెక్స్ కేరీ, గ్లెన్ మాక్స్‌వెల్, బెన్, నాథన్ ఎలిస్, స్పెన్సర్ జాన్సన్, ఆడం జంపా.


కెకెఆర్ లీడర్స్ : అజింక్య రహానె, వెంకటేశ్ అయ్యర్


నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా రహానె

వైస్‌కెప్టెన్‌గా ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్

కోల్‌కత: ఐపీఎల్ డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కత నైట్‌రైడర్స్ సీజన్18కు కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. సీనియర్ క్రికెటర్ అజింక్య రహానె ఈ సీజన్‌లో కోల్‌కత నైట్‌రైడర్స్‌కు సారథ్యం వహించనున్నాడు. వేలంలో రూ.23.75 కోట్ల రికార్డు ధర దక్కించుకున్న ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. నిజానికి వేలంలో రహానె తొలుత అమ్ముడుపోలేదు. రెండోసారి రహానెను కనీస ధర రూ.1.5 కోట్లకు కోల్‌కత కొనుగోలు చేసింది. జట్టులో సీనియర్ ఆటగాడిగా రహానె ఏకంగా కెప్టెన్సీ పగ్గాలు అందుకున్నాడు. 2022 ఐపీఎల్‌లోనూ రహానె కోల్‌కతకు ప్రాతినిథ్యం వహించాడు. గత రెండు సీజన్లలో రహానె సూపర్‌కింగ్స్ తరఫున ఆడాడు.

ఇక్కడైనా మెరుస్తారా?

నేటి నుంచి ఓర్లీన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీ


హెచ్.ఎస్ ప్రణయ్

ఓర్లీన్స్ (ఫ్రాన్స్) : ఈ ఏడాది భారత బ్యాడ్మింటన్ స్టార్స్ ఆశించిన ప్రదర్శన చేయటం లేదు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ మినహా ఇతర విభాగాల్లోనూ ఎవరూ ఫామ్‌లో లేరు. ప్రపంచ బ్యాడ్మింటన్ టూర్‌లో భాగంగా ఓర్లీన్స్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్ నేటి నుంచి ఆరంభం కానుంది. అర్హత మ్యాచులు మంగళవారం జరుగనుండగా.. ప్రధాన టోర్నమెంట్ బుధవారం నుంచి షురూ కానుంది. పురుషుల సింగిల్స్ విభాగంలో హెచ్.ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్, కిరణ్ జార్జ్, సతీశ్ కుమార్ కరుణాకరన్‌లు బరిలో నిలువగా.. మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్ సహా ఆయుశ్ శెట్టి, తరుణ్ మానెపల్లి, సతీశ్ కుమార్, సుబ్రమణియలు అర్హత రౌండ్లో పోటీపడుతున్నారు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బాన్సోద్ మాత్రమే ప్రధాన టోర్నీకి అర్హత సాధించగా.. ఆకర్షి కశ్యప్, తస్నీమ్ మిర్, తాన్య హేమంత్, ఇషారాణిలు క్వాలిఫయింగ్ రౌండ్‌లో అదృష్టం పరీక్షించుకోనున్నారు. పురుషుల డబుల్స్‌లో సాయిప్రతీక్, కృష్ణమూర్తి రాయ్.. హరిహరణ్, రూబెన్ కుమార్‌లు బరిలో నిలిచారు. ఇటీవల తండ్రిని కోల్పోయిన సాత్విక్ పోటీలో లేడు. మహిళల డబుల్స్‌లో శృతి మిశ్రా, ప్రియ జోడీ.. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్-ఆద్య, ధ్రువ్ కపిల-తనీశ క్రాస్టో, రోహన్ కపూర్-రుత్విక శివాని జోడీలు పోటీపడుతున్నారు. భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ ఇటీవల న్యాయస్థానం ఆదేశాలతో క్రిమినల్ విచారణ ఎదుర్కొంటున్నాడు. దీంతో ఈ టోర్నమెంట్‌కు లక్ష్యసేన్ దూరంగా ఉంటున్నాడు.

ఆస్కార్ ఉత్తమ చిత్రం 'అనోరా'





'**ఓ** వేశ్య ప్రేమకథతో రూపొందిన 'అనోరా' ఉత్తమ చిత్రంగా ప్రతిష్టాత్మక ఆస్కార్ పురస్కారాన్ని సొంతం చేసుకుంది.

అంతేకాదు ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లోనూ ఈ సినిమా అవార్డులను కైవసం చేసుకుంది.

6 విభాగాల్లో నామినేషన్లు దక్కించుకున్న ఈ సినిమా ఏకంగా 5 విభాగాల్లో పురస్కారాలను అందుకోవడం విశేషం. లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో 97వ ఆస్కార్ పురస్కారాల ప్రదానోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. హాలీవుడ్ ముఖ్య తారాగణంతోపాటు సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. పలువురు నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిసి, సందడి చేశారు.

ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ (ది బ్రూటలిస్ట్), ఉత్తమ నటిగా మైకీ మ్యాడిసన్ (అనోరా) నిలవగా, ఉత్తమ సహాయ నటిగా జోయా సాల్డానా (ఎమిలియా పెరెజ్), ఉత్తమ సహాయ నటుడిగా కీరన్ కైల్ కల్కిన్ (ఏ రియల్ పెయిన్) ప్రతిష్టాత్మక ఆస్కార్‌లను సొంతం చేసుకున్నారు. గత ఏడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్ 2' ఉత్తమ సౌండ్, ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో ఆస్కార్‌ని దక్కించుకుంది.

ఈసారీ నిరాశే..

ఈ ఏడాది కూడా మన దేశీయ సినిమాలు ఆస్కార్ బరిలో నిలువలేకపోయాయి. లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్లలో నిలిచిన '**అనూజ**' లఘు చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఈ కేటగిరిలో '**ఐయామ్ నాట్ ఏ రోబో**' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది.

నవచిత్రం

కడుపుమండిన కాకుల కథ


నాని

హీరో నాని తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన రా అండ్ రస్టిక్ బ్లాక్ బస్టర్ 'దసరా' ప్రేక్షకులను, ఆయన అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది. మరోసారి నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఎస్ఎల్‌వి సినిమాస్ నిర్మాత సుధాకర్ చెరుకూరి కలిసి 'ది ప్యారడైజ్' అనే భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నారు. సోమవారం మేకర్స్ 'రా స్టేట్‌మెంట్' అనే గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.

ఇది ఫస్ట్ ఫ్రేమ్ నుండే 'రా' అనే పదాన్ని ఎందుకు ఉపయోగించారో అర్థం వచ్చేలా ప్రజెంట్ చేసింది. భాష, కథనం, నేపథ్యం అన్నీ అన్ రిఫైండ్‌గా ఉన్నాయి. ఒక పవర్ వాయిస్ ఓవర్ కథ ముఖ్యాంశాన్ని అందిస్తుంది. 'చరిత్రలో అందరూ చిలకలు, పావురాలు గురించి రాసిన్రు గానీ గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెళ్ళి నడిచే శవాల కథ. అమ్మరొమ్ములో పాలు లేక రక్తం బోసి పెంచిన ఓ జాతి కథ. ఒక దగడ్ వొచ్చి మొత్తం జాతిలో జోష్ తెచ్చిండు. థూ.. అనిపించుకున్న కాకులు తల్వార్‌లు పట్టినాయ్. ఇది ఆ కాకులని ఒక్కటి చేసిన తిరుగుబాటుదారుడి కథ ఇది.. ఆ యువకుడు నాయకుడిగా మారిన కథ' ఈ పవర్ వాయిస్ ఓవర్ ప్రేక్షకులని కట్టిపడేసింది.

తల్లి, కొడుకు విప్లవం యొక్క ఈ రా అనౌన్స్‌మెంట్, ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ కథనాన్ని, మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని సూచిస్తుంది. తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్, స్పానిష్ ఐదు భాషలలో విడుదలైంది. కన్నడ, మలయాళం, బెంగాలీ వెర్షన్‌లు కూడా త్వరలో విడుదల కానున్నాయి. ఈ చిత్రం పాన్-వరల్డ్ రేంజ్‌లో విడుదల అవుతుంది.

తెలుగులోనూ ప్రభంజనం ఖాయం


బన్నీ వాసు


ఛత్రపతి శంభాజీ మహారాజ్ అజేయమైన స్ఫూర్తిని, ధైర్యాన్ని సెలబ్రేట్ చేసుకునే చారిత్రక ఇతిహాస చిత్రం 'ఛావా' తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ పతాకంపై లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విక్కీ కౌశల్, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటించారు.

హిందీ వెర్షన్ భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన తర్వాత ఈ పవర్‌ఫుల్ కథను తెలుగులోకి డబ్ చేసి ఈనెల 7న థియేటర్లలో విడుదల చేయడానికి రంగం సిద్ధం చేశారు. ఈ తెలుగు వెర్షన్‌ను గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. సోమవారం తెలుగు ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ,'ఈ సినిమా హిందీలో ఎంత పెద్ద ప్రభంజనం సృష్టించిందో మనందరికీ తెలుసు. దీన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నందుకు చాలా గర్వపడుతున్నాం. భాష ఏదైనా మంచి సినిమా అయితే దాన్ని తెలుగులో తీసుకురావడానికి గీతా ఆర్ట్స్ ఎప్పుడూ ముందుంటుంది. గజిని, 2018, కాంతార.. ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాం. ఇది మామూలు సినిమా కాదు. మన చరిత్రని అద్భుతంగా చిత్రీకరించిన సినిమా. చాలా అద్భుతమైన ఘట్టాలతో ఈ సినిమా ఉంటుంది. ఇందులోని క్లైమాక్స్ చివరి 25 నిమిషాలు ఇండియా మొత్తం కళ్ల వెంబడి నీళ్లు పెట్టించింది. ఈ సినిమాని తెలుగులో కూడా రావాలని కోరుకున్న వాళ్లు చాలామంది ఉన్నారు' అని తెలిపారు.

ఆ ఊరికి ఉన్న శాపం ఏమిటి?


జీవీ ప్రకాష్‌కుమార్

సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా 'కింగ్స్టన్'. జి స్టూడియోస్ సంస్థతో కలిసి ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పతాకం మీద ఆయన ప్రొడ్యూస్ చేశారు. నిర్మాతగా ఆయన తొలి చిత్రమిది. గంగా ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈనెల7వ తేదీన విడుదల కానుంది.

ఈ సందర్భంగా జీవీ ప్రకాష్ కుమార్ మీడియాతో ముచ్చటించారు.

- ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఇప్పటి వరకు ఇటువంటి సినిమా రాలేదు. దీన్ని ఫ్రాంచైజీలా చేయాలని అనుకుంటున్నాం. మా దగ్గర నాలుగు పార్టుల వరకు కథ రెడీగా ఉంది.
- సముద్ర తీరం పక్కన ఒక ఊరు ఉంటుంది. ఆ ఊరిలో జాలరి పాత్ర చేశాను. సాధారణంగా జాలర్లు అందరూ సముద్రంలో వేటాడడానికి వెళతారు. అయితే ఆ ఊరి ప్రజలు ఎవరూ సముద్రంలోకి వెళ్లరు. ఆ ఊరికి ఒక శాపం ఉంటుంది. అది ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. శాపాన్ని ఎదిరించాలని హీరో సముద్రంలోకి వెళ్తాడు. అక్కడ ఏం జరిగిందనేది సినిమా. ఇండియాలో ఫస్ట్ సీ అడ్వెంచర్స్ థ్రిల్లర్ సినిమా ఇది. సముద్రంలోకి వెళ్ళిన తర్వాత హీరోలకు జాంబీలు ఎదురవుతారు. అలాగే ఆత్మలు కూడా ఉంటాయి. 'బాహుబలి', 'కాంతార' సినిమాలు ప్రేక్షకులను ఓ కొత్త వరల్డ్‌లోకి తీసుకెళ్ళాయి. ఈ సినిమా కూడా ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. హీరోగా 25 సినిమాలు... సంగీత దర్శకుడిగా 100 సినిమాలు... ఒకేసారి ఈ మైలురాయి చేరుకోవడం, అలాగే ఈ సినిమాతో నిర్మాతగా మారటం చాలా సంతోషంగా ఉంది.

కవితాత్మకంగా 'అందమా..'



అనంతిక

మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న చిత్రం '8 వసంతాలు'. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ ఇది. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'అందమా అందమా'ను విడుదల చేసి. మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు.

సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక అందమైన లవ్ మెలోడీని స్వరపరిచారు. ఇది ఒక యువకుడి మనసుని దోచుకున్న అమ్మాయి పట్ల అతని అనురాగాన్ని ప్రజెంట్ చేస్తోంది. విన్నవెంటనే కనెక్ట్ అయ్యే ఈ పాట ఆడియన్స్‌ని కట్టిపడేసింది. వనమాలి రాసిన సాహిత్యం కవితాత్మకంగా ఉంది. హేషమ్ అబ్దుల్ వహాబ్, ఆవాని మల్హార్‌తో కలసి మెస్మరైజింగ్‌గా ఈ పాటని ఆలపించారు. హను రెడ్డి, అనంతిక బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. విజువల్స్ పాటలానే ఆకట్టుకున్నాయి.

ఈ చిత్రానికి నిర్మాతలు : నవీన్ యెర్నేని, వై రవిశంకర్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత : బాబాసాయి కుమార్ మామిడిపల్లి

'పెళ్లి కాని ప్రసాద్'..


సప్తగిరి

సప్తగిరి నటించిన అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకుడు. విజన్ గ్రూప్‌కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 21న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎల్ఎల్‌పి) విడుదల చేయనుంది. సోమవారం హీరో ప్రభాస్ ఈ చిత్ర టీజర్‌ని లాంచ్ చేశారు.

'ప్రసాద్ అనే నేను.. కట్నం శాసనాల గ్రంథంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు గౌరవం ఇస్తూ తర తరాలుగా కట్నం విషయంలో మా తాతముత్తాతలు ఫాలో అవుతున్న షరతులకు కట్టుబడి ఉంటానని మా తాతముత్తాతల మీద ప్రమాణం చేస్తున్నా' అంటూ సప్తగిరి చెప్పే డైలాగ్స్‌తో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగింది.

శాసనాల గ్రంథం ప్రకారం అతను పెళ్లి చేసుకోవడానికి కనీసం 2 కోట్ల రూపాయలు కట్నం తీసుకోవాలి - అంతకన్నా తక్కువ అయితే కుదరదు. మరో సవాల్ ఏమిటంటే, కట్నం నగదు రూపంలో చెల్లించాలి. ఇంత కఠినమైన పరిస్థితులలో సప్తగిరి పెళ్లి కాని ప్రసాద్ (శాశ్వత బ్రహ్మచారి)గా ఎప్పటికీ ఉంటాడా?, లేక పెళ్లి అవుతుందా? అనేది చాలా హిలేరియస్‌గా ప్రజెంట్ చేశారు మేకర్స్.

ప్రేమలో కొత్త కోణం..


వర్ష, మిథున్ చక్రవర్తి, శ్వేత

మిథున్ చక్రవర్తి హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా తమిళ, తెలుగు భాషల్లో 'లవ్ స్టోరీ బిగిన్స్' చిత్రం మొదలైంది. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై ప్రేమలోని కొత్త కోణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మిథున్ సరసన వర్ష - శ్వేత నటిస్తున్నారు. ఈ చిత్రం కోసం హీరో-హీరోయిన్లపై చిత్రీకరించిన 'వస్తావా' అనే పాటను మీడియా సమావేశంలో ఆవిష్కరించారు.

అమర్ గీత్ సంగీత సారథ్యంలో శివమణి రాసిన ఈ పాటను భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు.

ఇదే పాటను దుబాయి నుంచి కూడా విడుదల చేయడం విశేషం.

హీరో, దర్శకుడు, నిర్మాత మిథున్ చక్రవర్తి మాట్లాడుతూ,'చిన్నప్పటినుంచి సినిమాలే లోకంగా పెరిగాను. సినిమాలే నా జీవితం అని ఫిక్సై పోయాను. నా జీవితంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా బోలెడు వినోదానికి రవ్వంత సందేశం జోడించి దీన్ని తెరకెక్కిస్తున్నాను. ప్రేమ చిత్రాల్లో ఓ కొత్త ఒరవడిని ఈ సినిమా సృష్టిస్తుంది' అని అన్నారు.

ఇందులో చిత్రంలో నటించే అవకాశం లభించడం పట్ల హీరోయిన్లు వర్ష, శ్వేత ఆనందం వ్యక్తం చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు దుబాయిలో షూటింగ్ జరుపుకునే ఈ సినిమా ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పోలీసులకు దీటుగా పని చేయాలి

- ఏవోబీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు పోలీసులకు దీటుగా పని చేసి డిపార్టుమెంట్‌కు మంచి పేరు తేవాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని ఆబ్కారి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మంది సిబ్బందికి ఆయన నగదు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం గంజాయి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో పట్టుబడుతోందని చెప్పారు. ఆంధ్రా ఒడిశా సరిహద్దు ద్వారా స్మగ్లర్లు దాన్ని రవాణా చేస్తున్న నేపథ్యంలో మరింత నిఘా పెట్టాలని ఆదేశించారు. గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్ వరకు పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలో గంజాయిని, డ్రగ్స్‌ను నిర్మూలించాలనే ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటీ కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అదనపు కమిషనర్లు ప్రణవీ, గణేష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు అంజిరెడ్డి, మహిపాల్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సర్కార్ భేష్

- జాతీయ రైతు సంఘాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతోందని జాతీయ రైతు సంఘాల నాయకులు ప్రశంసించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన జాతీయ రైతు సంఘాల నాయకుల బృందం రెండు రోజులుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించింది. సోమవారం హైదరాబాద్ బీఆర్కే భవన్‌లోని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను కలిసింది. రాష్ట్రంలో రైతులు, వ్యవసాయ కోసం అమలవుతున్న పథకాలపై వారు ఆరా తీశారు. ప్రధానంగా దేశంలో ఎక్కడా లేనివిదంగా రాష్ట్రంలో ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ పథకం ద్వారా రైతులు రుణ విముక్తులయ్యారని కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి వారికి వివరించారు. అదే విధంగా సన్నాలకు రూ.500 బోనస్ ద్వారా రాష్ట్రంలో సన్నాల సాగు అమాంతం పెరిగిందనీ, దాని ద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నట్టు తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు కూడా వివరించారు. జాతీయ రైతు సంఘం నేతలు సైతం రెండు రోజులుగా రాష్ట్రంలో పర్యటించిన విషయాలపై కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తో చర్చించారు.

బీఆర్ఎస్ వల్లే సాగునీటి ఇబ్బందులు

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ కారణంగానే రాష్ట్రంలో సాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంలో కేసీఆర్ సొంత ఎజెండాతోనే సాగునీటి సమస్యలు వచ్చాయని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా తమ తప్పులను ఒప్పుకుంటే ప్రజలు క్షమిస్తారని సూచించారు. ప్రాజెక్టును దిగువన నిర్మించి పైకి నీరు వదులుతున్న వ్యక్తి భూప్రపంచంలో ఎక్కడా దొరకరని ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఎస్ఎల్బీసీ పనులు 55 శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. కేసీఆర్ సీఎం అయ్యాక సంవత్సరానికి కిలోమీటర్ తవ్వారని తెలిపారు. అప్పుడే దాన్ని పూర్తి చేస్తే ఇబ్బంది వచ్చేది కాదని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాలనీ సీఎం రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ, రాయలసీమ ప్రాజెక్టు పేరు మీద కృష్ణా జలాలను తరలించడాన్ని అడ్డుకోవాలని కోరారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలతో జగిత్యాల, ధర్మపురి ప్రాంతాన్ని ముంపునకు గురి చేశారని విమర్శించారు.

హరీశ్ రావు దుబాయ్‌కు ఎందుకు వెళ్లారు?

- అదే రోజు నిర్మాత కేదార్ మరణం
- చావుపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలి : భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుబాయ్‌కు ఎందుకు వెళ్లారు? మార్చి 6న స్నేహితుని ఇంట వివాహముంటే ఫిబ్రవరి 22న ఎవరి పెళ్లిలో బ్యాండ్ కొట్టడానికి వెళ్లారు? ప్రతి విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసే హరీశ్‌రావు దుబాయ్ పర్యటన వివరాలు ఎందుకు పోస్ట్ చేయలేదు? అంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ రావు దుబాయ్ వెళ్లిన రోజే నిర్మాత కేదార్ మరణించారని గుర్తుచేశారు. ఈ మరణంపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకునేందుకే దుబాయ్ వెళ్తుంటారనీ, హరీశ్ రావు లూటీ చేసిన డబ్బులు దాచుకునేందుకే వెళ్లారని ఆరోపించారు. హరీశ్ రావుకు శవ రాజకీయాలు కొత్త కాదనీ, ఎలక్షన్లు, కలక్షన్లు హరీశ్ రావు నినాదమని విమర్శించారు. ఆయన డిక్షనరీలో మొదటి పదాలు అగ్గిపెట్టె, రాజీనామాలేనని ఎద్దేవా చేశారు. సామాజిక మాధ్యమాల్లో రూ.కోట్లు ఖర్చు పెట్టిన కేసీఆర్‌కు ఎస్ఎల్బీసీని పూర్తి చేసే చిత్తశుద్ధి లేదని తెలిపారు. నల్లగొండలో బీఆర్ఎస్‌కు నాయకులే లేరన్నారు. గతంలో ప్రమాదాలు జరిగినప్పుడు కేసీఆర్ ఎప్పుడైనా వెళ్లారా? అని ప్రశ్నించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. సీఎం ఢిల్లీకి వెళితే పీఎం సహకరిస్తున్నా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏమీ రానివ్వడం లేదని విమర్శించారు.

ఎన్ఈపీ హిందీని ఇంపోజ్ చేయదు

- కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పునరుద్ఘాటన



న్యూఢిల్లీ : దేశంలో ఇప్పుడు హిందీ భాష వివాదం నడుస్తున్నది. ఈ భాషను కేంద్రం తమపై బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నదని తమిళనాడు వంటి రాష్ట్రాలు ఆరోపిస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) రాష్ట్రాలలో హిందీని ఇంపోజ్ చేయదని పునరుద్ఘాటించారు. తమిళనాడులో వ్యతిరేకత రాజకీయ లక్ష్యాల వల్లే అని చెప్పారు."ఎన్ఈపీ 2020 వివిధ భారత భాషలపై దృష్టి పెడుతుంది. ఇది హిందీ, తమిళం, ఒడియా, పంజాబీ.. ఏదైనా కావచ్చు. అన్ని భాషలకు సమ ప్రాధాన్యత ఉంటుంది. రాజకీయాల కారణంగానే కొందరు ఎన్ఈపీని వ్యతిరేకిస్తున్నారు. కేవలం హిందీ మాత్రమే ఉంటుందని ఎన్ఈపీ 2020లో మేము ఎక్కడా చెప్పలేదు. విద్య అనేది మాతృ భాష ఆధారంగానే ఉంటుందని మాత్రమే చెప్పాం. తమిళనాడులో అది తమిళంలో ఉంటుంది" అని కేంద్ర మంత్రి చెప్పారు. త్రిభాష ఫార్ములాలో భాగంగా హిందీని మూడో భాషగా ఇంపోజ్ చేసే ప్రయత్నాలను తమిళనాడులోని అధికార డీఎంకేతో పాటు ఇతర రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇది కాస్తా రాష్ట్రం వర్సెస్ కేంద్రంగా మారింది. దీనిపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యతిరేకత వ్యక్తం చేస్తూ మాట్లాడిన తర్వాత కేంద్ర మంత్రి ఈ విధంగా స్పందించారు.

వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దాం

- ఈఎన్టీ సమస్యలను ఆరోగ్యశ్రీలోకి తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం : వరల్డ్ హియరింగ్ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల మా ఇఎన్‌టీ ఆస్పత్రి ఆవరణలో ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన ఆమె పోస్టర్‌ను ఆవిష్కరించారు.శస్త్రచికిత్సలు చేయించుకుని, ఆరోగ్యవంతులైన చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం వైద్యులను సత్కరించారు. కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల సమాజంలో కొంతమంది వినికిడి లోపంతో ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారికి మనమంతా అండగా నిలిచి... సహకరించాల్సిన అవసరముందన్నారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వినికిడి లోపమనే సమస్య కూడా చాలా ప్రధానమైందని తెలిపారు. ఈ సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా... ముఖ్యంగా మన దేశంలోనూ ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో 5 కంటే ఎక్కువ మందికి (సుమారు 43 కోట్లు) వినికిడి లోపంతో బాధపడుతున్నారనే విషయాన్ని గణాంకాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడు తారంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నాయని వివరించారు. చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయొచ్చని వివరించారు. మా ఇఎన్‌టీ లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేయటం హర్షణీయ మన్నారు. మా ఈఎన్టీ గ్రూప్ చైర్‌పర్సన్ సునీత కుమార్ ఆస్పత్రి ఎండీ మేఘనాథ్, ఈఎన్టీ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ దంత వైద్యులపై చర్యలు తీసుకోండి

టీడీసీకి డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నకిలీ దంత వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఆల్ ఇండియా డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ల ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపులో భాగంగా రాష్ట్రంలో తెలంగాణ డెంటల్ కౌన్సిల్ చైర్మెన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంజూర్ మాట్లాడుతూ నకిలీ దంత వైద్యులు చేసే తప్పుడు వైద్యంతో ప్రజారోగ్యానికి ప్రమాదంతో పాటు దంత వైద్యుల వృత్తి విశ్వసనీయత కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ, సరైన స్టెరిలైజేషన్ లేకుండా ఉపయోగించే పరికరాలతో రోగులకు హెపటైటిస్ బీ, సీతో పాటు హెచ్ఐవీ సోకే ప్రమాదముందని హెచ్చరించారు.


నోటి క్యాన్సర్‌తో పాటు అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశముందని తెలిపారు. సరైన రోగ నిర్ధారణ లేకుండా చేస్తున్న ప్రమాదకర ప్రొసీజర్లతో శాశ్వతంగా నష్టం కలుగుతుందన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌ను ప్రతి రాష్ట్రం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చట్టపరమైన చర్యలకు పూనుకోవాలని కోరారు. వారం రోజుల పాటు యాంటీ క్వాకరీ వారోత్సవాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో చార్మినార్, మలక్‌పేట తదితర ప్రాంతాల్లో బహిరంగంగానే నకిలీ దంతవైద్యులు రెచ్చిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారి వల్ల కొన్ని సందర్భాల్లో ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకే క్యాడర్ ఉద్యోగులు వేర్వేరు జీతాలు

- మున్సిపల్ వార్డు అధికారుల ఆందోళన
- బేసిక్ పే ఒకరికి రూ.22,240, మరొకరికి రూ.24,250
- వేతన వ్యత్యాసాన్ని సవరించాలి : పీఆర్సీ కమిటీకి ఉద్యోగుల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వారు ఒకే క్యాడర్ ఉద్యోగులు. ఒక క్యాడర్‌కు ఒకే జీతం ఇవ్వాలి. కానీ రాష్ట్రంలో ఒకే క్యాడర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేర్వేరు జీతాలు ఇస్తుండడం గమనార్హం. అవును ఇది నిజమే. రాష్ట్రంలో మున్సిపల్ వార్డు అధికారులుగా పనిచేస్తున్నారు. వేర్వేరు జీతాలు ఇస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఇటీవల గ్రూప్-4 నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలో అన్ని మున్సిపాల్టీల్లో కలిపి 1,862 మంది వార్డు అధికారులను ప్రభుత్వం నియమించింది. వారి బేసిక్ పే రూ.22,240 నుంచి రూ.67,300గా నోటిఫికేషన్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఇప్పటికే రెవెన్యూ శాఖ నుంచి వచ్చి మున్సిపల్ శాఖలో



పనిచేస్తున్న 1,200 మంది వార్డు అధికారుల బేసిక్ పే రూ.24,250 నుంచి రూ.72,850గా అమలు చేస్తున్నది. అంటే వారికి జూనియర్ అసిస్టెంట్ స్కేల్‌ను ప్రభుత్వం ఇస్తున్నది. ఒకే రకమైన క్యాడర్‌లో ఉంటూ ఒకే రకమైన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వేర్వేరు జీతాలు ఇస్తుండడం గమనార్హం. దీనిపై కొత్తగా నియామకమైన వార్డు అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం పేస్కేల్‌ను సవరించాలి

గ్రూప్-4 ఉద్యోగాలంటేనే జూనియర్ అసిస్టెంట్ క్యాడర్. అందరికీ డిగ్రీ అర్హతతోనే ఉద్యోగాలు వస్తాయి. మున్సిపల్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌కు ఒక రకమైన పే స్కేల్, వార్డు అధికారులకు ఒక రకమైన పే స్కేల్ అమలు చేయడంతో వారు గందరగోళానికి గురవుతున్నారు. రెండు రకాల పేస్కేల్‌ను అమలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. దీన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరుతూ పీఆర్సీ కమిటీకి వేల సంఖ్యలో ఉద్యోగులు రిజిస్టర్ పోస్టు ద్వారా పీఆర్సీ కమిటీకి లేఖలను పంపించారు. న్యాయం చేయాలని కోరారు.

మాకు రూ.4 వేల వేతనం తక్కువ : మఠం శివానందస్వామి, మున్సిపల్ వార్డు అధికారి

గ్రూప్-4 నియామకాలను రాష్ట్ర ప్రభుత్వం వేగంగా పూర్తి చేసింది. పేస్కేల్‌లో వ్యత్యాసం వల్ల మాకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది. మాతోపాటు ఎంపికైన వారి కంటే మాకు రూ.నాలుగు వేల వేతనం తక్కువగా వస్తున్నది. దాన్ని ప్రభుత్వం, పీఆర్సీ కమిటీ సరిచేసే విధంగా సవరించాలి. గ్రూప్-4 ద్వారా ఇతర శాఖల్లో ఎంపికైన ఉద్యోగులు మా కంటే రూ.నాలుగు వేల వేతనం ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ వేతన వ్యత్యాసాన్ని సరిచేయాలి.



కేంద్ర నిధులు అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి

బీఆర్ఎస్‌కు బినామీగా మారిన కేంద్ర మంత్రి
రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కేంద్రం నుంచి నిధులు తేవడంలో కిసాన్ రెడ్డికి ప్రణాళిక లేదని, కేంద్రం హామీలు ఇచ్చినా, నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా.. కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రానికి నిధులు రావడం లేదంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి రావాల్సిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వరంగల్ ఎయిర్ పోర్టు తన వల్లే వచ్చిందని పక్క రాష్ట్ర కేంద్ర మంత్రితో చెప్పించుకున్న ఘనత కిషన్ రెడ్డిదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్‌ను తొలగించి కేసీఆర్ బినామీగా కిషన్ రెడ్డి అధ్యక్షులు అయ్యాడని ఆరోపించారు. ఇప్పుడు కూడా బీఆర్ఎస్‌కు బినామీగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. తామేమీ కిషన్ రెడ్డిని బిచ్చం అడగడం లేదని, రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడుగుతున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా ఇక్కడి కేంద్ర మంత్రులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో చెప్పాలన్నారు. కేంద్రంలో కులగణన ఆమోదింపచేసే బాధ్యత కేంద్ర మంత్రులు తీసుకోవాలని చెప్పారు. కుల గణనపై తాను స్వయంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుకు ఫారాలు పంపినా వివరాలు ఇవ్వలేదన్నారు. కుల గణనపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతిక హక్కు ఇక లేదన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మెన్ బోలిశెట్టి శివయ్య, మార్కెట్ చైర్మెన్ కంది తిరుపతి రెడ్డి, వైస్ చైర్మెన్ బంక చందు, చిత్తారి పద్మ రవీందర్, వెన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తాం

మార్చి 8లోపు హామీలపై ప్రకటన చేయాలి
లేకుంటే సోనియాగాంధీకి లక్షలాది పోస్టు కార్డులు పంపిస్తాం : పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లో ఆమె పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8లోపు హామీలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులు పంపిస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10 వేల పోస్టు కార్డులను పంపించారు. రూ.2,500 హామీతో పాటు అన్ని హామీలను అమలు చేయాలని కోరారు. వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. హామీల అమలుపై మార్చి 8 లోగా ప్రకటన చేయకపోతే 10 వేల మంది మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామనీ, అన్ని గ్రామాల్లో మహిళలను కూడగట్టి లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియాగాంధీకి పంపిస్తామని తేల్చిచెప్పారు. మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని ఆమె విమర్శించారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తు చేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో మహిళా అంశాలపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు పదుల సంఖ్యలో మహిళలకే తప్ప పెద్దగా ప్రయోజనం లేదన్నారు. రూ.2,500 సాయం, యువతకు స్కూటీలు, వడ్డీ లేని రుణాల పరిమితి రూ.20 లక్షలకు పెంచడం, అభయహస్తం నిధుల విడుదల హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలపై 20 శాతం నేరాలు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా కార్మికులకు ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీ కార్మికుల జీతాలు పెంచుతామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

ఓలా ఎలక్ట్రిక్‌లో 1000 మందిపై వేటు..!

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీదారు ఓలా ఎలక్ట్రిక్ మరోమారు ఉద్యోగులపై వేటుకు సిద్ధం అవుతోందని తెలుస్తోంది. ఈ దఫా 1,000 మంది సిబ్బందికి ఉద్వాసన పలుకనుందని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఇందులో శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఉద్వాసనలు ఉన్నట్టు తెలుస్తోంది. గతేడాది నవంబర్‌లోనూ 500 మందిని రోడ్డున పడేసింది. కాగా.. ఇటీవల కంపెనీకి నష్టాలు పెరగడంతో పొదుపు చర్యలకు దిగుతోంది. ఉద్వాసనలపై మళ్లీ వార్తలు రావడంతో ఆ కంపెనీ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాలను చవి చూసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.376 కోట్ల నష్టాలతో పోల్చితే మరింత పెరిగాయి. విద్యుత్ వాహన రంగంలో పెరుగుతోన్న పోటీ.. మరోవైపు ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సర్వీసు లోపాలను సరిదిద్దుకునేందుకు ఇటీవల భారీ మొత్తంలో వ్యయాలు చేయడం ఆ కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌పై మరింత ఒత్తిడిని పెంచాయి. విస్తరణలో భాగంగా తన స్టోర్లను 800 నుంచి ఏకంగా 4,000కు పెంచేసింది. కొన్ని నెలలుగా ఓలా ఎలక్ట్రిక్ పలు



వివాదాలతో తన బ్రాండ్ గుర్తింపును కోల్పోయే పరిస్థితి చోటు చేసుకుంది. ముఖ్యంగా అమ్మకాల తర్వాత సర్వీసింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు, సేవలపై వాహన దారుల నుంచి భారీగా ఫిర్యాదులు చేస్తున్నారు. వినియోగ దారుల హక్కుల ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ వచ్చాయి. వీటిపై జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడంతో సెంట్రల్ కన్జూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో విస్తరణ, కొత్త సర్వీసు సెంటర్ల పై దృష్టి పెట్టింది. ఇదే క్రమంలో వ్యయాలు పెరిగాయి. దీంతో కంపెనీ పొదుపు చర్యల్లో భాగంగా వేలాది మంది ఉద్యోగులకు ఎసరు పెడుతోందని తెలుస్తోంది.

రిలయన్స్, టాటా మోటార్స్ షేర్లు డీలా

- దలాల్ స్ట్రీట్‌ను వీడని నష్టాలు
- సెన్సెక్స్ 112 పాయింట్ల పతనం
- ఏడాది కనిష్టానికి 1100 స్టాక్స్

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. ట్రంప్ టారిఫ్ దెబ్బలకు తోడు భారత మార్కెట్లు, ఆర్థిక వ్యవస్థల్లో ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో విదేశీ సంస్థాగత మదుపర్లు తమ పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. ఈ పరిణామాలతో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్ సహా దాదాపు 1100 స్టాక్స్ ఏడాది పైగా కనిష్టానికి పడిపోవడం మార్కెట్ల తీవ్ర ప్రతికూల పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ఎఫ్ఐఐల విక్రయాలకు తోడు దేశీయంగా జీడీపీ అంచనాలు పడిపోవడం, రూపాయి విలువపై ఒత్తిడి తదితర పరిణామాలు దలాల్ స్ట్రీట్‌ను ప్రభావితం చేస్తోన్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం సెషన్‌లోనూ అమ్మకాల పరంపర కొనసాగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, అదానీ పోర్ట్స్ తదితర షేర్ల ఒత్తిడితో బీఎస్ఈ సెన్సెక్స్ ఓ దశలో 73వేల దిగువకు జారుకుంది. 112 పాయింట్ల నష్టంతో 73,085కి పడిపోయింది. ఇంట్రాడేలో 73,650-72,785 మధ్య కదలాడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 5 పాయింట్లు తగ్గి 22,119 వద్ద ముగిసింది. దీంతో ఎన్ఎస్ఈ వరుసగా తొమ్మిదో సెషన్‌లోనూ నష్టాలు చవి చూసినట్లయ్యింది. గడిచిన ఐదు నెలల్లో విదేశీ మదుపర్లు రూ.3 లక్షల కోట్ల పైగా విలువ చేసే ఈక్విటీను విక్రయించారు.సెన్సెక్స్-30లో రిలయన్స్



ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి ఇండియా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌యుఎల్, సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్ తదితర స్టాక్స్ అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, లార్సెన్ అండ్ టర్బో, ఎస్‌బిఐ తదితర స్టాక్స్ లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ దాదాపు 15 నెలల కనిష్టానికి పడిపోయింది. సోమవారం సెషన్‌లో ఓ దశలో 3 శాతం పతనమై రూ.1,161.40 కనిష్టానికి దిగజారింది. తుదకు 2.17 శాతం నష్టంతో రూ.1,174 వద్ద ముగిసింది. ఈ స్టాక్ ఫిబ్రవరి 10 నుంచి ఇప్పటి వరకు దాదాపు పది శాతం నష్టపోయింది. ఈ సూచీ 2023 నవంబర్ 13 నాటి కనిష్ఠ స్థాయి వద్ద ట్రేడింగ్ అవుతోంది. టాటా మోటార్స్, ఆసియన్ పెయింట్స్, ఎస్‌బిఐ, హెచ్‌యుఎల్, టైటన్, డిమార్ట్, డాక్టర్ రెడ్డీస్, యెస్ బ్యాంక్, బ్రిటానియా తదితర షేర్లు 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకాయి.

సెబీ మాజీ చీఫ్‌ను అరెస్టు చేయొద్దు

- బాంబే హైకోర్టుకు మాధబి బచ్

ముంబయి : స్టాక్ మార్కెట్ మోసాలు, నియంత్రణ సంబంధిత ఉల్లంఘనల కేసులో సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న ముంబయి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు. మాధబి, సహా మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని ఏసీబీని ముంబయి ప్రత్యేక కోర్టు శనివారం ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై మాధబి, సెబీ హోల్ టైమ్ సభ్యులు అశ్వని భాటియా, అనంత్ నారాయణ్ జి, కమలేష్ చంద్ర వర్ష్నీ, బిఎస్ఇ చైర్మన్ ప్రమోద్ అగర్వాల్, సిఇఒ సుందరరామన్ రామమూర్తిలు హైకోర్టులో వ్యక్తిగతంగా పిటిషన్లు దాఖలు చేశారు. వీరు దాఖలు చేసిన పిటిషన్లను బాంబే హైకోర్టు అత్యవసర విచారణకు స్వీకరించింది. మంగళవారం వీటిపై విచారణ చేపట్టనున్నట్టు తెలిపింది. అంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు న్యాయమూర్తి శివ కుమార్ డిగే ఎసిబి వర్గాలను ఆదేశించారు. మాధబి నియంత్రణకు సంబంధించిన లోపాలు జరిగినట్లు, కుమ్మక్కు అయినట్లు ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని, వీటిపై న్యాయమైన, నిష్పాక్షిక దర్యాప్తు అవసరమని ప్రత్యేక కోర్టు అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఓ కంపెనీని స్టాక్ ఎక్స్చేంజ్‌లో మోసపూరితంగా లిస్టింగ్ చేశారని, ఇదంతా రెగ్యులేటరీ అథారిటీస్ చూసీ చూడనట్టు వ్యవహరించడం వల్ల జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



మార్కెట్లోకి షార్ప్ కొత్త ఏసీ ఆవిష్కరణలు

హైదరాబాద్ : జపాన్‌కు చెందిన ప్రముఖ గృహోపకరణాల కంపెనీ షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ (ఇండియా) మార్కెట్లోకి ఎయిర్ కండీషనింగ్ టెక్నాలజీలో సరికొత్త ఆవిష్కరణలను విడుదల చేసినట్లు తెలిపింది. భారత మార్కెట్లోకి రియ్యా సీర్యో, ప్లాస్మా చిల్ సిరీస్‌లతో అడుగుపెడుతున్నట్టు షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఒసాము నరిటా వెల్లడించారు. ఈ అధునాతన ఎయిర్ కండిషనర్లు అసమానమైన శీతలీకరణ పనితీరు, శక్తి సామర్థ్యంతో వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చనున్నాయన్నారు. వీటి ప్రారంభ ధరలు రియ్యా సిరీస్‌లో రూ.39,999, సెరియోలో రూ.32,499, ప్లాస్మా చిల్‌లో రూ.32,999గా ఉంటాయన్నారు.



హీరో మోటో అమ్మకాలు 17 శాతం పతనం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహనాల కంపెనీ హీరో మోటో కార్ప్ అమ్మకాలు అమాంతం పడిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎగుమతులతో కలుపుకుని ఆ కంపెనీ విక్రయాలు 17 శాతం క్షీణించి 3,88,068 యూనిట్లుగా నమోదయ్యాయి. 2024 ఇదే నెలలో 4,68,410 యూనిట్లను విక్రయించింది. గడిచిన ఫిబ్రవరిలో ఈ కంపెనీ దేశీయ అమ్మకాలు 3.57 లక్షల యూనిట్లుగా నమోదు కాగా.. 2024 ఇదే నెలలో 4.45 లక్షల యూనిట్లను విక్రయించింది. ఇదే నెలలో 23,153 యూనిట్ల ఎగుమతులు జరగ్గా.. గడిచిన ఫిబ్రవరిలో 30,772 యూనిట్లకు పెరగడం ఆ కంపెనీకి కొంత ఉపశమనం కలిగించాయి.

పుతిన్ కంటే వాళ్లే డేంజర్

- ట్రంప్ పోస్టు వైరల్

వాషింగ్టన్ : "మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పని లేదు. మన దేశంలోకి ప్రవేశించే అసాంఘిక శక్తులు , మాదక ద్రవ్యాల మాఫియా, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టిసారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు.

రెండోసారి అమెరికా పగ్గాలు చేపట్టిన డోనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. తమదేశంలో ఉండటానికి సరైన పత్రాలు లేని, అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని ట్రంప్ వెనక్కి పంపుతున్నారు. ఈక్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై నిరసన వ్యక్తమవుతోన్నా వెనక్కి తగ్గడం లేదు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆయా దేశాలకు పంపేందుకు వాణిజ్య, సైనిక విమానాలను అమెరికా వినియోగిస్తోంది. అక్రమంగా వలసవెళ్లిన కొందరు భారతీయుల్ని సైనిక విమానాల్లో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. అలాగే తాను తీసుకున్న చర్యల వల్లే అమెరికా-మెక్సికో సరిహద్దుల్లో అక్రమ వలసలు భారీగా తగ్గినట్టు ఇప్పటికే ఆయన వెల్లడించారు.

తన పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్లు పేర్కొంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన మొదటివారంలో 7,287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది.

ఫ్యామిలీతో హాలిడేకి వెళ్లిన జేడీ వాన్స్‌కు నిరసన సెగ

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు నిరసన సెగ తగిలింది. జేడీ వాన్స్ తన కుటుంబంతో కలిసి స్కీ హాలిడే కోసం వెర్మోంట్ కు వెళ్లారు. అక్కడ స్థానికులు ఉక్రెయిన్ అనుకూల ప్లకార్డులను పట్టుకుని ఉపాధ్యక్షుడికి స్వాగతం పలికారు. ఉపాధ్యక్షుడి పర్యటనను వ్యతిరేకిస్తూ వెర్మోంట్‌లోని వెయిట్స్‌ఫీల్డ్‌లో వందలాది మంది నిరసనకారులు ఒకచోట చేరి నిరసన తెలిపారు. జెలెన్‌స్కీ అనుసరిస్తున్న వైఖరిపై ట్రంప్‌తో పాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. దీంతో న్యూయార్క్, లాస్ ఏంజెల్స్, బోస్టన్‌లో వందలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉక్రెయిన్‌కు మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు.

ఉక్రెయిన్‌కు అండగా యూరోపియన్ దేశాలు

- లండన్‌లో ఈయూ నేతలు

లండన్ : రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు ఉక్రెయిన్‌తో కలసి బ్రిటన్, ఫ్రాన్స్ శాంతి ఒప్పందాన్ని రూపొందిస్తున్నాయని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ వెల్లడించారు. ఈ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సమర్పిస్తామని ఆయన ప్రకటించారు. ప్రపంచ దేశాలను నివ్వెరపరిచిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ట్రంప్‌ల వాగ్యుద్ధం నేపథ్యంలో ఇదే సరైన దిశలో సరైన చర్యగా ఆయన అభివర్ణించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి

కాకినాడ : కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం జంక్షన్ సమీపంలోని 216 నంబరు జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన రౌతుల హర్షవర్ధన్ (15), వేణుం మణికంఠ (17), షేక్ అబ్దుల్లా (15) కలిసి బూరుగుపూడి నుంచి ద్విచక్రవాహనంపై జగ్గంపేటకు బయలుదేరారు. రామవరం సమీపానికి వచ్చేసరికి భారీ సామగ్రిని తరలించే ట్రాలీని ఓవర్‌టేక్ చేయబోయి దానిని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో హర్షవర్ధన్, అబ్దుల్లా అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మణికంఠను స్థానిక సిహెచ్‌సికి తరలించినా ఫలితం లేకపోయింది.సమాచారం అందుకున్న జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. ట్రాలీ డ్రైవర్ పరారీలో ఉన్నారని, కేసు నమోదు చేశామని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

స్వర్ణాంధ్ర విజన్ సాధనలో తొలి అడుగు వేశాం!

- గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటు ప్రారంభంలో సీఎం

అమరావతి : గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటు ప్రారంభంతో స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో తొలి అడుగు వేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. తిరుపతిలోని రాక్‌మాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంటును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఉండవల్లిలోని తన నివాసం నుండి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు సరికొత్త విధానంతో సాంకేతిక కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, కాలుష్యనివారణలో కొత్త బెంచ్‌మార్కును నిర్దేశిస్తుందని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో రాష్ట్రాన్ని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగవుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులపై కారెక్కిస్తారా?

మంత్రి దారుణంపై భగ్గుమన్న బెంగాల్
రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆందోళనలు



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో అధికార టిఎంసి నేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసు జాదవ్‌పూర్ యూనివర్శిటీలో ఆందోళన చేస్తోన్న విద్యార్థులపైకి కారెక్కించారు. ఈ ఘటనతో పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ఢిల్లీలో పశ్చిమ బెంగాల్ భవన్‌ను ఎస్ఎఫ్ఐ శ్రేణులు ముట్టడించాయి. విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసును అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్, సిలిగురి, డార్జిలింగ్‌తో సహా ఉత్తర బెంగాల్‌లో వివిధ ప్రాంతాల్లో శాంతియుతంగా ఆందోళన చేస్తోన్న ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలపై టిఎంసి విద్యార్థి సంఘం తృణమూల్ ఛత్ర పరిషత్, టిఎంసి గూండాలు దాడికి పూనుకున్నారు. మిడ్నాపూర్‌లోని విద్యాసాగర్ విశ్వవిద్యాలయంతోపాటు వివిధ యూనివర్శిటీల్లోకి బయట వ్యక్తులు చొరబడి దాడి చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం (జెయు) శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసు పర్యటన సందర్భంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంలో విద్యార్థులు, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పశ్చిమ బెంగాల్ కళాశాల, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల సంఘం (డబ్ల్యుబిసియుపిఎ) వార్షిక సర్వసభ్య సమావేశంలో బసు హాజరైన సందర్భంగా రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించాయి. మంత్రి బ్రాత్య బసు తిరిగి వెళ్తున్న సందర్భంగా ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ శ్రేణులపైకి కారును ఎక్కించారు. దీంతో పలువురు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను గాయాలయ్యాయి. విద్యార్థులను గాయపరిచిన మంత్రి బ్రాత్య బసును అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. మంత్రి వెళ్లిపోయిన కొద్దిసేపటికే వామపక్ష ఉపాధ్యాయ సంఘం కార్యాలయం దగ్ధం చేశారు. పోలీసులు రెండు సుమోటో కేసులు సహా ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

అర్జెంటీనాలో వందకు పైగా ఆరోగ్య సంఘాల నిరసనలు, ఆందోళనలు


అధ్యక్షుడి విధానాలను నిరసిస్తూ రాజధానిలో భారీ ప్రదర్శన



బ్యూనస్ ఎయిర్స్ : అధ్యక్షుడు జేవియర్ మిలె విధానాలను నిరసిస్తూ అర్జెంటీనాలోని వందకు పైగా హెల్త్ గ్రూపులు దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలకు దిగాయి. ఔషధాల కొరతకు కారణమవుతున్న ప్రభుత్వ విధానాలను వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సిబ్బంది కొరత చాలా తీవ్రంగా వుందని వారు పేర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగానికి చెందిన వందకు పైగా గ్రూపులు, సంస్థలు ఫిబ్రవరి 27వ తేదీన ఆందోళన నిర్వహించాయి. రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో పెద్ద ఎత్తున ప్రదర్శన చేపట్టారు. ఆరోగ్య వ్యవస్థకు తగిన రీతిలో నిధులు కేటాయించక పోవడం వల్ల పని పరిస్థితులు అధ్వానంగా మారుతున్నా యని, పైగా సిబ్బంది కూడా తీవ్రంగా కొరవడడంతో ప్రభుత్వ ఆస్పత్రులపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, రోగులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిలె అధికారం చేపట్టిన నాటినుండి అర్జెంటీనా ఆరోగ్య సంరక్షణా వ్యవస్థ అనేక ఎదురు దెబ్బలు తింటోంది. ఆర్థిక భారాలను ప్రావిన్స్‌లపైకి నెట్టేయడం, ఆరోగ్య సంరక్షణా రంగాన్ని ప్రైవేటీకరించడం, బడ్జెట్‌లో తీవ్రమైన కోతలు ఇలా పలు చర్యలతో ఆయన ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేశారు. ఈ విధానాల కారణంగా ప్రాణాధార మందులకు కొరత ఏర్పడింది. వైద్య సిబ్బంది తగిన సంఖ్యలో లేరు, కేన్సర్‌కు వాడే మందులు, చికిత్సలు కూడా అందుబాటులో లేకపోవడంతో అటు వైద్య నిపుణుల్లో, ఇటు రోగుల్లో తీవ్ర అసహనం, ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. జాతీయ వ్యాక్సినేషన్ కార్యక్రమాలు కూడా దెబ్బ తింటున్నాయి. మానసిక ఆరోగ్య చికిత్సలు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు ఏవీ కూడా అందుబాటులో వుండడం లేదు. గతంలో సమగ్ర వైద్య కార్యక్రమం కింద అందించే అనేక రకాలైన కీలకమైన మందులు, యాంటీ వైరల్స్, యాంటీ బయోటిక్స్ వంటి వాటిని ఆరోగ్య శాఖ కుదించేసింది. దీంతో ఎయిడ్స్, టిబి వంటి వ్యాధులతో బాధపడేవారు బాగా ఇబ్బందులు పడుతున్నారు.

ఉత్తరాంధ్ర టీచర్ల ఎమ్మెల్సీ 'గాదె'

గ్రాడ్యుయేట్స్ స్థానాల్లో టిడిపి ముందంజ



విజయవాడ : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసుల నాయుడు విజేతగా నిలిచారు. ఈ స్థానానికి 20,791 ఓట్లు పోలవ్వగా, 656 ఓట్లు చెల్లలేదు. పది మంది పోటీలో ఉన్నారు. మొదటి ప్రాధాన్యతా ఓట్లు పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులనాయుడుకు 7,272, టిడిపి, జనసేన మద్దతునిచ్చిన ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు 6,905, యుటిఎఫ్ మద్దతిచ్చిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరికి 5,900 వచ్చాయి. రెండో ప్రయార్టీ ఓట్లను లెక్కిస్తూ ఎలిమినేషన్ రౌండ్‌కు వెళ్లారు. 9వ రౌండ్ (ఆఖరి రౌండ్)లో గాదె శ్రీనివాసులనాయుడుకు 9,237, పాకలపాటి రఘువర్మకు 8,527 ఓట్లు వచ్చాయి. ఎవరికీ 50 శాతం ప్లస్ 1 (10,068) ఓట్లు రాకపోవడంతో 710 ఓట్లతో గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపొందారు. తొలి రౌండ్ నుంచీ ఆయన ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. తన గెలుపును అధికారంగా ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేయాలని కోరుతూ శ్రీనివాసులనాయుడు విశాఖలోని ఇంజనీరింగ్ కళాశాల కౌంటింగ్ కేంద్రం వద్ద ఉపాధ్యాయులతో కలిసి ధర్నాకు దిగారు. దీంతో, ఆయనకు అధికారులు ధ్రువీకరణ పత్రం అందజేశారు. కాగా, ఇప్పటి వరకూ ఈ స్థానానికి నాలుగుసార్లు ఆయన పోటీ చేశారు. తాజా గెలుపుతో మూడుసార్లు విజయం దక్కించుకున్నారు.

కృష్ణా-గుంటూరులో ఆలపాటి ఆధిక్యత

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 2,41,502 పోలయ్యాయి. 25 మంది బరిలో ఉన్నారు. నాల్గో రౌండ్ పూర్తయ్యే సరికి టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు 67,679 ఓట్లు, పిడిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావుకు 29,188 ఓట్లు వచ్చాయి. దీంతో, ఆలపాటి 38,491 ఓట్ల ఆధిక్యతతో ఉన్నారు. ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

ఉభయగోదావరి జిల్లాల్లో పి.రాజశేఖరం ఆధిక్యత

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో 35 మంది పోటీ చేశారు. మొత్తం 2,18,902 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొదటి రౌండ్‌లో టిడిపి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఆధిక్యతలో కొనసాగుతున్నారు. రెండో స్థానంలో పిడిఎఫ్ అభ్యర్థి డి.వీరరాఘవులు ఉన్నారు.

పేదరికంలోనే...

9వ స్థానంలో రాష్ట్రం
గిరిజన ప్రాంతాల్లోనే దారిద్ర్యం ఎక్కువ
అత్యధిక పేదరిక జిల్లాగా ఉమ్మడి కర్నూలు
సోషియా ఎకనామిక్ సర్వే నిర్ధారణ

అమరావతి: పాలకవర్గాలు, ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలు ఎలా ఉన్నప్పటికీ రాష్ట్రం పేదరికంలోనే కొట్టుమిట్టాడు తోంది. శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు ప్రవేశపెట్టిన సోషియో ఎకనామిక్ సర్వే ఈ విషయాన్ని నిర్ధారించింది. దేశ వ్యాప్తంగా పేదరికంలో రాష్ట్రం 9వ స్థానంలో ఉందని ఈ నివేదికలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పేదరికపు వ్యత్యాసా లను నివేదిక వివరించింది. మిగిలిన వారితో పోలిస్తే గిరిజనుల్లో పేదరికం అత్యధికంగా ఉందని, గిరిజన ప్రాంతాల్లో దారిద్ర్య తీవ్రత స్పష్టంగా కనపడుతోందని పేర్కొంది. ఉమ్మడి కర్నూలు జిల్లా పేదరికంలో రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రణాళిక శాఖ రూపొందించిన ఈ నివేదికలో స్వర్ణాంధ్ర విజన్-2047లక్ష్యాలను వివరించారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్రం ఎన్నో పథకాలను రూపొందిస్తోందని, ముఖ్యంగా మహిళా సాధికారత, గ్రామీణ ఉపాధి కల్పన, గృహ నిర్మాణం, డిజిటల్ ఇన్‌క్లూజిన్ తదితర పథకాలతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు దేశంలోనే ఒక హబ్‌గా రూపొందుతోందని పేర్కొన్నారు. అయితే, పేదరికాన్ని 'సున్నా' స్థాయికి తగ్గించడానికి ఇంకా ఎంతో చేయాల్సిఉందని సర్వే పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి, ఉపాధి కల్పన, ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాల మధ్య సమన్వయం సాధించాల్సివుందని తెలిపింది

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా రాష్ట్రంలో పేదరికాన్ని ప్రణాళిక శాఖ లెక్కించింది. దీని ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో అతి తక్కువ పేదరికం నమోదైంది. ఆ తరువాత స్థానాల్లో వైఎస్ఆర్ కడప, గుంటూరు, కృష్ణ జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో అత్యధిక పేదరికం నమోదైంది. పేదరికం అత్యధికంగా ఉన్న జిల్లాలో కర్నూలు తరువాత ఉమ్మడి విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో గిరిజనుల సంఖ్య ఎక్కువగా ఉం డటం గమనార్హం. గిరిజనులు నివసించే అన్ని ప్రాంతాల్లోనూ పేదరికం తీవ్రంగా ఉందని నివేదికలో పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా ఇలా...

నీతి అయోగ్ రూపొందించిన మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ) ఆధారంగా రాష్ట్ర ప్రణాళిక శాఖ ఈ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం 0.002 ఎంపిఐ స్కోర్‌తో కేరళ అతి తక్కువ పేదరికాన్ని కలిగిఉంది. పేదరిక నిర్మూలన పథకాల రూపకల్పన, అమలులో కూడా ఆ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కేరళ తరువాత స్థానాల్లో గోవా (0.003), తమిళనాడు (0.009) రాష్ట్రాలు వరుసగా 2,3 ఉన్నాయి. తెలంగాణ 0.024 ఎంపిఐ స్కోర్‌తో పేదరికంలో 8వ స్థానంలో ఉండగా, ఆ తరువాత 9 వ స్థానంలో 0.025 ఎంపిఐ స్కోర్‌తో ఆంధ్రప్రదేశ్ ఉంది. అతి తక్కువ పేదరికంతో ఉన్న కేరళతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం పది రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. అయితే, ఈ తేడాను అధిగమిస్తామని, 2047నాటికి పేదరికాన్ని సున్నా స్థాయికి తీసుకుపోతామని నివేదికలో పేర్కొన్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో ప్రతి వంద మందికి (హెడ్ కౌంట్ రేషియో) 14.96 మంది పేదలు ఉండగా, రాష్ట్రంలో 6.06 మంది పేదలు ఉన్నారని పేర్కొన్నారు. పేదరిక తీవ్రత జాతీయ స్థాయిలో 44.39శాతంగా ఉండగాచ రాష్ట్ర స్థాయిలో 41.12శాతం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 19.28శాతం మంది పేదలు జాతీయ స్థాయిలో ఉండగా, రాష్ట్ర స్థాయిలో 7.71శాతం ఉన్నారని, పట్టణ ప్రాంతాల్లో జాతీయ స్థాయిలో 5.27శాతానికి గానూ రాష్ట్రంలో 2.20 శాతం పేదలు ఉన్నారని వివరించారు. అయితం, 2015-16 (0.053 ఎంపిఐ స్కోర్) తో పోలిస్తే 0.025 ఎంపిఐ స్కోర్‌కు (50శాతం) పేదరికం తగ్గిందని సర్వే నివేదికలో తెలిపారు.

అన్ని కీలకాంశాల్లోనూ వెనకబాటే

పేదరికాన్ని కొలబద్దలుగా ఉండే అన్ని కీలకాంశాల్లోనూ రాష్ట్రం వెనుకబాటలోనే ఉంది. పౌష్టికాహారంలో సిక్కిం మొదటి స్థానంలో ఉండగా, మన రాష్ట్రం పదవ స్థానంలో ఉంది. శిశుమరణాలను నివారించడంలో కేరళ మొదటి స్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ 11 వ స్థానంలోనూ, ప్రసూతి ఆరోగ్యంలో కేరళ మొదటిస్థానంలో ఉండగా రాష్ట్రం11వ స్థానంలో ఉంది. బడిలో పిల్లలను చేర్చడం, డ్రాప్ అవుట్లు లేకుండా చూడటం, గృహ వసతి, ఆరోగ్య సౌకర్యాలు, విద్యుత్, తాగునీరు తదితర వివిధ అంశాల్లోనూ మన రాష్ట్రం వెనకబాటులోనే ఉంది. ఒక్క దానిలో కూడా మొదటి స్థానంలో లేకపోవడం గమనార్హం.

యుఎఇలో భారత మహిళకు ఉరిశిక్ష



అబుదాబి : యుఎఇలో భారత మహిళ షెహజాది ఖాన్‌కు ఉరిశిక్ష అమలైంది. ఆమె సంరక్షణలో ఉన్న చిన్నారి మృతి కేసులో హత్య అభియోగాలు నమోదుకావడంతో ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లాకు చెందిన షెహజాదికి యుఎఇ ప్రభుత్వం మరణశిక్ష విధించింది. షెహజాదిని రక్షించాలంటూ ఆమె కుటుంబం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఫిబ్రవరి 15నే ఈ శిక్ష అమలైంది. ఈ విషయాన్ని ఢిల్లీ హైకోర్టుకు కేంద్ర విదేశాంగ శాఖ తాజాగా తెలియజేసింది. ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లా గోయ్రా ముగ్లి గ్రామానికి చెందిన షెహజాదికి ఉజైర్ అనే వ్యక్తి యుఎఇలో జీవితం బాగుంటుందని అక్కడకు తీసుకువెళ్తానని 2021లో ఆశ పెట్టాడు. ఆమెను ఉజైర్ ఆగ్రాలోని తమ బంధువులైన ఫైజ్, నాడియా దంపతులకు విక్రయించగా, వారు అబుదాబీకి తీసుకెళ్లారు. ఈ వ్యవహారం కోర్టుకు చేరడంతో ఫైజ్-నాడియా దంపతులపై మానవ అక్రమ రవాణా కేసు నమోదు చేశారు. అదే సమయంలో వారిబిడ్డ బాగోగులు షెహజాదినే చూస్తోంది. ఆ బిడ్డ చనిపోవడంతో.. ఆ దంపతులు ఆమెపై హత్య ఆరోపణలు మోపారు. ఔషధాల విషయంలో ఆ దంపతులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే చిన్నారి ప్రాణాలు పోయినట్లు షెహజాది తెలిపింది. కానీ, కోర్టు మాత్రం ఆమెకు మరణశిక్షను విధించింది.

అధిక పెన్షన్‌తో ఆర్థిక ఇబ్బందులు

- కార్మికులు, పెన్షనర్ల అభ్యంతరం
- ఎగవేయడానికే కుంటిసాకులు చెబుతోందని మండిపాటు

ట్రస్టీల బోర్డు భేటీలో ఈపీఎఫ్ఓ బీద అరుపులు



న్యూఢిల్లీ : అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో సగం మందికి చెల్లింపులు జరపాలన్నా రూ.1,86,920 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందంటూ ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) బీద అరుపులు అరుస్తోంది. గత నెల 28వ తేదీన జరిగిన ట్రస్టీల కేంద్ర బోర్డు (సీబీటీ) సమావేశానికి ఈ మేరకు ఓ నోట్‌ను అందజేసింది. అందులో ప్రస్తుత సంస్థ స్థితిగతులను ఏకరువు పెట్టింది. వాస్తవానికి ఈపీఎఫ్ఓకు నిధుల కొరత ఏమీ లేదు. దాని వద్ద క్లెయిమ్ చేయని సొమ్మే కోట్లలో మూలుగుతోంది. మరోవైపు కుంటిసాకులు చూపుతూ వేలాది క్లెయిమ్‌లను తిరస్కరిస్తోంది. పెన్షనర్లకు ముష్టి వేసినట్లు అరకొరగా పెన్షన్ ఇస్తూ చేతులు దులుపుకుంటోంది. పెన్షన్‌ను పెంచాలని సంవత్సరాల తరబడి మొత్తుకుంటున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. నెలసరి పెన్షన్‌ను ఏడు వేల రూపాయలకు పెంచుతారని ఇటీవల ఊహాగానాలు వెలువడినా అవన్నీ ఉత్తవేనని తేలిపోయింది. సీబీటీకి ఈపీఎఫ్ఓ ఇచ్చిన నోట్ అసంపూర్తిగా ఉన్నదని కార్మిక సంఘాల ప్రతినిధులు విమర్శించారు. వాస్తవ పరిస్థితిపై సవివరమైన చిత్రాన్ని ఆవిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

ఈపీఎఫ్ఓ వాదన ఇలా...

అధిక పెన్షన్ దరఖాస్తులన్నింటినీ పూర్తిగా ప్రాసెస్ చేసిన తర్వాతే సవివరమైన అధ్యయనం పూర్తవుతుందని సీబీటీకి అందజేసిన నోట్‌లో ఈపీఎఫ్ఓ తెలిపింది. '38 వేల దరఖాస్తుదారుల సమాచారాన్ని మదింపు చేయడం జరిగింది. వీరికి అధిక పెన్షన్ చెల్లిస్తే రూ.9,500 కోట్లు ఖర్చవుతాయి. అంటే ఒక్కో వ్యక్తికి పాతిక లక్షల రూపాయలు ఇవ్వాల్సి వస్తుంది. అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో సగం మందికి చెల్లింపులు జరపాలన్నా నిధి నుండి రూ.1,86,920 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది' అని ఆ నోట్ తెలిపింది.

నోట్‌లో ఏముంది?

అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే గడువు జనవరి 31వ తేదీతో ముగిసింది. మొత్తం 17.49 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఫిబ్రవరి 14 నాటికి యాజమాన్యాల నుండి ఈపీఎఫ్ఓకు 2.24 లక్షల దరఖాస్తులు అందలేదు. పూర్తి సమాచారాన్ని కోరుతూ 3.92 దరఖాస్తులను యాజమాన్యాలకు తిప్పి పంపడం జరిగింది. ప్రస్తుతం ఈపీఎఫ్ఓ వద్ద 1.92 లక్షల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. అధిక వేతనాల ప్రకారం అదనపు సొమ్ము చెల్లించాల్సిందిగా దరఖాస్తుదారులకు 2,19,155 డిమాండ్ లేఖలు పంపడం జరిగింది. ఈపీఎఫ్ఓ కోరిన విధంగా 74,811 మంది పెన్షనర్లు అదనపు సొమ్మును డిపాజిట్ చేశారు. ఇప్పటికీ ఉద్యోగాలు చేసుకుంటున్న 41,285 మంది కూడా డబ్బు జమ చేశారు. 24,001 పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు జారీ చేయడం జరిగిందని, మొత్తంమీద 5.05 లక్షల దరఖాస్తులను తిరస్కరించామని ఈపీఎఫ్ఓ ఆ నోట్‌లో వివరించింది.

ఎగవేతకే అంటున్న కార్మిక సంఘాలు

అయితే సీబీటీ సమావేశంలో ఈపీఎఫ్ఓ వైఖరిని పెన్షనర్ల హక్కుల కార్యకర్తలు, కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రశ్నించారు. 'ఈ దేశంలో సుప్రీంకోర్టు తీర్పే ఫైనల్. తమ వాస్తవ వేతనాలలో 10-12 శాతం చెల్లిస్తున్న ఈపీఎస్ (ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్) చందాదారులకు అధిక పెన్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. వీరు వాస్తవ వేతనంలో 8.33 శాతానికి, సీలింగ్ వేతనంపై 8.33 శాతానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కూడా చెల్లించారు. ఈపీఎఫ్ఓ వాస్తవాన్ని కప్పిపుచ్చి చెల్లింపుల భారం గురించే చెబుతోంది. ఇవన్నీ ఊహాజనిత లెక్కలే. గతంలో చెల్లింపుల భారాన్ని 15 లక్షల కోట్ల రూపాయలుగా చూపింది. ఇప్పుడేమో దానిని తగ్గించింది. కాబట్టి ఈపీఎఫ్ఓ చెప్పే మాటలను నమ్మలేము' అని పెన్షనర్ల హక్కుల కార్యకర్త ప్రవీణ్ కోహ్లీ తెలిపారు. కాగా సంయుక్తంగా ఆప్షన్లు ఇచ్చిన ఉద్యోగుల నుండి ఎంత అదనపు సొమ్ము వసూలు చేశారో చెప్పాలని సీబీటీ సభ్యుడు, సీఐటీయూ నాయకుడు ఆర్.కరుమలయ్యన్ డిమాండ్ చేశారు. అధిక పెన్షన్‌ను నిరాకరించేందుకే ఈపీఎఫ్ఓ ఈ ఎత్తుగడలు వేస్తోందని ఆయన మండిపడ్డారు. అధిక పెన్షన్‌ను ఎలా ఎగవేయాలా అని ఈపీఎఫ్ఓ చూస్తోందని, అందువల్ల సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని ఆయన కోరారు. ఈపీఎఫ్ఓకు 7.71 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. వీరు ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ పథకానికి తమ వాటాను చెల్లిస్తున్నారు. ఈపీఎస్ కింద 81 లక్షల మంది నామమాత్రపు పెన్షన్ పొందుతూ జీవితాలు నెట్టుకొస్తున్నారు. కొన్ని లక్షల మందికి అధిక పెన్షన్ చెల్లించి మెజారిటీ చందాదారుల ప్రయోజనాలను ఫణంగా పెట్టలేనని సుప్రీంకోర్టులో ఈపీఎఫ్ఓ వాదించింది.